

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 131 పేజీలు : 10+4 వెల : 8.00


నేడు కొత్తగూడెంలో సిపిఐ ప్రజాగర్జన

19న రాష్ట్రమంతా హరిత ఉత్సవం

6లో



994 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

షూస్ వేసుకోరాదు.. చెప్పులు మాత్రమే వేసుకొని రావాలి

ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహణ

జిల్లా అథారిటీగా కలెక్టర్లు

### పేపర్ లీక్ వివాదాల నేపథ్యంలో..

# నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా రద్దు కావడంతో.. ఆదివారం జరిగే పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పకడ్బందీ చర్యలు చేపట్టింది. పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించనుంది. పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్లను జిల్లా అథారిటీగా, అడిషనల్ కలెక్టర్లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమించారు. గతంలో నిర్వహించిన పరీక్షా కేంద్రాల కంటే ఈ సారి తగ్గించారు. గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 1019 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఈ సారి 994 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తున్నారు. ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అధికారులు తెలిపారు. మొత్తం 503 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గతఏడాది ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 3,80,081 మంది దరఖాస్తు ≫2



# ఆ నాలుగు కోట్ల మాటేమిటి?

అవినాష్‌పై ప్రశ్నల బాణాలు సంధించిన సిబిఐ

వివేకా హత్యకేసుపై ఏడు గంటలపాటు విచారణ



**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు శనివారం నాడు ఏడు గంటల పాటు సుధీర్ఘంగా విచారించారు. వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించడం ఇదే రెండవసారి. అంతకు ముందు పలుమార్లు అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరైనా గత మే నెలలో వరుసగా మూడుసార్లు విచారణకు రాకుండా దుమ్మా కొట్టడం తెలిసిందే. ఒక దశలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు సిద్ధం అయ్యారనే వార్తలు కూడా వచ్చాయి. ఇదే సమయంలో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ గత నెల 31వ తేదీన ముందస్తు బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం విదితమే. కాగా అవినాష్ రెడ్డి రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో హైకోర్టు కొన్ని షరతులను విధించింది. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ విచారణకు హాజరు కావాల ని ఆదేశించడంతో ఇందులో భాగంగా వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డి రెండవసారి ఉదయం పది గంటలకు కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఇదే సమయంలో విచారణ నిర్వహించేందుకు సిద్ధంగా వున్న ఐదుగురు సిబిఐ అధికారుల బృందం అవినాష్ రెడ్డినివిచారించింది. వివేకా హత్య జరిగిన రోజున అవినాష్ ≫2

# దామోదర్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి!

### మల్లు రవితో జూపల్లి కూడా చర్చలు, 12న పొంగులేటి క్లారిటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్ 10:** పాలమూరు నేత,బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. దామోదర్‌రెడ్డి, ఆయన కుమారుడు రాజేశ్‌రెడ్డి కాంగ్రెస్ నేతలతో వరుస భేటీలు చూస్తుంటే ఈ విషయానికి మరింత బలం చేకూరుతోంది. ఈ నేపథ్యంలో శనివారం నాడు కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవిని ఇరువురు కలిశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు గురించి విస్తృతంగా చర్చించారు. మల్లు రవితో భేటీ అనంతరం దామోదర్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. క్యాడర్ నాపై ఒత్తిడి తెస్తోందని, నాగం జనార్థన్‌రెడ్డితో మాట్లాడిన తర్వాత తన నిర్ణయం చెబుతానని పేర్కొన్నారు. నాగంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఆయన... కొన్ని ఇబ్బందులు వచ్చి కాంగ్రెస్‌ను వీడినట్లు తెలిపారు. తాను 20 ఏళ్ల కాంగ్రెస్‌లో పనిచేశానని... మళ్లీ అదే పార్టీలోకి వస్తే ఎలా ఉంటుందని మల్లు రవిని అడిగినట్లు పేర్కొన్నారు. దీనికి ఆయన సానుకూలంగా ఆహ్వానించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీతో కాదు, లోకల్ ఇబ్బందులే నాకు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. తాను సాఫ్ట్ గోయింగ్ పర్సన్ అని, కాంట్రవర్సీలకు తాను చాలా దూరమని, నాగంతో మాట్లాడిన తర్వాత ప్రెస్ మీట్ పెట్టి అన్ని విషయాలు చెబుతానన్నారు. బిఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసులు ఇచ్చినప్పుడు పార్టీ మార్పుపై తుది నిర్ణయం ఉంటుందని తెలిపారు. తనకు అందరి ఇంటికి వెళ్లి అందరినీ కలిసే స్వేచ్ఛ ఉందని, బిఆర్ఎస్‌లో ఎమ్మెల్సీల పరిస్థితి దారుణంగా ఉందని, బిఆర్ఎస్ ఎమ్మెల్సీలకు అధికారాలే లేవన్నారు. ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీలకు చాలా ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రెండు,మూడు రోజుల్లో కాంగ్రెస్‌లో చేరే అవకాశంపై దామోదర్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన ఇచ్చే అవకాశం ఉంది. దామోదర్‌రెడ్డి కుమారుడు రాజేశ్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం ≫2

# ఒక్కో రైతుకు సాయం రూ. 24 వేలు పైనే



శనివారం మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఎరువుల సబ్సిడీకి భారీగా రాయితీ

రాష్ట్రంలో 39 లక్షల మంది రైతులకు పిఎం కిసాన్ యోజన

తొమ్మిదేళ్లలో 5.7రెట్లు పెరిగిన వ్యవసాయ బడ్జెట్

మీడియాతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవసాయానికి వెన్నుదన్ను నిలుస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పంటలు పండించేందుకు పెద్ద ఎత్తున ఎరువుల సబ్సిడీ ఇస్తూ, పండిన పంటలకు సరైన మద్దతు ధరలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. తాజాగా పెంచిన పంటల మద్దతుధర ఈ ఖరీఫ్‌సీజన్ నుంచే అమలులోకి వస్తుందన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలుచేసే కనీస మద్దతుధరపై గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. 2014లో దేశ వ్యవసాయ బడ్జెట్ రూ.21,933 కోట్లు ఉంటే,తొమ్మిదిసంవత్సరాలలో 1,25,33 కోట్లకు చేరిందని, అంటే 5.7రెట్లు పెరిగిందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రూ.28,590 కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు, 23కోట్ల సాయిల్ హెల్త్ కార్డులను అందిస్తున్నట్లు, బియ్యం ఎగుమతులలో 109శాతం పెరుగుదల ఉందన్నారు. వంట నూనెల దిగుమతి బాగా తగ్గిందని,ఒకప్పుడు లక్షకోట్ల విలువైన నూనెలల దిగుమతి ఉండేదని, ఇప్పుడు రైతుల నుంచి నూనె గింజల సేకరణ 1500 శాతం పెరిగిందన్నారు. గణనీయంగా పాల ఉత్పత్తి, గుడ్లు, మాంసం ఉత్పత్తి సైతం పెరిగిందన్నారు. గుడ్ల ఉత్పత్తిలో మూడోస్థానం, మాసంలో ఎనిమిదవ స్థానం, పప్పుదినుసులలో 7300 శాతం వృద్ధిసాధించిందన్నారు. ఎరువుల విషయంలో గత యేడాదికి, ఈ యేడాదికి ఎరువుల రాయితీ 500శాతం పెరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 20లక్షల కోట్లు రుణ వితరణ లక్ష్యంగా కార్యాచరణ ఉందన్నారు. వ్యవసాయానికి అన్ని ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తూనే ≫2



# బ్లాక్‌లో పత్తి విత్తనాలు

### ప్యాకెట్ అసలు ధర రూ.863

### రూ.2,000కు విక్రయాలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి విత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. ప్రస్తుత వానాకాలం సీజనులో రాష్ట్రంలో పత్తి సాగుపై రైతాంగం దృష్టి సారించడంతో దాన్ని అనుకూలంగా చేసుకుని అధిక రేట్లతో వ్యాపారులు దోపిడీకి పాల్పడుతున్నారు. రాష్ట్రంలో వరి తర్వాత రెండో ప్రధాన పంట పత్తి సాగు విస్తీర్ణం ఏటా పెరుగుతూ వస్తోంది. 2021లో 43 లక్షల ఎకరాల్లోన పత్తిని సాగు చేయగా, 2022లో 50లక్షల ఎకరాల్లో వేశారు. ఈ వానాకాలం సీజనులో రాష్ట్రంలో దాదాపు 60 లక్షల ఎకరాలు దాటే అవకాశ ఉందని అధికారులు అంచనా. పత్తి ఎగుమతుల్లో పెరుగుదల, దేశీయ మార్కెట్‌లో డిమాండ్లు,రాష్ట్రంలో జిన్నింగ్ మిల్లులు, జౌళిపార్కులు వంటివి పెరగడంతో పత్తి సాగు ఊపందుకుంటోంది. దీంతో డిమాండును బట్టిబీటీ పత్తి విత్తనాలను ≫2

### ఆసియా క్రీడలు

# బహిష్కరిస్తాం

కేంద్ర మంత్రికి రెజ్లర్ల అల్టిమేటమ్

నేడు బ్రిజ్‌భూషణ్ భారీ ర్యాలీ

లైంగిక వేధింపులు నిజమే.. రిఫరీ జగ్‌బీర్

5లో



# తీవ్ర రూపం దాల్చుతున్న బిపర్జోయ్ తుపాన్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** బిపర్జోయ్ తుపాను మరింత తీవ్ర రూపం దాల్చుతోందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. మరో 12 గంటల్లో ఈ తుపాను మరింత బలపడి ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతుందని తెలిపింది. ప్రస్తుతం బిపర్జోయ్ తుపాను గోవాకు పశ్చిమాన 690 కిలోమీటర్లు, ముంబైకి పశ్చిమ నైరుతి దిశలో 640 కిలోమీటర్లు, పోర్‌బందర్‌కు నైరుతి దిశలో 640 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ ఉపాను కారణంగా గంటకు 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో కర్నాటక, గోవా మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ≫2

### పనితనం మేరకే

# టిక్కెట్లు

### కష్టపడితే అధికారం కాంగ్రెస్‌దే

### పిసిసి అధ్యక్షుడు రేవంత్



**హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:** నాయకులు క్షేత్రస్థాయిలో గట్టిగా పనిచేయాలని రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. శనివారం ఇందిరాభవన్‌లో నిర్వహించిన సమావేశంలో నాయకులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది మన ప్రభుత్వమేనని, మనం కష్టపడితే అధికారం మనదే అన్నారు. తెలంగాణలో ఎన్నికల వాతావరణం వచ్చేసిందన్నారు. కెసిఆర్ రోజులు ప్రజలకు అబద్ధాలు చెబుతూ ప్రచారం చేస్తున్నారన్నారు. తన వద్ద మీడియా ఉందని తాను రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లు, ప్రజలకు సంక్షేమ పతకాలు అమలు చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. రోజు ఒక వర్గానికి ఏవో ఇస్తున్నట్లు ప్రచారం చేస్తున్నాన్నారు. ఇవన్ని పచ్చి అబద్ధాలు, వాటిని మీరు అవగాహన చేసుకుని వాస్తవలను ప్రజల్లోకి తీసుకుని పోవాలన్నారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా వాస్తవాలను ప్రచారం చేయాలన్నారు. జనంలో ఉండాలని, వాళ్లకు కెసిఆర్ చెప్పున్న అబద్ధాలను వివరించాలన్నారు.మనం అధికారంలోకి వస్తే ఏం చేస్తామో కూడా వివరించాలన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పనితనం ఆధారంగానే టికెట్లు వస్తాయని అన్నారు. ఈ ఆరు నెలలు కష్టపడి పనిచేయాలన్నారు. సర్వే ప్రాతిపదికనే టికెట్లు ఇస్తారని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు.పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ≫2




వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.

*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.

HYDERABAD: SECUNDERABAD: AUTOFIN: 8885040011 | MADHAPUR: GEM: 9912458000 | KHARMANGHAT: KALYANI MOTORS: 9100102754 | HIMAYATNAGAR: MITHRA: 9949213607 | MEDIPALLY: MITHRA: 7799886249 | NACHARAM: 7386780127 | SOMAJIGUDA: RKS: 9848866685 | MALAKPET: RKS: 9866819121 | KUSHAIGUDA: RKS: 7799779999 | KOMPALLY: RKS: 9553395534 | BACHUPALLY: SAI SERVICE: 7331144960 | GACHIBOWLI: JAYABHERI AUTOMOTIVES: 7799758228 | HAYATNAGAR: JAYABHERI: 9281054821 | VARUN MOTORS-VANASTHALIPURAM: 6303952406 | LB NAGAR: 9701223576 | BEGUMPET: 9985575557 | MADHINAGUDA: 9515637317 | HABSIGUDA: 9703378143 | B.N.REDDY NAGAR: 9573816767 | BANJARAHILLS: 9989474453 | SERILINGAMPALLY: PAVAN MOTORS: 7995013112 | SHAMSHABAD: ADARSHA AUTOMOTIVE: 9581906633 | TRIMULGHERRY: ACER: 9154073240 | OLD ALWAL: ADARSHA AUTOWORLD: 6309888308. TELANGANA: KARIMNAGAR: ADARSHA AUTOWORLD: 7337442380 | VARUN MOTORS: 9640248417 | ADARSHA AUTOMOTIVES: 7799784428 | WARANGAL: ADARSHA AUTOMOTIVES: 8886236633 | WIN MOTORS: 9160170946 | ADARSHA AUTO WORLD: 8121008962 | NALGONDA: PAVAN MOTOR: 8790902165 | NIZAMABAD: VARUN MOTOR: 8886622323 | MAHABUBNAGAR: SRI JAYARAMA MOTOR: 8096990091.




ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని శనివారం శ్రీనగర్‌లో రాజ్‌భావన్‌కు భారీ ర్యాలీగా వెళ్తున్న నిరుద్యోగ అభ్యర్థులు

# దామోదర్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి!

>> చేసుకున్నారు. అయితే దామోదర్.... నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి తన కుమారుడు రాజేష్‌కు టికెట్ ఆశిస్తున్నారు. అయితే ఇప్పటికే ఆ నియోజకవర్గంలోని సీనియర్ నేత నాగం జనార్దన్‌రెడ్డి ఉండటంతో ఈ విషయంపైనే మల్లు రవితో చర్చలు జరిపినట్టుగా సమాచారం. మరోవైపు కాంగ్రెస్ నేతలతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వరుస సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలైన మల్లు రవి, కొల్లాపూర్ నేత జగదీశ్వర్‌రావుతో సమావేశమయ్యారు. ఇద్దరితో వేర్వేరుగా సమావేశమైన జూపల్లి కృష్ణారావు... కాంగ్రెస్ పార్టీలో చేరిక...ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితి, రాష్ట్రంలోని రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. తాను కాంగ్రెస్‌లో చేరితే కొల్లాపూర్ పార్టీ కోసం ఇంతకాలం పనిచేసి టికెట్ ఆశిస్తున్న నేతలతో కలిసి ముందుకు సాగాలనే భావనలో జూపల్లి కృష్ణారావు ఉన్నారు. మల్లు రవి నివాసంలో బిఆర్‌ఎస్ వనపర్తి లీడర్ మేఘారెడ్డి కూడా భేటీ అయ్యారు. వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి ఎంపీపీగా ఉన్న మేఘారెడ్డి... కొంతకాలంగా బిఆర్‌ఎస్‌పై అసంతృప్తితో ఉన్నారు. అందుకే కాంగ్రెస్‌లో చేరేందుకు మల్లురవితో చర్చలు జరుపుతున్నారు.

దామోదర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్‌రెడ్డి భేటీలపై మల్లు రవి స్పందించారు. సోమవారం జరగనున్న పొంగులేటి ప్రెస్‌మీట్‌పై జూపల్లితో చర్చించినట్లు పేర్కొన్నారు. ఈనెల 12,13,14 తేదీల్లో నేతల చేరికల అంశంపై క్లారిటీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు గురించి చర్చించినట్లు చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒక తాటిపైకి రావాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. పీసీసీ చీఫ్,సిఎల్పీ నాయకులతో చర్చించిన తర్వాత దామోదర్‌రెడ్డి అంశం క్లారిటీ వస్తుందని చెప్పారు.

తాజా పరిణామాలు చూస్తుంటే... మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ గూటికి చేరడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అనేక తర్జనభర్జనలు,చర్చల నడము కాంగ్రెస్‌లో చేరేందుకు ఈ ఇద్దరు నేతలు మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా కె.దామోదర్‌రెడ్డి,పొంగులేటి,జూపల్లిని తమ పార్టీ చేర్చుకునేందుకు ఆసక్తి చూపిస్తోంది. వారికి పార్టీలో తగిన ప్రాధాన్యమివ్వడానికి కూడా సానుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. సునీల్ కనుగోలుతో జరిగిన చర్చల్లో, అభ్యర్థులు,నియోజకవర్గాల అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం.

# ఆ నాలుగు కోట్ల మాటేమిటి?

>> రెడ్డికి వచ్చిన ఫోన్ కాల్స్ గురించి సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారని సమాచారం. దీంతో పాటు నాలుగు కోట్ల రూపాయల ఫండింగ్ గురించి, అప్రూవర్‌గా మారిన దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు యత్నించినట్లు వచ్చిన వార్తలపైనా సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని ప్రశ్నించి నట్లు తెలిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు అవినాష్ రెడ్డిని సుధీర్ఘంగా విచారించిన సిబిఐ అధికారులు ఈ సందర్భంగా వీటితో పాటు మరిన్ని ప్రశ్నలు సంధించి నట్లు తెలిసింది. వివేకా హత్య నాడు జరిగిన ఘటనల గురించి ఆరా తీసినట్లు సమాచారం.

## ఎపి ఎమ్మెల్యేలు ఆనం, మేకపాటి, కోటంరెడ్డి

# త్వరలో టిడిపిలోకి!

### వైఎస్సార్సీ కంచుకోటకు బీటలు?

### నెల్లూరు జిల్లాలో రాజకీయ ప్రకంపనలు

**నెల్లూరు, జూన్ 5 ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన వైసిపి బహిష్కృత ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి త్వరలో మాకుమ్మడిగా టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు మాజీమంత్రి, శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డి బహిరంగంగా ప్రకటించారు. తనతో పాటు ఉదయగిరి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు టిడిపిలోకి చేరుతున్నట్లు తెలిపారు. దీంతో నెల్లూరు రాజకీయం రసవత్తరంగా మారింది. నేతల్లో కలకలం రేగింది. సుమారు 4నెలల నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపిలోకి వెళ్లేందుకు తెరచాటు ప్రయత్నాలు చేశారు. టిడిపి నేతలతో చర్చల అనంతరం ఆ పార్టీలోకి వెళ్లేందుకు మూకు మ్మడిగా సిద్ధమయ్యారు. రెండు రోజుల క్రితం మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడితో భేటీ అయ్యారు. గంటసేపు ఏకాంతంగా చర్చించారు. నెల్లూరు జిల్లా రాజకీయంతోపాటు రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. రాజకీయ భవిష్యత్తుపై చంద్రబాబు గట్టి హామీ ఇవ్వడంతో ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపిలోకి వెళ్లేందుకు మార్గం సుగమమైంది. మాజీ మంత్రులు అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శనివారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. అనంతరం ఆనం రామనారాయణరెడ్డి ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. నేతల బేటీ అనంతరం నేతలందరూ కలిసి టీడీపీ కార్యాలయానికి చేరుకోవడం విశేషం. త్వరలో టీడీపీలో ముగ్గురు ఎమ్మెల్యేలు చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ ముగ్గురు శాసనసభ్యులకు రాబోయే రోజుల్లో మంచి రాజకీయ భవిష్యత్తు ఇస్తానని హామీ ఇవ్వడంతో వారు మూక్కుమ్మడిగా లోకేష్ పాదయాత్ర సమయంలో టిడిపి కండువా కప్పుకునేందుకు ముందుకు వచ్చారు. ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కడపజిల్లా బద్వేల్ పర్యటన లో ఉన్న నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఒకేరోజు ఈ సంఘటనలు చోటుచేసుకోవడంతో జిల్లాలోని రాజకీయ వర్గాల్లో సంచలనం కలిగించింది. మరో 8 నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఏకకాలంలో టిడిపి తీర్థం పుచ్చుకోవడం రాబోయే ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఈ ప్రభావం ఆయా పార్టీల్లో చూపనుంది. వైసిపికి గట్టి ఎదురుదెబ్బేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.. అదే క్రమంలో టిడిపికి గట్టి అభ్యర్థులు చిక్కడం పార్టీ బలోపేతానికి ఉపయోగంగా ఉంటుందని టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు.ఈ నెల 13నుంచి జిల్లాలో లోకేష్ పాదయాత్ర జరగనున్నది. ఇందుకు టిడిపి శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు. వీరికి ఆనం, కోటంరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డిల కలయికతో లోకేష్ పాదయాత్ర ఊపందుకోనుంది.

### మాజీ మంత్రి పార్థసారథికి

# తీవ్ర అస్వస్థత

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, పెనమలూరు వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ కొలుసు పార్థసారథి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నేడు ఇంట్లోనే కుటుంబసభ్యులతో ఉండగా పార్థసారథి ఉన్నట్లు అస్వస్థతకు గురయ్యారు. చెమటలు పడుతున్న స్థితిలో కుప్పకూలే స్థితిలో ఆయనను కుటుంబ సభ్యులు గుర్తించి.వెంటనే అశోక్‌నగర్‌లోని టాప్ స్టార్ ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే పార్థసారథి పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే ఆయన హృద్రోగానికి గురైనట్లు గుర్తించారు.ఆయనకు హుటాహుటిన యాంజిగ్రామ్ చేసి స్టంట్ వేసారు.ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని టాప్ స్టార్ వైద్యులు తెలిపారు.

# రైతుకు సాయం రూ. 24వేలు పైనే

>> పంటలు నష్టపోతే భీమా ఉండేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. ఒకప్పుడు పంటనష్టం 50 శాతం జరిగితే పరిహారం వచ్చేందని, ఇప్పుడు 33శాతం నష్టం పరిహారం జరిగినా పరిహారం వచ్చేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ నామ్ మార్కెట్‌లు 1260 బాగా నడుస్తున్నాయన్నారు. పెంచిన కనీస మద్దతు ఈ ఖరీఫ్ నుంచి అమలులోకి వస్తుందని, ఈ ఎమ్మెల్సీ ఒక్కో వ్యవసాయ ఉత్పత్తి మీద 60 నుంచి 80శాతం పెరుగుదల ఉందన్నారు. ఎరువుల సబ్సిడీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తుందని రూ.2503 ధర ఉంటే కేవలం రూ.267లకు మాత్రమే ఇస్తుందన్నారు. డిఎపికి రూ.2421 సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒక ఎకరం ఉన్న రైతు పంటలకు సంబంధించి నాలుగు యూరియా, నాలుగు డిఎపితో కలిపితే రూ.18400 సబ్సిడీ పొందుతున్నారని, పిఎం కిసాన్‌తో కలిసి రైతుకు రూ.24500 మేలు జరుగుతుందన్నారు. తెలంగాణలో 39లక్షల మంది రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా రూ.6000 ఇస్తున్నామన్నారు. రూ.6300కోట్ల రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించినట్లు తెలిపారు.

తెలంగాణలో దాదాపు రూ.23,948 కోట్ల రూపాయలతో ఎల్‌సిడిసి ద్వారా గొర్రెల పెంపకం, ఇతర వ్యవసాయ కార్యక్రమాల ద్వారా రుణాలను మంజూరు చేస్తున్నామని, ఆయిల్ ఫాం మిషన్ కింద తెలంగాణాకు రూ.214కోట్లు ఇస్తున్నట్లు తెలిపారు. మోడి ప్రభుత్వం రాకముందు విపరీతమైన ఎరువుల కొరత ఉండేదని, రైతులు క్యూకట్టే పరిస్థితి ఉండేదన్నారు. రాష్ట్రంలో ఎరువుల కోసం గుండెపోటుతో మరిణించిన సంఘటనలు ఉన్నాయని, కానీ ఎరువుల రెవెల్యూషన్ తీసుకుని వచ్చారన్నారు. రైతులకు మేలు చేసే వేపపూత యూరియాను తీసుకుని వచ్చాయన్నారు.భారత్ బ్రాండ్‌తో యూరియాను ప్రవేశపెట్టబోతున్నామని, నానో యూరియా రాబోతుందన్నారు. ఇందుకు ఎనిమిది ప్లాంట్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణలో ఎఫ్‌సిఐ ద్వారా ధాన్యం సేకరణకు కేంద్రం ఒకప్పుడు రూ.3307 కోట్లు ఖర్చు చేస్తే ఇప్పుడు రూ.26307కోట్లు వెచ్చిస్తుందన్నారు. రూ.33కిలో ఉన్న బియ్యంను ఉచితంగా రూ.84కోట్ల పేదలకు కేంద్రం ఉచితంగా ఇస్తుందన్నారు. పండించడానికి సబ్సిడీ, కొనుగోళ్లలో ఎంఎస్‌పి, పేదలకు ఉచితంగా ఇస్తుందన్నారు. కేంద్ర పెద్దలను అనేక సార్లు అభ్యర్థించి రాష్ట్రానికి టెక్స్‌టైల్ పార్కు తీసుకుని వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు.

# నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ

>> చేసుకున్నారు. వారిలో అక్టోబర్‌లో జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 2,86,051 మంది హాజరయ్యారు. నేడు(ఆదివారం) జరిగే ప్రిలిమినరీ పరీక్షకు 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో శనివారం రాత్రి 7 గంటల వరకు 3,00,836 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కమిషన్ తెలిపింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 79.15 శాతం మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుందని చెప్పారు. పరీక్ష నేడు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నారు. జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీలో కలిపి 150 ప్రశ్నలకు పరీక్షను నిర్వహించనున్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 8.30 గంటల నుంచే అనుమతిస్తారు. అభ్యర్థులు బూట్లను ధరించరాదు. మెహందీ పెట్టుకోవడం.. ఆభరణాలను ధరించడం అనుమతి లేదు. అభ్యర్థులు తమ ఐడెంటీ కోసం.. ఏదో ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు ఇలాంటి వాటిల్లో ఏదో ఒకటి ఒరిజినల్ కార్డును తీసుకెళ్లాల్సి ఉంటుంది.

# పనితనం మేరకే టిక్కెట్లు

>> అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేసిన వారికి పార్టీ తప్పకుండా గుర్తిస్తుందన్నారు. ఇందుకు కర్ణాటకలో మంత్రి పదవి దక్కించుకున్న బోసురాజు ఉదాహరణ అన్నారు. ఈ సందర్భంగా నాలుగు తీర్మాణాలు చేసినట్లు తెలిపారు. ఏఐసిసి సెక్రటరీలు బోసురాజు, నదీమ్‌జావిద్‌లను అభినందిస్తూ తీర్మానం, అదేవిధంగా కొత్తగా నియమితులైన సెక్రటరీలకు అభినందిస్తూ తీర్మానం, బోయిన్‌పల్లిలో రాజీవ్‌గాంధీ నాలెడ్జ్ సెంటర్ శంకుస్థాపనకు సోనియాగాంధీని ఆహ్వానించాలని తీర్మానం, సిఎల్పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా అభినందిస్తూ తీర్మానం చేశారు. వైఎస్ ప్రసిడెండ్స్, జనరల్ సెక్రటరీలు ఇంచార్జ్‌లుగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదిక పంపాలన్నారు. ఈ ఆరు నెలలు కష్టపడి పనిచేయాలన్నారు.



శనివారం భోపాల్‌లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మిఠాయి తినిపిస్తున్న బిజెపి సీనియర్ నాయకురాలు ఉమాభారతి

## వారం - వర్జ్యం

11-6-2023 ఆదివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర

అష్టమి మ.03-29; పూర్వాభాద్ర సా.06-05

వర్జ్యం తె.03-10 ల 04-40

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృషభం:** సామాన్య ధన లాభం. శ్రమ అధికం. క్రయ-విక్రయాలు యథాతథం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** స్త్రీల వల్ల ఖర్చులధికం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**సింహం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** వ్యవసాయదారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆలోచనలు ఫలిస్తాయి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బ్లాక్‌లో పత్తి విత్తనాలు

>> బ్లాక్‌లో అమ్ముతున్నారు. బీటీ-1, బీటీ-2 రకాలకు మాత్రమే ప్రభుత్వం నుమతి ఉంది. ప్రభుత్వ పరంగా పత్తి విత్తనాల సరఫరా లేకపోవడంతో ప్రైవేటు కంపెనీలమీదే రైతులు ఆధారపడాల్సి వస్తోంది.నబ్రాండెడ్ పత్తి విత్తనా ధర ఏటా పెరుగుతున్నాయి. 2021-22లో ప్యాకెట్ ధర 730 రూపాయలు ఉండగా, 2021-22లో 767 రూపాయలు, 2022-23లో 810 రూపాయలు, 2023-24లో 863 రూపాయలకు పెరిగింది. ఇదే అదనుగా వ్యాపారులు ధరను అమాంతం పెంచి విక్రయిస్తున్నారు. తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్, ఆదిలాబాద్, జనగామ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో ఒక ప్యాకెట్‌పై అదనంగా 1,300 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. ఒక్కో ప్యాకెట్ ఎమ్మార్పీ రేటు 850 రూపాయలకు ఉండగా, దాన్ని బ్లాక్ చేసి రెండు వేల రూపాయల వరకూ అధిక రేట్లకు అమ్ముతున్నారు. ఇందులో కొందరు వ్యవసాయ అధికారుల పాత్ర కూడ ఉనట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ప్రదానంగా యూఎస్ 7067, ఏబీసీ హెచ్-147, బీటీ బీజీ-2 గీత, సూపర్-971, బీజీ-2 పత్తి విత్తనాలకు డిమాండ్ పెరిగింది. మరోపక్క జిన్నింగ్ మిల్లుల నుండి అక్రమార్కులు భారీగా పత్తి విత్తనాలు కొంటున్నారు. మార్కెట్లో పేరొందిన కంపెనీల ప్యాకెట్లు తయారు చేయించి, వాటిపై లేబుళ్లు, ధర, క్రమ సంఖ్య, గడువు తేదీతో పాటుగా, క్యూర్ ఆర్ కోడ్ కూడా ముద్రిస్తున్నారు. మార్కెట్‌లో అధిక దిగుబడి వచ్చే కొత్త రకం విత్తనాలంటూ రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. లూజుగా కొన్న విత్తనాలను ప్యాకెట్లలో నింపి కంపెనీ విత్తనాలంటూ ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో కొందరికి డబ్బులు ఆశ చూపించి వారి ద్వారా అమాయక రైతులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుండి అత్యధికంగా తెలంగాణలోకి కల్తీ పత్తి విత్తనాలు వస్తున్నట్లు తెలియవచ్చింది. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి నకిలీ, లూజు విత్తనాలు వస్తున్నాయి. ఇవన్నీ పక్క రాష్ట్రాల్లోనే ప్యాకింగ్ అవుతున్నాయని, అక్కడ నుండే దిగుమతి అవుతున్నట్లు అనుమానాలు ఉన్నాయి.

# తీవ్ర రూపం దాల్చుతున్న బిపర్జోయ్ తుపాన్

>> ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరికొన్ని గంటల్లో బిపర్జోయ్ తుపాను తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో కేరళ, కర్నాటక, లక్షద్వీప్, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర సహా తర ప్రాంతాలోలన తేలికపాటి వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకావం ఉందని స్పష్టం చేసింది.

ఈ క్రమంలోనే కేరళలోని తిరువనంతపురం, కొల్లం, పతనం తిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, కోజికోడ్, కన్నూల్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ సాజీ చేసింది. కాగా బిపర్జోయ్ తుపాను కారణంగా గుజరాత్ తీరంలోని వల్సాద్‌లోని తిథాల్ బీచ్ వద్ద అలలు భారీగా ఎగిసిపడుతున్నాయి.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో వల్సాద్ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా టిథాల్ బీచ్‌ను మూసి వేశారు. సముద్రంలో మున్న మత్స్యకారులు వెనక్కు రావాలని విజ్ఞప్తి చేశారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 287294
2nd Prize Rs.7000/- 40984
3rd Prize Rs.3500/-
01570 07864 15242 19742 73148
73887 76805 78003 79556 87622
4th Prize Rs.200/-
0129 0838 1535 1775 4615 5000 6328
7332 8097 9145
5th Prize Rs.100/-
0671 1485 1633 1729 2006 5627 6716
8211 8782 9685
6th Prize Rs.50/-
0019 1514 2968 4408 6065 7429 9002
0400 1871 3007 4494 6143 7492 9035
0517 2065 3144 4519 6289 7552 9263
0793 2120 3149 4605 6336 7601 9272
0811 2236 3193 4751 6473 7760 9312
0881 2237 3214 4853 6592 7853 9608
0895 2248 3367 5076 6607 8002 9629
1018 2279 3411 5183 6610 8121 9655
1025 2292 3487 5239 6686 8413 9730
1034 2357 3708 5322 6780 8470 9823
1216 2409 3761 5352 6878 8611
1280 2473 3895 5384 6891 8624
1341 2585 4002 5407 6928 8637
1382 2691 4154 5431 7143 8786
1486 2936 4156 5646 7343 8869

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 712685
2nd Prize Rs.7000/- 87736
3rd Prize Rs.3500/-
12107 20888 24456 30111 49739
73110 74372 91996 92322 94747
4th Prize Rs.200/-
0860 0928 0949 1521 1960 3003 4739
5758 6765 8038
5th Prize Rs.100/-
0232 0430 2272 3025 5072 5484 5816
6941 8018 8589
6th Prize Rs.50/-
0039 1515 2540 4374 5905 7891 9292
0205 1526 2641 4517 6309 7932 9294
0209 1544 2660 4559 6408 7984 9317
0227 1583 3016 4621 6473 8003 9502
0329 1678 3352 4643 6709 8085 9531
0465 1742 3455 4664 6733 8094 9689
0502 1826 3520 4686 6847 8120 9762
0526 1865 3523 4738 6849 8370 9787
0665 1937 3543 4791 7048 8398 9910
0712 2102 3563 4968 7141 8399 9940
0815 2142 3645 5204 7178 8782
0906 2217 3799 5270 7371 8848
0951 2391 3908 5315 7406 8867
1073 2429 4038 5658 7634 8996
1275 2503 4246 5799 7862 9147

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:10/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 676839
2nd Prize Rs.7000/- 81767
3rd Prize Rs.3500/-
02767 07472 12506 17209 23335
54802 69203 78318 83812 84920
4th Prize Rs.200/-
1624 2083 2484 2616 3359 4748 5022
5504 7512 8224
5th Prize Rs.100/-
0777 0969 2424 2534 3854 4017 4262
4640 6804 9432
6th Prize Rs.50/-
0010 1716 3333 5178 7251 8173 8933
0058 1717 3353 5188 7258 8327 8968
0162 1902 3435 5211 7282 8333 9165
0184 1907 3542 5823 7324 8352 9285
0338 1912 3668 6094 7334 8454 9536
0581 2104 3861 6252 7408 8505 9569
1016 2166 4042 6371 7525 8542 9578
1130 2185 4265 6392 7660 8551 9601
1149 2322 4388 6482 7758 8590 9855
1342 2367 4397 6612 7766 8598 9949
1349 2372 4478 6751 7958 8606
1410 2491 4523 6772 8020 8619
1440 2703 4668 6961 8037 8668
1528 2727 5008 7110 8067 8855
1681 3080 5099 7130 8090 8914

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 875158
2nd Prize Rs.7000/- 13206
3rd Prize Rs.3500/-
01988 07356 10753 27107 41360
74129 79826 81540 81750 88704
4th Prize Rs.200/-
1439 1799 2433 4378 4757 5900 6124
7571 8487 8931
5th Prize Rs.100/-
1177 1642 2349 3458 4386 4952 5415
6400 7771 9337
6th Prize Rs.50/-
0022 1104 2580 4833 6420 7787 9176
0211 1144 2700 4874 6549 7912 9217
0230 1203 3073 4950 6769 7946 9379
0384 1343 3103 4994 6773 8032 9401
0394 1632 3115 5053 6783 8127 9475
0395 1882 3328 5499 6800 8200 9775
0409 1920 3410 5521 6820 8268 9810
0413 1927 3500 5593 6881 8376 9816
0427 1994 3745 5674 6911 8558 9872
0720 2004 3901 5721 6927 8674 9883
0897 2239 3933 5730 7002 8738
0989 2284 4586 5821 7100 8783
1006 2372 4712 6234 7253 8952
1011 2448 4809 6260 7431 8982
1097 2543 4814 6301 7557 9159

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 356441
2nd Prize Rs.7000/- 41874
3rd Prize Rs.3500/-
25002 49253 62054 63418 75057
76361 79333 83604 87994 93781
4th Prize Rs.200/-
1854 3582 3960 4579 5770 6588 7263
7779 8764 8832
5th Prize Rs.100/-
1560 1724 1878 3023 3767 4346 5361
5444 5579 6359
6th Prize Rs.50/-
0090 1475 2496 3595 5953 7056 9056
0264 1484 2499 3689 5960 7118 9074
0281 1564 2515 3708 6073 7186 9079
0350 1770 2630 3755 6170 7489 9208
0465 1782 2660 3791 6326 7543 9494
0624 1839 2939 4263 6385 7574 9556
0648 1961 3090 4651 6468 7808 9809
0722 2102 3146 4660 6539 7854 9852
0914 2133 3164 4865 6591 7855 9885
0971 2161 3184 4913 6593 7895 9999
1031 2219 3199 4944 6662 7995
1274 2275 3204 5067 6730 8107
1300 2281 3232 5190 6894 8508
1389 2475 3291 5826 6959 8539
1400 2488 3493 5831 7025 9009

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 928972
2nd Prize Rs.7000/- 15671
3rd Prize Rs.3500/-
07036 27248 44638 73171 78869
83312 85712 86932 87562 90666
4th Prize Rs.200/-
0389 0479 0568 3076 3709 3964 4288
5960 7051 7067
5th Prize Rs.100/-
1481 2201 3808 5018 6866 7513 8402
8741 9188 9563
6th Prize Rs.50/-
0181 1373 2947 4235 5709 7664 9342
0243 1410 3026 4287 5737 7821 9438
0271 1578 3044 4494 5879 8118 9490
0377 1590 3093 4662 5994 8179 9518
0408 1653 3211 4735 6130 8223 9668
0451 2076 3389 4816 6205 8336 9717
0698 2116 3464 4854 6541 8380 9819
0837 2261 3468 4861 6631 8594 9845
0879 2307 3634 4881 6697 8813 9878
0903 2442 3785 4889 6775 8843 9907
0935 2469 3819 4965 6937 8933
0998 2604 3914 4981 7016 8939
1080 2790 3926 4997 7215 8940
1096 2807 4000 5424 7523 9318
1344 2862 4015 5425 7578 9328

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:10/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 831498
2nd Prize Rs.7000/- 53661
3rd Prize Rs.3500/-
08506 29743 31235 47939 62006
64357 68170 81246 94766 96003
4th Prize Rs.200/-
0093 2110 3182 4345 4913 5187 5522
7017 7389 9839
5th Prize Rs.100/-
2442 2456 2583 2727 5005 5493 7553
8911 9094 9874
6th Prize Rs.50/-
0104 1565 3441 4778 6218 7809 9201
0134 1589 3467 4846 6267 7923 9358
0188 2056 3510 4855 6304 8000 9471
0428 2106 3646 4981 6477 8147 9518
0517 2126 3713 5016 6556 8180 9541
0558 2387 3744 5037 6620 8265 9779
0860 2396 3831 5072 6983 8559 9785
0903 2530 3869 5109 7016 8586 9787
0909 2678 4152 5281 7029 8628 9804
0952 2887 4187 5689 7132 8727 9945
1051 2969 4311 5781 7208 8769
1129 3153 4478 5794 7232 8801
1179 3380 4480 5876 7320 8944
1198 3434 4669 5898 7395 8993
1263 3440 4719 5943 7772 9023

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 846610
2nd Prize Rs.7000/- 44980
3rd Prize Rs.3500/-
10729 18241 23437 23795 31175
36156 59312 67303 85570 92539
4th Prize Rs.200/-
0546 1562 1771 3329 3835 5331 5884
5945 7161 7480
5th Prize Rs.100/-
0137 1321 1911 2030 2155 4279 4634
5955 8147 9409
6th Prize Rs.50/-
0154 1610 3305 4771 6237 8069 9262
0155 1743 3428 4951 6386 8102 9286
0242 1839 3446 4967 6388 8173 9466
0379 2243 3601 5202 6397 8194 9561
0484 2380 3679 5618 6561 8227 9653
0579 2513 3833 5799 6656 8236 9824
0669 2576 3938 5853 6664 8277 9935
0704 2715 3943 5996 6800 8283 9948
0791 2754 4134 6053 6816 8357 9958
0883 2851 4236 6060 6914 8675 9999
1097 2881 4297 6061 7082 8767
1181 2911 4397 6070 7272 8768
1186 2953 4565 6078 7338 8886
1214 3008 4568 6169 7807 8948
1479 3285 4629 6173 7975 9052

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:10/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 637692
2nd Prize Rs.7000/- 27669
3rd Prize Rs.3500/-
15692 18359 22491 23769 41940
47405 51820 56482 59877 76638
4th Prize Rs.200/-
1093 1429 2091 2205 3708 5534 6097
8270 8322 8906
5th Prize Rs.100/-
1702 1741 2498 2518 2651 3950 4184
5630 5728 8124
6th Prize Rs.50/-
0220 1400 2765 4109 5200 6789 9061
0431 1402 2768 4140 5627 7019 9259
0542 1424 2867 4166 5701 7079 9262
0700 1427 2920 4226 5754 7180 9343
0715 1531 2947 4228 5832 7258 9364
0719 1616 3284 4280 5842 7617 9497
0853 1683 3337 4281 5851 7716 9548
0902 1784 3341 4425 5852 7767 9643
0959 2021 3434 4541 5972 7886 9766
0977 2291 3609 4596 6054 7977 9791
1117 2320 3654 4685 6139 8328
1144 2428 3813 4737 6207 8710
1230 2607 4030 5054 6284 8816
1261 2638 4047 5117 6424 8938
1301 2745 4102 5138 6702 8953

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 962129
2nd Prize Rs.7000/- 84425
3rd Prize Rs.3500/-
10062 13085 13662 24604 31824
33848 54752 60620 65360 74767
4th Prize Rs.200/-
0162 0367 0543 1100 1356 1369 2690
8868 9025 9241
5th Prize Rs.100/-
1189 1575 1871 2094 5468 5712 7130
8033 8779 9470
6th Prize Rs.50/-
0009 2105 3612 5049 5999 7692 8968
0066 2199 3660 5058 6022 7905 8996
0227 2271 3671 5272 6140 8003 9044
0388 2297 3692 5296 6312 8046 9063
0495 2359 3828 5330 6538 8080 9183
0613 2444 3952 5440 6548 8159 9226
0669 2461 3995 5453 6947 8166 9359
0743 2465 4007 5574 6962 8175 9532
0765 2549 4343 5638 7104 8188 9553
0980 3196 4466 5726 7208 8212 9669
1302 3328 4624 5735 7225 8305
1403 3374 4645 5787 7264 8494
1642 3459 4740 5883 7346 8693
2063 3479 4958 5896 7398 8742
2082 3595 4986 5981 7587 8899

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:10/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 929959
2nd Prize Rs.7000/- 42163
3rd Prize Rs.3500/-
18503 29281 31446 42597 53130
64172 64908 75639 86934 97718
4th Prize Rs.200/-
1036 1326 1811 3731 4444 6646 6864
7652 9170 9777
5th Prize Rs.100/-
0292 2083 2096 2784 4543 7070 7706
8116 9589 9978
6th Prize Rs.50/-
0086 1286 2475 3887 5448 7709 9079
0147 1355 2530 3913 5612 7787 9108
0162 1459 2634 4036 5658 7867 9231
0235 1475 2642 4101 5804 7992 9261
0445 1481 2847 4249 6052 8033 9277
0450 1495 2881 4366 6461 8205 9335
0475 1711 3015 4456 6755 8291 9560
0498 1877 3069 4513 6853 8296 9850
0530 2001 3106 4709 6875 8440 9975
0714 2074 3168 4718 6895 8454 9996
0856 2078 3264 4905 7062 8570
0877 2176 3497 5011 7438 8609
0979 2281 3737 5244 7498 8622
1008 2337 3757 5392 7606 8735
1054 2454 3818 5447 7653 8952

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 417903
2nd Prize Rs.7000/- 41410
3rd Prize Rs.3500/-
17414 28506 39859 41859 52963
63580 74446 85166 85812 96368
4th Prize Rs.200/-
0948 1017 2206 2795 4386 4626 6023
9051 9188 9856
5th Prize Rs.100/-
1056 2609 3003 3832 5603 6341 6525
6918 8550 9339
6th Prize Rs.50/-
0078 1169 2957 4022 5257 7443 9307
0094 1287 3046 4171 5267 7471 9318
0129 1343 3142 4296 5407 7540 9320
0143 1414 3156 4477 5634 7609 9418
0161 1481 3323 4478 5722 7811 9491
0166 1655 3393 4623 5946 7879 9522
0186 1716 3586 4640 6683 7962 9557
0267 1782 3712 4691 6861 8095 9643
0290 1914 3785 4802 6935 8180 9685
0335 1941 3789 4850 7068 8593 9747
0620 2483 3830 4886 7239 8864
0667 2552 3862 4952 7307 8974
0697 2690 3963 5027 7342 9137
0730 2927 3969 5060 7348 9186
0895 2952 4014 5067 7430 9284

# గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల

- రూ. 12.50 కోట్లను విడుదల చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- దశాబ్ది ఉత్సవాల అనంతరం పంపిణీ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గీత వృత్తిలో ఉంటూ మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల అనంతరం ఎక్స్‌గ్రేషియాను పంపిణీ చేయనున్నట్టు ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన నిధులు రూ. 12,50 కోట్లను శనివారం మంజూరు చేసినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల అనంతరం మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ వృత్తిదారుల ఆత్మగౌరవానికి కేటాయించిన ఎంతో విలువైన కోకాపేట్‌లోని 5 ఎకరాల్లఓ నిర్మిస్తున్న ఆత్మగౌరవ భవన నిర్మాణానికి జరిగే భూమి పూజ కార్యక్రమంలో గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను పంపిణీ చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు భీమా మాదిరిగా గీత కార్మికుల భీమాను సీఎం ఆదేశాల మేరకు అమలు చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మీఏరకు తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో ప్రమాదవశాత్తు తాటి, ఈత చెట్టుపై నుంచి పడి మరణించిన, శాశ్వత అంగవైకల్యం చెందిన గీత కార్మికులకు అందించే ఎక్స్‌గ్రేషియా నేరుగా వారి అకౌంట్‌లలోనే వారం రోజుల వ్యవధిలో రైతు భీమా మాదిరిగా జమ చేస్తామని మంత్రి తెలిపారు. గీత కార్మికులు వారి ఆధార్ కార్డు, బ్యాంకు వివరాలు, లైసెన్స్, నామిని వివరాలన ఎక్సైజ్ శాఖ అధికారులకు అందజేయాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని గీత కార్మికులు వారికి సమీపంలో ఉన్న ఎక్సైజ్ స్టేషన్‌లో వారం రోజులోలన వ్యవధిలో వివరాలను అందించాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద వివరాలను నమోదు చేసుకోని గీత కార్మికులకు గీత కార్మికుల భీమాను అందించడానికి వీలుకాదన్నారు. త్వరగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని మంత్రి కోరారు. గీత కార్మికులకు రైతు భీమా మాదిరిగా గీత కార్మికుల భీమా రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు అయ్యేలా విధి విధానాలు పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను ఆదేశించారు.

## బహానాగ రైల్వే స్టేషన్‌కు సిబిఐ సీల్

### రైలు దుర్ఘటనపై విచారణ ముగిసే వరకు ఈ స్టేషన్‌లో రైళ్లు ఆగవు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైల్వే స్టేషన్‌కు సిబిఐ అధికారులు శనివారం నాడు సీల్ వేశారు. ఈ నెల రెండవ తేదీన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఈ స్టేషన్‌లో లూప్‌లైన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొన్న దుర్ఘటనలో 288 మంది దుర్మరణం చెందగా 1200 మందికిపైగా గాయపడడం తె లిపిందే. ఈ స్టేషన్‌లో సిగ్నల్ వ్యవస్థను గుర్తు తెలియని వ్యక్తులు ట్యాంపరింగ్ చేశారని, దీనివల్లే కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌కు బదులు లూప్‌లైన్‌లో వెళ్లి అ క్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొన్నట్లు రైల్వే శాఖతో పాటు స్థానిక పోలీసుల ప్రాథమిక విచారణలో తేలడం విదితమే. దీంతో ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ చేసేం దుకు ఈ కేసును రైల్వే శాఖ సిబిఐకి అప్పగించింది. బహనాగా రైలు దుర్ఘటనపై రైల్వే శాఖ ఆదేశాలు అందిన వెంటనే రంగంలో దిగిన సిబిఐ అధికారులు ఇప్పటికే కీల క ఆధారాలు సేకరించారు. ఇదే ఘటనకు సంబంధించి సిబిఐ అధికారులు శనివారం నాడు బహనాగా రైల్వే స్టేషన్‌లోని లాగ్ బుక్, రిలే ఇంటర్ లాకింగ్ ప్యానెల్ సహా ఇతర పరికరాలను విచారణ నిమిత్తం జప్తు చేశారు. స్టేషన్‌లో రైలు ఆగాలంటే రిలే ఇంటర్ లాకింగ్ ప్యానెల్ తప్పనిసరి కావడం, దీనిని సిబిఐ అధికారులు జప్తు చేయ డంతో బహనాగా స్టేషన్‌లో రైళ్లను ఆపడాన్ని శనివారం నుంచి రద్దు చేశారు. సాధారణ రోజుల్లో భద్రక్..బాలేశ్వర్, హౌరా...భద్రక్, ఖరగ్‌పూర్...ఖుర్దా రోడ్ సహా ఏడు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సహా కొన్ని గూడ్స్ రైళ్లు ఇక్కడ ఆగేవి. ఈ స్టేషన్‌కు సిబిఐ అధికారులు సీల్ వేయడంతో ఇక్కడ ఎలాంటి రైళ్లు ఆగవని దక్షిణ, తూర్పు రైల్వే చీఫ్ ఆదిత్య కుమార్ చౌదరి తెలిపారు. సిబిఐ విచారణ పూర్తయిన తరువాత తదుపరి ఆదేశాలు వచ్చాక ఈ స్టేషన్‌లో రైళ్లు ఆగుతాయని ఆయన వెల్లడించారు. ఈ స్టేషన్ మీదుగా నిత్యం 170 రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి.



## మణిపూర్‌లో శాంతిస్థాపనకు కమిటీ ఏర్పాటు

**ఇంఫాల్, జూన్ 10:** హింసాత్మక సంఘటనలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో కేంద్రహోంశాఖ తాజాగా కమిటీని నియమించింది. మణిపూర్ గవర్నర్ అధ్యక్షతన ఏర్పాటయిన ఈ శాంతిస్థాపక కమిటీలోముఖ్యమంత్రి బీరేన్‌సింగ్, కొందరు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాసంఘాల నేతలు సభ్యులుగా ఉంటారని కేంద్రహోంశాఖ ప్రకటించింది. జాతులమధ్య వైరంనుంచి శాంతిస్థాపన ప్రక్రియను సులభతరంచేసేందుకు వారిమధ్య చర్చులనిర్వహణకు ఈ కమిటీ చొరవచూపుతుందని ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలే మణిపూర్‌లోపర్యటించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా శాంతికమిటీని ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఈ మేరకు శనివారం ప్రకటిం చారు. పౌరులమధ్య సామాజిక బాద్యత, పరస్పర అవగాహనను శాంతికమిటీ బలోపేతంచేస్తుందని హోంశాఖ వెల్లడించింది. జాతులమధ్య వైరం పక్కనపెట్టి రెండు జాతులమధ్య సంబంధాలను మెరుగుపరుస్తుందని వెల్లడించింది. మణిపూర్‌లో గత మేనెల మూడవ తేదీనుంచి దాడులు ప్రతిదాడులు జరుగుతు న్నాయి. హింసాత్మక ఘటనల్లో ఇప్పటివరకూ 100 మందికిపైగాచనిపోగా 300 మందికిపైగా గాయపడ్డారు. అలాగే మూడు వేలమందికిపైగ ఆనిరాశ్రయు లయ్యారు. వీరందరికోసం ప్రభుత్వం 101 కోట్లతో నిధిని ఏర్పాటుచేసింది. అలగే కుట్రకోణంపై దర్యాప్తుచేయాలని కేంద్రం ఇప్పటికే పది మంది సభ్యులతోకూడిన సిట్ బృందాన్ని ఏర్పాటుచేసింది. ఈ బృందం మణిపూర్‌ను ఇటీవలే సందర్శించింది. మైటీ, కుకీతెగలమధ్య జరుగుతున్న ఈపోరు మణిపూర్‌లో అశాంతిని రేకెతిస్తోంది. సిఎం స్వయంగా ప్రకటిస్తూ 40 మంది చట్టవ్యతిరేకచర్యలకు పాల్పడుతున్న ఉగ్రవాదులను హతమార్చినట్లు తెలిపారు.

### ఎన్ఎస్ఎస్-ఐఎస్‌డిసి కాన్ఫరెన్స్-2023లో

## శ్రీచైతన్య స్కూల్ ప్రభంజనం

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** అమెరికాలోని టెక్సాస్ స్టేట్, డల్లాస్‌లో మే 22 నుంచి జూన్ 4 వరకు నిర్వహించిన నాసా-ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌లో 101 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొని అమెరికా టూర్ విజయ వంతంగా పూర్తి చేసుకుని, ఈ నెల 6న ఇండియా తిరిగి వచ్చారు. నేషనల్ స్పేస్ సొసైటీ ప్రతి సంవత్సరం ఈ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్ నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం కూడా శ్రీచైతన్య స్కూల్ పాల్గొని 729 ప్రైజ్ విన్నింగ్ విద్యార్థులతో 54 అవార్డ్ విన్నింగ్ ప్రాజెక్టులతో అగ్ర స్థానంలో నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ కాన్ఫరెన్స్‌కు హాజరైన 225 మంది విద్యార్థుల్లో 105 మంది ఇండియా నుంచి హాజరవ్వగా వారిలో 101 మంది అంటే 96 శాతం మంది ఒక్క శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే కావడం ఒక రికార్డ్. నాసాతో సంయుక్తంగా ఎన్ఎస్ఎస్ నిర్వహించిన ఈ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో శ్రీచైతన్య స్కూల్ 54 ప్రాజెక్టులు గెలుపొందటం విశేషం. కాన్ఫరెన్స్ జరిగిన రోజుల్లో ప్రఖ్యాత ఆస్ట్రోనాట్స్ మిసెస్ ఎలీస్ మేరీ కొలిన్స్ మరియు మిసెస్ జొన్నీ జె డన్‌బార్‌లను కలిసి వారి అభిప్రాయాలను పంచుకోవట మా స్కూల్ విద్యార్థులకు గర్వకారణం. శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు హోస్టర్ స్పేస్ సెంటర్‌లోని లాంచింగ్ ప్యాడ్ మరియు స్టార్స్ అండ్ స్టెమ్ వర్క్‌షాప్‌లను సందర్శించారు.



అడ్వాన్స్‌డ్ టెక్నాలజీకి సంబంధించిన సమాచారం మరియు ఇంజనీరింగ్ స్కిల్స్ నేర్చుకున్నారు. ఈ అమెరికా టూర్ ఆసాంతం విద్యార్థులు అమెరికాకు సంబంధించిన సాంకేతిక, సామాజిక, చారిత్రక ఇంకా మరెన్నో అంశాలకు చెందిన జ్ఞాన, విజ్ఞానాన్ని పొందారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం ఇంత మంది ఎడ్యుకేషన్ టూర్‌ను ఏర్పాటు చేసినందు శ్రీచైతన్య యాజమాన్యానికి విద్యార్థులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ విజేతలను వారి తల్లిదండ్రులను అభినందించారు. శ్రీచైతన్య అధినేత డాక్టర్ బీఎస్ రావు ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కు హాజరైన అధ్యాపక, అధ్యాపకేతర బృందానిన ప్రశంసించారు.

# 1.60 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి

### 22.44 లక్షల మందికి రీడింగ్ గ్లాసుల పంపిణీ

### 12,547 గ్రామపంచాయతీ వార్డుల్లో పూర్తి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 1,60,89,744 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వారిలో దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి 22,44,267 మందికి ఉచితంగా కళ్లద్దాలు, మందులను పంపిణీ చేశారు. కంటి పరీక్షలను చేయించుకున్న వారిలో 75,62,259 మంది పురుషులు ఉండగా.. 85,06,175 మంది మహిళలున్నారు. 11,584 మంది ట్రాన్స్‌జెండర్లు కూడా ఉన్నారు. రాష్ట్రంలో 1,20,42,218 మంది ఎలాంటి కంటి సమస్యలు లేవని నిర్ధారణ అయింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధపడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్లకంటి సమస్యలపై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు మార్గదర్శనంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు 98.11 శాతం కంటి పరీక్షలు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు 94 పనిదినాల్లో 1,60,89,744 మందికి కంటి పరీక్షలు పూర్తి చేసుకొని అనుకున్న లక్ష్యానికి మించి రెండు కోట్లకు చేరుకునే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. డీఎంహెచ్‌వోలు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కంటి వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎన్ఏలు, ఆశాలు, డీఈవోలు సహా పంచాయతీ రాజ్ మున్సిపల్ ఇతర శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.



సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్నిఇ నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాల్లో కార్యక్రమం విజయవంతంగా చేసేందుకు జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో, నిరంతర పర్యవేక్షణకు రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, విడియో కాన్ఫరెన్స్‌లతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించు కుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. నివారించదగ్గ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 2018లో నిర్వహించిన మొదటి విడత కంటి వెలుగులో కోటి 50 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సారి 100 పని దినాల్లోనే రాష్ట్ర ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం నిర్శేశించుకోవడం జరిగింది. ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం పురోగతిపై ముఖ్యమంత్రి రోజువారీగా సమీక్ష చేస్తున్నారు. ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు, ఎంత మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు అనే అంశాలను ప్రతిరోజూ తెలుసుకుంటున్నారు. స్క్రీనింగ్ పూర్తి చేసిన తరువాత వెంటనే రీడింగ్ గ్లాసెస్, నాలుగు వారాల్లోగా ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ తప్పకుండా అందేలా చూస్తున్నారు. క్యాంపుల నిర్వహణ ప్రణాళికతో నిర్వహిస్తున్నారు. సిబ్బందికి అవసరమైన భోజన, వసతి, వాహన సదుపాయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

## 14న ఆర్టీసి కార్మికులచే బస్ భవన్ ముట్టడి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** రెండు వేతన సవరణలు అమలు, పొదుపు సొమ్ము జమ, యాజమాన్య వేధింపులు తదితర డిమాండ్‌తో ఆర్టీసీ కార్మికులు ఈ నెల 14వ తేదీన బస్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కేఎంపిఎల్ రాలేదని నడ్రైవర్లను ఇబ్బందులకు గురి చేయడం, ఈపీకే రాలేదని కండక్టర్లను వేధించడం, 16 గంటల పాటు డ్యూడీలు వేస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. కనీసం ఆరరోగ్యం బాగాలేక సెలవు అడిగినా ఇవ్వడం లేదని కార్మికులపై అణచివేసే ధోరణితో యాజమాన్యం వ్యవహరిస్తోందని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

## వివిధ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

### తెలుగు రాష్ట్రాల్లోనూ ఒక మోస్తరు వానలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** దేశంలోని పలు ప్రాంతాలకు భారత వాతారణ శాఖ భారీ వర్ష సూచన చేసింది. ఈ నెల 11 నుండి 14వ తేదీ మధ్య అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అలాగే అండమాన్ నికోబార్ దీవులు, గోవా, అరుణాచల్ ప్రదేశ్, లక్షద్వీప్‌లో కూడా భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. వీటితో పాటు, మధ్య కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో కూడా వర్షాలకు అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రెండు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలోని హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెండు రోజుల పాటు వర్షాలు పడతాయని తెలిపింది.

# సాగు సంపద రూ.లక్ష కోట్లు

### 2 కోట్ల ఎకరాలకు చేరిన సాగు..1.50 కోట్ల ఎకరాలకు సాగు నీరు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయానికి సంబంధించి కోటి ఎకరాలకు పైగా సాగు నీరు అందిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 75 లక్షల ఎకరాలకు సాగు నీటి వసతి కల్పించగా, వచ్చే రెండు, మూడేళ్లలో మరో 50 లక్షల ఎకరాలకు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఒక నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణాన్ని 2 కోట్లన 16 లక్షల ఎకరాలకు పెంచినట్లు తెలిపింది ప్రధానంగా వరి ధాన్యం ఉత్పత్తిలో 2 కోట్ల 18 లక్షల టన్నులతో దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణ తెలంగాణ అవతరించినట్లు పేర్కొంది. గత తొమ్మిది సంవత్సరాల్లోన వ్యవసాయ ఉత్పత్తి తొమ్మిది రెట్లు పెరిగింది. పత్తి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే తొలి స్థానానికి చేరింది. సకాలంలో ఎరువులు, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడంతో పాటు, దేశంలో తొలిసారిగా ఆన్ లైన్‌లో విత్తనాల ధృవీకరణ చేయడం సహా కల్తీ వ్యాపారులపై పీడీ యాక్టు ప్రయోగిస్తున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు అనూహ్యంగా పెరుగుతుండటంతో అందుకు అనుగుణంగా గోదాములను నిర్మించడం జరిగింది. ఇందులో భాగంగా 9.9 లక్షల టన్నుల నుండి 31.9 లక్షల టన్నులకు గోదాముల సామర్థ్యం పెంచనున్నట్లు వివరించాయి. కాగా తెలంగాణ భూములకు పామాయిల్ ఎంతో అనువైనవిగా గుర్తింపు వచ్చింది. రైతులకు ప్రయోజనం కలిగించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. తెలంగాణ ఏర్పడే నాటికి కేవలం 32 వేల ఎకరాల్లో పంట సాగయ్యేదని, నేడు అది 1 లక్షా 5 వేల ఎకరాలకు పెరిగిందని చెప్పింది. దీన్ని 20 లక్షల ఎకరాలకు పెంచే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొంది. అలాగే రైతు సంక్షేమంలో భాగంగా 27 లక్షల వ్యవసాయ మోటార్లకు 24 గంటల పాటూ నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తేల్చి చెప్పింది. ఇక దేశంలోనే వినూత్న ఒరవడతో రైతు బంధు పథకం ప్రవేశపెట్టి పంట పెట్టుబడి సాయం అందించిన ఘతన రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెప్పింది. ఏడాదికి 65 లక్షల మంది రైతులకు వానాకాలం, యాసంగి సీజన్లకు గాను 10 వేల రూపాయల చొప్పున పంట పెట్టుబడి సాయంగా అందిస్తున్నాం. 2018 సంవత్సరంలోని వానాకాలం సీజన్ నుండి ఇప్పటి వరకూ 10 వ్యవసాయ సీజన్లలో ఏకంగా 65,192 కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపింది. ఇంత భారీ మొత్తంలో రైతు ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని అందించిన ఏకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క తెలంగాణ మాత్రమేనని వెల్లడించింది. అలాగే రైతుల ఆత్మగౌరవం చాటేలా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ 5 వేల ఎకరాల క్లస్టర్‌కు ఒకటి చొప్పున మొత్తం 2,601 రైతు వేదికలను నిర్మించాం. ఈ రైతు వేదికలు వ్యవసాయ ప్రగతి దీపికలై రైతులకు మార్గదర్శనం చేస్తున్నాయని సర్కార్ తెలిపింది.

## డొనాల్డ్‌ట్రంప్ చుట్టూ ఉచ్చు బిగిస్తున్న బైడెన్ సర్కార్!

### ఫ్లోరిడా కోర్టులో 37 అభియోగాలతో ఛార్జిషీట్

**వాషింగ్టన్, జూన్ 10:** రహస్యపత్రాల లీకేజి ఉచ్చులో చిక్కుకున్న మాజీ అద్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై బైడెన్ సర్కారు మరింతగా పట్టుబిగిస్తోంది. ఆయనపై రహస్యపత్రాలకేసులో అభియోగాలు నమోదుచేసిన బైడెన్‌ప్రభుత్వం వాటిని కోర్టుల్లోనిరూపించి శిక్షవేయించేందుకు సిద్ధం అవుతోంది. దీనితో వచ్చే ఏడాదిజరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీపడకుండా అడ్డుకోబోతోంది. రహస్య పత్రాలకేసులో తాజాగా ఫ్లోరిడా ఫెడరల్‌కోర్టులోట్రంప్‌పై మొత్తం 37 అభియోగాలతో ఛార్జిషీటు వేసారు. దేశానికి సంబంధించిన అత్యంత రహస్యమైన అణుపత్రాలు, రక్షణ వ్యవహారాలకు సంబంధించిన సమా చారాన్ని ట్రంప్ తాను పదవినుంచి తప్పుకున్నాక కూడా తన వద్ద ఉంచుకున్నారని ఫెడరల్‌కోర్టులో ప్రాసిక్యూటర్లు ఆయనపై మోపిన అభియోగాల్లో పేర్కొన్నారు. 2021 జనవరిలో శ్వేతసౌధం వీడి వెళుతున్న సమయంలో పెంటగాన్, సిఐఎ, జాతీయ సెక్యూరిటీ ఏజెన్సీ ఇతర ఇంటెలిజెన్స్ సంస్థలనుంచి అత్యంత రహస్యమైన ఫైలను ట్రంప్ తనవెంట తీసుకెళ్లారని న్యాయశాఖ తెలిపింది. ఫెడరల్ కోర్టులో దాఖలుచేసిన ఛార్జిషీటు ప్రకారం ట్రంప్ ఫ్లోరిడాలోని తన మార్‌ఎలాగో నివాసం, క్లబ్‌లో వాటిని అక్రమంగా నిల్వచేసినట్లు తెలిపారు. కనీసం రెండుసందర్భాల్లో ట్రంప్ తన బెడ్‌మిన్‌స్టర్, న్యూజెర్సీ గోల్ఫ్‌క్లబ్‌ల్లో వాటినిచూడటానికి అనుమతిలేని వ్యక్తులకు యుఎస్ సైనిక కార్యకలాపాలుప్రణాళికలపై రహస్య పత్రాలు చూపించినట్లుతేలింది. ట్రంప్ తీసుకెళ్లిన పత్రాలు యుఎస్ విదేశీ దేశాల రక్షణ, ఆయుధ సామర్థ్యాలకు సంబంధించిన సమాచారమని దర్యాప్తులో తేలింది. అమెరికా అణుకార్యక్రమాలు సైనిక దాడికి యునైటెడ్‌స్టేట్స్ దాని మిత్రదేశాలు ప్రణాళికలకు సంబంధించిన సమాచారం కూడా ఆయన తీసుకెళ్లినవాటిలో ఉనానయని అధికారులు అభియోగాలుమోపారు. ఈ రహస్య పత్రాలను అనధికారికంగా బహిర్గతంచేయడం అమెరికా జాతీయ భద్రతను ప్రమాదంలో పడేస్తుందనిఆరోపించారు. దేశరక్షణ సమాచారాన్ని ఉద్దేశ్యపూర్వకంగా తనవద్ద ఉంచుకోవడం న్యాయాన్ని అడ్డు కునేందుకు కుట్రపన్నడం పత్రాలను అవి నీతికరంగా దాచిపెట్టడం తప్పుడు ప్రకటనలు వంటి 37 అభియోగా లతో ట్రంప్‌పై ఛార్జిషీట్‌నమోదుచేసారు. ఈ అభియోగాలప్రకారం ఒక్కొక్క ఆరోపణలపై రుజువయితే ట్రంప్‌కు 20 ఏళ్ల జైలు శిక్షపడుతుందని అంచనా.



## గుండెపోటుతో బిటెక్ విద్యార్థి మృతి

**కామారెడ్డి, జూన్ 10, ప్రభాతవార్త :** కామారెడ్డి జిల్లా లింగంపేట జగదాంబ తండలో విషాదం చోటు చేసుకుంది. బిటెక్ చదువుతున్న ప్రశాంత్ అనే విద్యార్థి నిద్రిస్తుండగా గుండెపోటు రావడంతో నిద్రలోనే ప్రాణాలు కోల్పోయాడు. ప్రశాంత్ బిటెక్ చివరి సంవత్సరం చదువుతూ క్యాంపస్‌లో నిర్వహించిన ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. బెంగుళూరుకు చెందిన ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఆ ఆనందంతో శుక్రవారం రాత్రి స్వీట్లు తీసుకువచ్చి కుటుంబ సభ్యులతోను, స్నేహితులతోను ఆనం దంగా గడిపాడు. మంచి ఉద్యోగం లభించిందని ఇంట్లో వారంతా సంతోషించారు. త్వరలోనే బెంగ ళూరుకు వెళ్లి ఉద్యోగంలో చేరాల్సి ఉంటుందని ప్రశాంత్ చెప్పాడు. రాత్రి భోజనం చేసిన తరువాత ప్రశాంత్ తన గదిలోకి వెళ్లి పడుకున్నాడు. శనివారం తెల్లవారిన తరువాత ఎంతకీ లేవకపోవడంతో అతని తల్లి నిద్రనుంచి లేపే ప్రయత్నం చేసింది. ప్రశాంత్ శరీరంలో కదలికలు లేకపోవడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే రాత్రి సమ యంలోనే గుండెపోటుతో మృతి చెందాడని వైద్యులు చెప్పారు. దీనితో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. తమ కుమారుడికి ఎటువంటి అనారోగ్యం లేదని, చదువులో ప్రతిభ చూపించేవాడని వారు చెప్పారు. బిటెక్‌లో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తూ వచ్చాడని, ఇది చివరి సంవత్సరం కావడంతో పలుసంస్థలు కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించారని తెలిపారు. అందులో ఉద్యోగం సంపాదించిన ఆనందం కొన్ని గంటల్లోనే ఆవిరైందని వారు విలపిస్తున్నారు. చేతికి అందివచ్చిన కుమారుడు అతి పిన్నవయస్సులో గుండెపోటుతో మృతి చెందడంతో తండాలో విషాదం నెలకొంది.



ప్రశాంత్ (ఫైల్)

## హార్టీకల్చర్ 'వర్సిటీ పరిధిలో బిఎస్సీ ఫారెస్ట్రీలో ప్రవేశం

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యాన యూనివర్సిటీకి అనుబంధ కళాశాలలో బీఎస్సీ ఫారెస్ట్రీ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదలైంది. యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న సిద్దిపేట్ జిల్లా ములుగులోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ)లో బీఎస్సీ ఫారెస్ట్రీ కోర్సులో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఒక ప్రకటనలో ఈ సీట్లను టీఎస్ ఎంసెట్-2023 ర్యాంకుల ఆధారంగా భర్తీ చేయనున్నారు.

ఈ కోర్సులో ప్రవేశాలు పొందాలంటే పీసీబీ, పీసీఎం, పీసీఎంబీ సబ్జెక్టులు చదివి ఉండాలి. ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు ఈ కోర్సు చదివేందుకు అర్హులు. ఈ మేరకు దరఖాస్తు ఫీజును ఎస్సీ, వికలాంగ విద్యార్థులకు 1,000 రూపాయలు, బీసీ, జనరల్ విద్యార్థులకు 2 వేల రూపాయలుగా నిర్ణయించారు. ఈ నెల 14వ తేదీ నుండి జూలై 12 వరకూ సాధారణ ఫీజు, ఆ తర్వాత 500 రూపాయలు ఆలస్య రుసుముతో జూలై 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తుకు అవకాశం కల్పించినట్లు కళాశాల అధికారులు తెలిపారు.

# జాతీయ లోక్అదాలత్‌లో లక్షకుపైగా కేసుల పరిష్కారం

### రూ. 3,61,97,000 పరిహారంగా చెల్లింపు

### మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్‌తో లాంఛనంగా ప్రారంభమైన జాతీయ లోక్అదాలత్

**హైదరాబాద్ (నాంపల్లి) జూన్ 10, ప్రభాతవార్త :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్-సెషన్స్ జడ్జి ప్రేమవతి చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభమై ఆమె సూచనల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జాతీయ లోక్అదాలత్ నిర్వహించారు. ఇందులో రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, గృహహింస కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించబడ్డాయి.

ఈ జాతీయ లోక్అదాలత్‌లో మొత్తం 32 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇవి నాంపల్లి క్రిమినల్ కోర్టు కాంప్లెక్స్, సికిందరాబాద్ కోర్టు కాంప్లెక్స్, మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్, రైల్వే కోర్టు సికిందరాబాద్, ఫ్యామిలీ కోర్టు, పురాని హవేలీలలో ఏర్పాటు చేసినట్లు, ఈ 32 బెంచీల్లో మొత్తం 1,02,611 కేసులు పరిష్కరించబడ్డాయని, ఇందులో కుటుంబ తగాదా కేసులు 277, చెక్‌బౌన్స్ కేసులు 1615 ఉండగా ఎస్‌టిసి 98050, సిసి ఐపిసి 2669లు పరిష్కరించబడ్డాయని, ఈ లోక్అదాలత్‌లో మొత్తం 3,61,97,000 రూపాయలు పరిహారం కింద చెల్లించబడ్డాయి. ఈ సందర్భంగా సెషన్స్‌జడ్జి ప్రేమవతి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను, పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఎంతగానో తోడ్పడే సరైన వేదికని, ఒకసారి లోక్అదాలత్‌లో కేసు రాజీ అయిన తర్వాత మళ్లీ తరువాతి అప్పీల్‌కు వెళ్లే అవకాశముండదని, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బదులు ఒకేసారి లోక్అదాలత్‌లో కేసును రాజీ చేసుకుంటే సమయం, శ్రమ వృధా అవ్వకుండా ఉంటుందని, ఈ విషయాన్ని న్యాయ వాదులు, పోలీసులు ఆయా పార్టీలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు.

న్యాయవాదులు ఈ లోక్అదాలత్‌లో ముఖ్యపాత్ర వహిస్తారని, పార్టీలకు సన్నిహితంగా ఉంటారు కాబట్టి వారు లోక్అదాలత్ గురించి పార్టీలకు సంపూర్ణంగా వివరించి లోక్ అదాలత్‌లో కేసులు రాజీ అయ్యేలా చూడాలని కోరారు. రాజీ అవ్వడం ఎవరు ప్రతికూలంగా తీసుకోవద్దని, కేసులను రాజీ చేసుకోవడం వల్ల ఆ ఆలోచనల నుండి టెన్షన్ల నుండి దూరమై ప్రశాంతంగా కొత్త ఆలోచనలకు దారిచ్చి సుఖవంతమైన జీవనం సాగించే అవకాశం కలుగుతుందని తెలిపారు.

మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్ మాట్లాడుతూ మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్‌జడ్జి ప్రేమవతి, 2వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి భూపతి, 6వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి జాన్సన్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయెల్ డేవిస్, 11వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కిరణ్‌కుమార్ తదితరుల చేతులమీదుగా ఇక్కడ ఈ జాతీయ లోక్అదాలత్‌లో రాజీ అయిన కొంతమందికి లోక్అదాలత్ అవార్డు కాపీని అందజేయడం జరిగిందని వివరించారు.

న్యాయ సేవాధికార సంస్థ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని, లీగల్ ఎయిన్ కౌన్సిల్ అనంత రఘు, వినోద్‌కుమార్‌లు, మీడియా జాతీయ లోక్అదాలత్‌కు విస్తృత ప్రచారం చేయడం జరిగిందని పేర్కొన్నారు.



జాతీయ లోక్అదాలత్‌లో రాజీ అయిన కేసు అవార్డు కాపీని అందజేస్తున్న జడ్జిలు ప్రేమావతి, కిరణ్‌కుమార్, రాధిక జైశ్వాల్ తదితరులు

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంకోసం, మార్కెట్లో కొనుగోలు సమయంలో జరిగేదోపిడీని అరికట్టేందుకు తప్పనిసరి ధరకు హామీఇచ్చేందుకు ప్రభుత్వం కనీసమద్దతు ధర విధానాన్ని అనుసరిస్తోంది.దేశంలోని రైతులందరికీ వారు పండించే పంటలకు కనీసమద్దతు ధరను కేంద్రప్రభుత్వం ప్రకటిస్తుంది.తద్వారా రైతులకు భరోసా కల్పించడంతోపాటు, దేశానికి ఆహార లోటు నుండి మిగులు వైపు నడిపించడంలో కనీస మద్దతు ధర కీలకంగా పనిచేసింది.గతంలో పంటల సాగుగిట్టుబాటుకాకున్న కారణంతో వరి,గోధుమ వంటి పంటలు పండించేందుకు రైతులు వెనుకాడేవారు.వీటిని పండించాలంటే నీటి వసతితో పాటు, అధిక శ్రమ కూడా అవసరం. కాబట్టి రైతులను ధాన్యం సాగు వైపు మళ్లించేందుకు ప్రోత్సాహం కింద కనీస మద్దతు ధర పద్ధతిని ప్రవేశపెట్టారు. 1966-67 ఆర్థిక సంవత్సరంలో మొట్టమొదటిసారి కేంద్రప్రభుత్వం కనీసమద్దతు ధరను ప్రకటించింది.గోధుమ పంటకు క్వింటాలుకు 54 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర్నప్రకటించి ఈ విధానానికి శ్రీకారంచుట్టింది. తుపరి వరి, ఇతర పంటలకు కూడా క్రమేపీ కనీస మద్దతుధర పరిధిలోకి కేంద్రంతీసుకొచ్చింది. ఈ విధానం సత్ఫలితాలను ఇవ్వడంతో ప్రస్తుతం మన దేశం గోధుమ, వరి ధాన్యంతో పాటు,వివిధ పంటల్లో స్వయంసమృద్ధి సాధించడంతో పాటు, ఎగుమతులు కూడా చేస్తోంది. సాధారణంగా ప్రతీ ఏటాఖరీఫ్,రబీ రెండుపంట కాలాలకు కేంద్రప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటిస్తోంది. ప్రస్తుతం కనీస మద్దతు ధర పరిధిలో 23పంటలు ఈ జాబితాలోఉన్నాయి. వాటిలో వరి,గోధుమ,సజ్జలు,మొక్కజొన్న,బార్లీ, రాగి, జొన్న,కందులు,శనగలు, మినుములు, పెసలు,పొద్దు తిరుగుడు,వేరుశెనగ, ముక్కజొన్న,ఆవాలు వంటివి ఉన్నాయి.వీటితోపాటు, వాణిజ్యపంటలైన పత్తి,జనపనార,చెరుకు,మిర్చి, ఎండుకొబ్బరి వంటివిఉన్నాయి. శ్రామికశక్తిసహా అనేకసూత్రాలు,నిపుణుల కమిటీ ఆధారంగా కేంద్రం కనీస మద్దతు ధరను ప్రకటిస్తుంది.

# రైతుకు మద్దతు ధర కలిసొచ్చేనా?

**సిహెచ్ వి వి రఘుబాబు**

అరుగాలం శ్రమించే అన్నదాతలకు ఎప్పుడూ నిరాశే ఎదురవుతోంది. కేంద్ర, రాష్ట్రాల వైఖరితో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు వ్యవసాయ పంటల నిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితినెలకొంది. యేటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. మద్దతు ధరలపై డాక్టర్ స్వామినాథన్ కమిటీ నివేదికను పట్టించుకోవడం లేదు. కేంద్ర ధరల నిర్ణయాక కమిటీ ఆధ్వర్యంలో 50 శాతానికి పైగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నట్లు చెబుతున్నా తక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులకు తోడు ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు వంటి కారణంగా తగ్గిన దిగుబడులతో తోడు, గిట్టుబాటు కాని మద్దతు ధరలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనికి తగినట్లుగా మద్దతు ధర గిట్టుబాటు కాని పరిస్థితుల్లో రాష్ట్రాలు తమవంతు అదనపు సాయం అందించేందుకు ముందుకు రావడం లేదు. దీంతో కనీస గిట్టుబాటు ధర దక్కక ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. ఉత్పాదక ఖర్చులు బారెడంటే, రాబడి మూరెడాగా ఉంటోంది. మద్దతు ధరలను నిర్ణయించే ముందు తక్కువ పెట్టుబడి ఉన్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడంతో ఎక్కువ పెట్టుబడి ఉన్న రాష్ట్రాల్లో రైతులకు అవి గిట్టుబాటు కావడం లేదు. కేంద్రం మద్దతు ధరలు ప్రకటించే ముందు ఉత్తరాది రాష్ట్రాల్లో పండించే పంటలకు, దక్షిణాది రాష్ట్రాల్లో పండించే పంటలకు చాలా తేడా ఉంటుంది. వ్యవసాయ ఖర్చులు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా ఉంటాయి. రాష్ట్రాల వారీగా సాగు ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా మద్దతు ధరను నిర్ణయించడంతో దక్షిణాది రాష్ట్రాల్లోని రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఈ మేరకు ఇటీవల సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన ఖరీఫ్ పంటలకు సంబంధించి కనీస మద్దతు ధరలు చూస్తే రైతులకు మిగిలేది ఏమిటనేది ప్రశ్నార్థకమే అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో రైతులు పండించే పంటలకు మద్దతు అంతంత మాత్రమే. దీంతో రైతులకు మిగిలేది కష్టం, నష్టం అనేది స్పష్టమవుతోంది. రైతులు పంటల సాగు కోసం పెడుతున్న పెట్టుబడి ఖర్చులపై రాష్ట్ర వ్యయ, ధరల కమిషన్ (సీఏసీపీ)కి పంపింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో క్వింటా వరి సాధారణ రకం ధాన్యానికి అయితే 3,300 రూపాయలు, ఏ గ్రేడ్ ధాన్యం పండించాలంటే 3,400 రూపాయలు, పత్తికి 11 వేల రూపాయలు, మొక్కజొన్నకు 2 వేల రూపాయలు, సోయా పంటకు 4,500 రూపాయలు రైతులు




గత ఏడాది పెట్టుబడి పెట్టారు. దీనికి తోడు విత్తనాలు, యంత్రాలు, డీజిల్, కూలీలు ఇతరత్రా అన్ని రకాల ఖర్చులు కలుపుకొంటే ఈ ఏడాది ఇంకా పెరుగుతాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోకుండా పెట్టుబడి ఖర్చులో కనీసం మూడొంతులైనా లేకుండా కొత్త మద్దతు ధరలు (2023-24) నిర్ణయించడం రైతులకు ఏ మాత్రం గిట్టుబాటు కాని పరిస్థితి. క్వింటాలుకు వరి ధాన్యం పండించాలంటే 3,300 రూపాయలు ఖర్చు అవుతుంటే, అంతకంటే 1,117 రూపాయలు తగ్గించి 2,183 రూపాయలు మాత్రమే మద్దతు ధర ఇస్తే రైతులకు నష్టం రావడం తప్పని సరి. వరి సాధారణ రకానికి కనీస మద్దతు ధర 2022-23 సంవత్సరంలో క్వింటాలుకు 2,040 రూపాయలు ఉండేది. తాజాగా ఇప్పుడు దానికి 143 రూపాయలు పెంచిది. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇప్పటి వరకూ 2,060 రూపాయలు ఉండగా దానికి 143 రూపాయలు పెంచి తాజాగా 2,203 రూపాయలకు పెంచింది. ఇక పత్తి పంట పరిస్థితి చూస్తే దీన్ని సాగు చేయాలంటే రైతులకు క్వింటాలుకు 11 వేల రూపాయలు ఖర్చవుతుంది. అయితే అంతకన్నా 3,980 రూపాయలు తగ్గించి కొత్త మద్దతు ధర ప్రకటించింది. ఇలా వివిధ పంటలకు మద్దతు ధర రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం కనిపించడం లేదు. వీటిని బట్టి చూస్తే పత్తి పంట సాగు చేయడానికి రైతులు పెట్టుబడి ఖర్చును జాతీయ స్థాయిలో సగటు లెక్కగట్టి దానిపై 50శాతం కలిపి ఇస్తున్నామని కేంద్రంచెబుతున్నా క్షేత్ర స్థాయిలో రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం కనిపించడం లేదు. అలాగే హైబ్రీడ్ జొన్నలు క్వింటాలుకు 2,970 రూపాయల నుండి 210 రూపాయలు పెంచి 3,180 రూపాయలు, రాగులకు 3,578 రూపాయలకు 268 రూపాయలు పెంచి 3,846 రూపాయలకు, వేరుశెనగకు 527 రూపాయలు పెంచి 6,377 రూపాయలు చేసింది. అంతకుముందు ఇది 5,850 రూపాయలుగా ఉండేది. బార్లీ ధరను 100 రూపాయలు పెంచడంతో క్వింటాలు ధర 1,735 రూపాయలు పెరిగింది. శనగలు కనీస మద్దతు ధరను 5,230 రూపాయల నుండి 5,335 రూపాయలకు, మైసూరు పప్పు పంట మద్దతు ధరను 500 రూపాయలు పెంచడంతో క్వింటాల్ ధర 6,000 రూపాయలు, ఆవాల కనీస మద్దతు ధరను 5,050 రూపాయల నుండి 5,450 రూపాయలకు పెంచింది. గోధుమలకు కనీస మద్దతు ధరను 110 రూపాయలు పెంచడంతో క్వింటాలు ధర 2,125 రూపాయలకు చేరింది. కుసుమ పంట మద్దత ధర్పై 209 రూపాయలు పెంచింది. దీంతో క్వింటాలు ధర 5,650 రూపాయలకు పెరిగింది. ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం అధికంగా రైతుకు గిట్టుబాటు కలిగేలా కనీస మద్దతు ధరను లెక్కించినట్లు కేంద్రం చెబుతోంది. సజ్జలు, కందులు, మినుములు, సన్‌ఫ్లవర్ గింజలు, సోయాబీన్స్,వేరుశెనగ పంటలకు కనీస మద్దతుధర ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం కన్నా ఎక్కువ లాభం వచ్చేలా ధరలు నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. పెరిగిన ధరల ప్రకారం ఉత్పత్తి వ్యయంపై సజ్జలు85శాతం, కందులు 60 శాతం, మినుములు 59 శాతం, సన్‌ఫ్లవర్ గింజలు 56శాతం, సోయాబీన్స్ 53 శాతం, వేరుశెనగ 51 శాతం మేర కనీస మద్దతు ధర నిర్ణయించినట్లు కేంద్రం తెలిపింది.దేశీయ అవసరాలకు సరిపడినంత నూనె గింజలు, పప్పు దినుసుల ఉత్పత్తి లేకపోవడంతో దిగుమతులపై కూడా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు వరి, గోధుమ వంటి పంటల విషయంలో అవసరాన్ని మించి దిగుబడివస్తోంది. అన్ని రకాల పంటలను దేశ అవసరాలకుసరిపడా దేశీయంగానే ఉత్పత్తి చేయాలని కేంద్రం భావిస్తోంది. ఆ మేరకు పప్పు దినుసులు, నూనె గింజల కనీస మద్దతు ధరలను పెంచడం ద్వారా రైతులను ఈ పంటల సాగు దిశగా ప్రోత్సహించవచ్చని ఆలోచన చేస్తోంది. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రాష్ట్రంలో గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళనాడు, మహా రాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల నుండి 700 రూపాయల వరకూ భరిస్తూ రైతులకు నష్టంలేకుండా సహాయం చేస్తున్నాయి. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం రెండు ప్రభుత్వాలు అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని చేయకుండా చోద్యం చూస్తున్నాయి. దీంతో పెట్టుబడులు కూడా రాక చేసిన అప్పులు తీర్చలేకపోతున్నారు. ●

# ఉనికి పాట్లు!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు, బిజెపి ఓటమి వచ్చే లోక్‌సభ ఎన్నికలకు కొత్త సమీకరణాలను సృష్టించనున్నాయా? అవుననే సమాధానమే వినిపిస్తోంది. కాంగ్రెస్ సాధించినఅఖండ విజయం బిజెపి, జెడిఎస్‌లను ఉలిక్కిపడేలా చేసిది. ముఖ్యంగా కింగ్ అవుదామనుకొన్న జెడిఎస్ కింగ్ మేకర్ కూడా కాలేకపోయింది. ఈ పరాభవం నుంచి మేల్కొనకపోతే, రానున్న సాధారణ ఎన్నికల్లో మరిన్ని మెట్లుదిగవలసి వస్తుంది. దేవెగౌడ, కుమారస్వామి నాయకత్వంలోని గతంలో చక్రం తప్పిన పార్టీయే అయినా, అతిగా పెరిగిన అతిశయం జెడిఎస్‌ను గట్టి దెబ్బ కొట్టినట్లుగా కనిపిస్తుంది. మేలో జరిగిన కన్నడ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ప్రధాని దేవెగౌడ ఒక ప్రకటన చేస్తూ ఇక తాము కింగ్‌మేకర్లం కాదనీ, కింగ్‌లు అవుతామనీ చాలా ధీమాగా అన్నారు. అయితే ఎన్నికల ఫలితాలు ఆయన ఆశలపై నీళ్లుచల్లాయి. మళ్లీ సిఎం కావాలనుకున్న కుమారస్వామి ఆశలు ఆవిరైపోయాయి. ఆయన సిఎం కాలేకపోవడమే కాదు, ఆ పార్టీ గతంలో తెచ్చుకొన్న సీట్లను కూడా కోల్పోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే జీవచ్ఛవంలా నిలబడింది. ఇదే సరళి కొనసాగితే కొద్దినెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆ పార్టీ రెండో చెంపను కూడా పగులగొడతాయి. అందుకే ఎవరితో చేతులు కలిపి ఉనికిని కాపాడుకోవాలా! అని ఆలోచిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దేవెగౌడ, కుమారస్వామి గత నెలరోజులుగా చేస్తున్న ప్రకటనల తీరుచూస్తే, వారు బిజెపికి దగ్గరవుతున్నట్లే అనిపిస్తుంది.బిజెపికి కావలసింది కూడా అదే. కాంగ్రెస్‌ను ఈసారి దెబ్బతీయాలంటే మరోప్రాంతీయ శక్తితో చేతులు కలపవలసిన అవసరాన్ని గ్రహించింది. అందుకే కావొచ్చు. సందర్భం వచ్చినపుడల్లా ప్రధాని మోడీ కూడా మాజీ ప్రధాని దేవెగౌడను ఏదోక విధంగా ప్రశంసించడం కనిపిస్తోంది. అయితే బిజెపితో జెడిఎస్ చేతులు కలిపితే బిజెపికి ప్రయోజనం ఎంత? జెడిఎస్‌కు కలిగే లాభమెంత? అన్నది పరిశీలించవలసి ఉంది. బిజెపికి వ్యతిరేకంగా, దేశవ్యాప్తంగా ఒక ప్రతిపక్ష కూటమి ఏర్పాటు చేయడానికి ఇప్పటికే ప్రయత్నాలు గట్టిగా జరుగుతున్నాయి. నితీష్‌కుమార్ కాలికి బలపం కట్టుకొని అన్ని రాష్ట్రాలు తిరుగుతూ బిజెపికి వ్యతిరేకం గా ఎందరు ముందుకువస్తారో ప్రయత్నిస్తున్నారు. ఇటు కెసిఆర్ కూడా మరోవైపునుంచి అటువంటి ప్రయత్నాలే చేస్తున్నారు. వారిద్దరు వేర్వేరుగా చేస్తున్న ఈ ప్రయత్నాలలో కుమారస్వామి తొలుత కెసిఆర్ వైపు మొగ్గు చూపినా, గతనెల ఎన్నికల తర్వాత నుంచి ఆయన వైఖరిలో చాలా మార్పు కనిపిస్తోంది. విపక్ష కూటమి ఏర్పాటు కంటె, బిజెపికి చేరువకావడమే మంచిదనే అభిప్రాయం తండ్రి, కొడుకులిద్దరిలోను స్పష్టంగా కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా కొన్ని సీట్లు సాధించకపోతే కేడర్ దూరమయ్యే ప్రమాదం ఉన్నది గనుక, బలమైన పార్టీతో చేతులు


దేవెగౌడ

కలపడమే మంచిదనేఅభిప్రాయం వారిలోకనిపిస్తోంది. బిజెపితోపొత్తు కుదుర్చుకొంటె కనీసం 3,4 ఎంపీ సీట్లయినా వచ్చే అవకాశం ఉన్నదిగనుక అదే మేలని భావించి విపక్షకూటమి యత్నాలకు దూరంగా ఉంటున్నారు.2019 ఎన్నికల్లో జెడిఎస్ ఒక్క ఎంపి సీటును మాత్రమే గెలుచుకొంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 37అసెంబ్లీ సీట్లు గెలుచుకొని కర్ణాటకలో బలమైన రాజకీయ శక్తిగా నిలబడింది. ఆ ఎన్నికల్లో జెడిఎస్‌కు 18శాతంపైగా ఓట్లు లభించడం గమనించవలసిన విషయం.కానీ గతనెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గట్టిదెబ్బనే తినవలసి వచ్చింది. అసెంబ్లీసీట్లు 18కి పడిపోయాయి. ఓట్ల శాతం కూడా 13కు తగ్గిపోతుంది. అందుకు చాలా కారణాలే కనిపిస్తాయి. 1999 ఎన్నికల్లో జెడియు నుంచి విడిపోయి జెడిఎస్‌గా అవతరించిన ఆ పార్టీ అతి తక్కువ స్థానాలను గెలుచుకున్నది కూడా ఈ ఎన్నికల్లోనే.2004లో 58స్థానాలను గెలిచి, బిజెపితో కలిపి అధికారంలోకి వచ్చిన జెడిఎస్ అప్పటినుంచి కింగ్‌మేకర్ పాత్రనే పోషిస్తోంది. 2008లో 28, 2013లో 40, 2018 లో 38సీట్లను గెలుచుకొని ఒక ప్రబలమైన రాజకీయ శక్తి గానే నిలబడింది. గత ఐదు ఎన్నికల్లోరెండుసార్లు ప్రభుత్వ ఏర్పాటులో చక్రంతిప్పిన పార్టీగా కింగ్‌మేకర్ అనిపించుకొంది.ఈసారి కూడా తనకు సీట్లు అధికంగానే వస్తాయనీ,ఫలితాల తర్వాత కాంగ్రెస్, బిజెపిలలో ఎవరికైనా తనమద్దతు అవసరం కావొచ్చనీ భావించింది.కానీ కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీరావడం, తనకు అతి తక్కువసీట్లు రావడంతో జెడిఎస్ డీలాపడిపోయింది.అందుకే లోక్‌సభ ఎన్నికలకైనా బిజెపితో చేతులు కలిపి ఒనాలుగు సీట్లు సంపాదించాలనే ఆలోచన చేస్తోంది. గతవారం జరిగిన ఒడిశా రైలు దుర్ఘటన అనంతరం అన్నివిపక్షాలు రైల్వేమంత్రి అశ్విన్ రాజీనామాను డిమాండ్ చేస్తే,ఆయన చాలాబాగా పనిచేసున్నారంటూ దేవెగౌడ, కుమారస్వామి కితాబునిచ్చారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవాన్ని ఇతర విపక్షాలు బహిష్కరించగా దేవెగౌడమాత్రం స్వయంగాహాజరయ్యారు.బలమైన ప్రభావంచూపినా, చూపకపోయినా దేవెగౌడ తీసుకొనేనిర్ణయం మాత్రం సంచలనమే కలిగిస్తుంది.ఆయన తాజావైఖరిఅందుకే అందరిలో అనుమానాలు కలిగిస్తోంది.కర్ణాటకలో చాలా బలమైన వర్గమైన వొక్కళిగల్లో జెడిఎస్‌కు ఇంకా మద్దతు బాగానే ఉన్నదిగనుక బిజెపి కూడా ఆపార్టీ పొత్తును కాదనకపోవచ్చు. గతంలో రెండుపార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనుభవం కూడా ఉంది. ఒకవేళ రెండుపార్టీల మధ్యపొత్తు ఏర్పడితే దానివల్ల బిజెపి కంటె జెడిఎస్‌కే ఎక్కువలాభం చేకూరుతుంది. దేవెగౌడ, కుమారస్వామి నుండి బిజెపికి ప్రతిపాదన వెళ్లిందనీ,వారి నుండి సమాధానం లభించవలసిఉన్నదనీ వినిపిస్తోంది.అదే జరిగితే జెడిఎస్‌తోకలిసి బిజెపి కొత్తవ్యూహం రూపొందించవచ్చు. ముందు ముందు సమీకరణాలు ఎలా మారుతాయో చూడాలి. ●

# నైతిక విలువలకే పట్టం

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్ కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడిగా ప్రధానిగా ఏడాదికంటే తక్కువ కాలమే పనిచేసి రాజీనామా చేసిన బోరిస్‌జాన్సన్ ఇపుడు ఎంపిగా కూడా రాజీనామా చేసారు. పాలనాపగ్గాలు చేపట్టినప్పటి నుంచి సవాళ్లు, సమస్యలతో ఎదురీదిన బోరిస్ తన కేబినెట్‌లోని ఆర్థికమంత్రి ఇతర మంత్రులతో అభిప్రాయభేదాలు రావడం ఆయనకు తీవ్రస్థాయి ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇపుడు ప్రధానిగా తాను పనిచేసిన కాలంలో పార్టీగేట్ కుంభకోణం అంటూ ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తాయి. బ్రెగ్జిట్ అనంతర సమస్యలతోపాటు ప్రధానిగా ఆయన ఉన్న కాలంలోనే కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారని, లాక్‌డౌన్ నిబంధనలు బేఖాతరుచేసి ఆయన నివాసం 10 డౌనింగ్‌స్ట్రీట్‌లో ఆయన సన్నిహితులకు పార్టీలు ఇచ్చారన్న దుమారం రేగింది. దీనితో తాను నిబంధనలు ఉల్లంఘించలేదని పార్లమెంటును సైతం తప్పుదారి పట్టించారని, ఆయన పార్టీతోపాటు ఎంపిలు కేబినెట్ సహచరుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. అంతటితో ఆగలేదు. ఈ ఆరోపణలు, కుంభకోణాలతోనే ఆయన కన్సర్వేటివ్ పార్టీప్రధానిగా పదవి నుంచి దిగిపోవాల్సివచ్చింది. అలాగే ఆర్థిక వ్యవస్థలో పన్నుల విధింపుపరంగా కూడా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. కొవిడ్ ప్యాకేజి అమలుపైనా ఆనాటి ఆర్థికమంత్రి రిషిసునక్‌తో బోరిస్‌కు విభేదాలు పొడసూపాయి. దీనితో అటు పార్టీపరంగాను ఇటు ప్రజల్లోను బోరిస్‌పై వ్యతిరేకత పెరిగింది. ప్రధానిగా రాజీనామా చేసిన బోరిస్ ఇపుడు ఏకంగా తన ఎంపి పదవికి సైతం రాజీనామా చేయాల్సి వచ్చింది. బ్రిటన్ పార్లమెంటు సభా హక్కుల కమిటీ ఆయనకు నోటీసు జారీచేసి సంజాయిషీ కోరింది. దీనిపై మనస్తాపానికి గురయిన బోరిస్ జాన్సన్ ముందస్తుగానే గౌరవప్రదంగా తప్పుకోవడం మంచిదని భావించి తక్షణమే అమలుకు వచ్చేవిధంగా రాజీనామా చేసారు. కేవలం అతికొద్ది మంది చేసిన కుట్రల కారణంగానే తాను వైదొలగాల్సి వస్తోందని, అందుకు తానేమీ బాధపడటంలేదని, తనదారిలో తాను వెళతానని చెప్పుకొచ్చారు. అయితే హక్కుల కమిటీ ఛైర్‌పర్సన్, సభ్యులు సైతం ఏకపక్షంగా సాక్ష్యాధారాలను పరిశీలించకుండానే పక్షపాతంతో తనపై వ్యాఖ్యలు చేయడం బాధించిందని బోరిస్ పేర్కొంటూ ఆయన రాజీనామా చేయడం బ్రిటన్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అలాగే ఈ హౌస్‌కమిటీ ఒక కంగారూ కోర్టు తరహాలోనే వ్యవహరించిందని కూడా విమర్శలు చేసారు. ఉక్స్‌బ్రిడ్స్ అండ్ సౌత్ రూయిస్లిప్ స్థానం నుంచి ఎన్నికైన బోరిస్‌జాన్సన్ 2015 నుంచి ఆ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2010లో ఏర్పాటైన ఈ నియోజక వర్గం నుంచి జాన్సన్ గత ఎన్నికల్లో అతి తక్కువ మెజార్టీ అంటే 5034 ఓట్లతోనే గెలిచారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో కూడా జాన్సన్ అదే స్థానం నుంచి ఎన్నికయ్యారు.



బోరిస్ జాన్సన్

7210 ఓట్లతో ఈసారి గెలిచారు. కాగా ఆరోపణల నేపథ్యంలో ఇపుడు రాజీనామా చేయడంతో ఉక్స్‌బ్రిడ్స్ సౌత్ రూయిస్లిప్ స్థానానికి అనివార్యంగా ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. 58 ఏళ్ల జనాకర్షక నాయకుడిగా ఎంపి ఎన్నికల్లో గెలిచిన బోరిస్ ప్రధాని అయినప్పటి నుంచి విపక్ష లేబర్‌పార్టీ నుంచే కాకుండా సొంత పార్టీ నుంచే విమర్శలు ఎదుర్కొన్నారు. జాన్సన్ పార్టీ 2019లో నిర్వహించిన ఎన్నికల్లో గ్రేట్ బ్రెగ్జిట్ కొనసాగిస్తాం అన్న హామీతోనే 80 సీట్ల ఆధిక్యంతో అధికారంలోకి వచ్చింది. యూరోపియన్ యూనియన్ పార్లమెంటులో విడాకులు తీసుకున్న తర్వాత నుంచి రాజకీయంగా బ్రిటన్ అస్థిరంగానే ఉందని చెప్పాలి. సొంత ఆర్థికవ్యవస్థ, సొంత విధానాలు, సొంత వాణిజ్య దౌత్యబంధాలు ఏర్పాటు చేసుకోవడంలోనే నిమగ్నం అయింది. వర్సిటీ స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవరుచుకున్న అలెగ్జాండర్ బోరిస్ డి పెఫెల్ జాన్సన్ ఎటన్ కళాశాల తర్వాత ఆక్స్‌ఫర్డ్ వర్సిటీల్లో చదివి విద్యార్థి నేతగా కూడా కొనసాగారు. తర్వాత నుంచి టైమ్స్ పత్రికలో చేరి అక్కడ యాజమాన్య ఆగ్రహానికి గురయ్యారు. టైమ్స్ నుంచి వైదొలిగి టెలిగ్రాఫ్ పత్రికకు బ్రస్సెల్స్ ప్రతినిధిగా కూడా పనిచేసిన బోరిస్ అక్కడి నుంచి 1990లో యూరో సానుకూల వాదం బలపడుతున్న రోజుల్లోనే ఆయన కన్సర్వేటివ్ పార్టీ వైపు ఆసక్తి చూపించారు. అంతేకాకుండా బ్రిటన్ సార్వభౌమత్వానికి మచ్చతెచ్చే విధంగా యూరోపియన్ యూనియన్ ఫెడరల్ మెగా దేశంగా ప్లాన్‌చేస్తోందని తెలిసి కొంత వ్యతిరేకించారు. అనైతిక వైవాహిక బంధాలున్నాయన్న ఆరోపణలపై 2004లోనే ఎంపిగా ఎన్నికయిన బోరిస్‌ను ఆనాటి మైఖేల్ హోవార్డ్ తన షాడో కేబినెట్ నుంచి తొలగించారు. 2008నుంచి 2016వరకూ లండన్ మేయర్‌గా పనిచేసిన బోరిస్ జాన్సన్ యూరోపియన్ యూనియన్ సానుకూల నేతగా కొనసాగారు. అటు పిమ్మట బ్రిటన్‌లో నిర్వహించిన బ్రెగ్జిట్ రిఫరెండంలో సానుకూల మెజార్టీ ఎక్కువ రావడంతో అనివార్యంగా బ్రిటన్ యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలగాల్సి వచ్చింది. బ్రెగ్జిట్ వ్యవహారంతోనే అప్పటికి ఇద్దరు ప్రధానులు మారారు. డేవిడ్ కేమరూన్, ఆ తర్వాత థెరిస్సా మే తర్వాత బ్రెగ్జిట్ తీర్మానం నెగ్గిస్తామన్న పట్టుదలతో బోరిస్ జాన్సన్ మూడో వ్యక్తిగా వచ్చారు. అయినా కూడా ఏడాది కంటే తక్కువ కాలంలోనే పార్టీగేట్ కుంభకోణం, ఇతరత్రా ఆరోపణలతో ఆయన పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. ఇపుడు పార్లమెంటు సభాహక్కుల కమిటీ ఏకంగా ఆయనపై విచారణ చేసేందుకు నోటీసులు జారీ చేయడంతో బోరిస్ ఎంపి పదవికి సైతం రాజీనామా చేయకతప్పలేదు. అప్రతిహతంగా ఎన్నికవుతూ వచ్చిన బోరిస్ ఇపుడు భవిష్యత్తు రాజకీయ వ్యూహం ఏమిటన్నది కన్సర్వేటివ్ లకు సైతం అంతుబట్టకుండా ఉంది. ●

# జీవో 111 ఎత్తివేత ఎవరికి లాభం?


మన్నారం నాగరాజు

హైదరాబాద్ మహానగరం శివారు ప్రాంతాల్లో ఉన్న వందేళ్లనాటి రెండు పెద్ద చెరువులకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత కీలకమైన చర్య తీసుకోవడం సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆ పెద్ద చెరువుల చుట్టూ 10 కిలోమీటర్ల దూరంలో నిర్మాణాలను నియంత్రించే జీవో 111ను వెనక్కు తీసుకుంటామని గతంలో ఆయన అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో గండిపేటగా పిలిచే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువుల భవిష్యత్తు ఎలా మారబోతోంది? ఇక హైదరాబాదీలకు వాటి నీళ్ల అక్కర్లేదా? అన్న అంశంపై ప్రస్తుతం అందరి మెదళ్లని తొలచివేస్తున్న ప్రశ్నలు. ఆ విషయాలపై స్పష్టత రావాలంటే మనకు అసలు ఆ చెరువులు ఎందుకు అక్కడ నిర్మించాల్సి వచ్చిందో తెలుసుకోవాల్సిన అవసరం మనందరిపైన ఎంతగానో ఉన్నది. వాస్తవానికి జంట జలాశయాలుగా హైదరాబాదీలు పిలిచే ఈ రెండూమానవ నిర్మితాలే.1908 మూసీ వరదల తరువాత నిజాం రాజు అప్పటి ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి, మూసీ నదిపై సమగ్ర నీటి పారుదల వ్యవస్థను ఏర్పాటుచేశారు. అందులో భాగంగా ఈ జలాశయాలు నిర్మించి వరద నీటిని నిల్వ చేస్తూనే, హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే ఏర్పాటు చేశారు. దాదాపు వందేళ్ల నుంచి ఈ జలాశయాలు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీరుస్తూ వచ్చాయి. అయితే అసలు జీవో 111 ఎలా వచ్చింది? నిజానికి జీవో 111 ప్రభుత్వ సొంత ఆలోచన కాదు. దాని వెనుక ఒక కథ కూడా ఉంది. పరిశ్రమల ఏర్పాటుపై సరైన నిబంధనలు లేని, అమలు కాని రోజుల్లో 1990ల మధ్యలో ఇది జరిగింది. సురానా ఇండస్ట్రీస్ అనే సంస్థ హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) నుంచి కాస్ట్రాయిల్ కాంప్లెక్స్ అనే టెక్నాలజీని తీసుకుని దాని తయారీ పరిశ్రమను గండికోట దగ్గర ఏర్పాటు చేసింది. అక్కడ వారి సొంత స్థలం ఉండడంతో ఫ్యాక్టరీ కట్టారు. కానీ అది రసాయన పరిశ్రమ కావడంతో హైదరాబాద్‌కు తాగునీరిచ్చే గండిపేట దగ్గర రసాయన పరిశ్రమ నిర్మించకూడదంటూ ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ ఎంవి నాయుడు హైకోర్టుకు వెళ్లారు. కానీ హైకోర్టు తీర్పు పరిశ్రమకు అనుకూలంగా వచ్చింది. దీంతో వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. 'ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్' వాదనను సుప్రీంకోర్టు అంగీకరించింది. జంట జలాశయాల చుట్టూ నిర్మాణాలపై కఠిన ఆంక్షలు పెట్టాలని ఆదేశాలిచ్చింది. అప్పట్లో సిపిఎంబి కూడా అక్కడ ఒక ల్యాబ్‌ను నిర్మించింది. కానీ తర్వాత దాన్ని అక్కడ నుంచి మార్చేసింది. ఇలా సుప్రీం తీర్పుకు అనుకూలంగా జీవో 111 వచ్చింది. ముందుగా 1994లో జీవో 192 తెచ్చారు. దాన్ని 1996లో సవరించి జీవో 111గా మార్చారు. దీని ప్రకారం ఆ చెరువుల పరిధిలోని లే అవుట్లలో 60 శాతం ఖాళీ స్థలం వదలాలి. గ్రామ కంఠం మినహా మిగిలిన చోట్లా భూమిలో 10 శాతమే నిర్మాణాలు ఉండాలి. చుట్టుపక్కల క్రిమిసంహారక మందుల వినియోగంపై పరిశీలన ఉండాలి. జి+2 అంతస్తుల కంటే ఎక్కువ నిర్మాణాలు చేయకూడదు. ఇలా ఆ జీవోలో చాలా నిబంధనలు ఉన్నాయి. అయితే ఒకప్పుడు హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాలకు ఈ చెరువుల నీరు వెళ్లేది. కానీ కృష్ణా, గోదావరి నీరు అందుబాటులోకి వచ్చాక నీటి ప్రాధాన్యత కాస్త తగ్గింది. అయినప్పటికీ నీటి సరఫరా కొనసాగుతుంది. అలాగే వరద నీటి నిల్వ సామర్థ్యం కూడా ఉంది. ఇప్పటికీ ఈ చెరువులు పచ్చగా, కాలుష్యానికి దూరంగా ఉన్నాయి. మొత్తం 7 మండలాల్లోని 83 గ్రామాల్లో భూముల వినియోగంపై ఆంక్షలు ఉన్నాయి. శంషాబాద్ మండలంలోని 47 గ్రామాలు, మొయినాబాద్‌లోని 20 గ్రామాలు, చెవెళ్లలో ఆరు, శంకరపల్లిలో మూడు,




రాజేంద్రనగర్‌లో మూడు, షాబాద్‌లో రెండు, కొత్తూరులో ఒక గ్రామంపై ఈ జీవో ప్రకారం ఆంక్షలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ భూములు చేతులు మారడం వంటి వాటిని పక్కనబెడితే పర్యావరణ పరంగా ఆ రెండు జలాశయాలు అత్యంత కీలకమైనవిగా చెబుతారు. మూసీ ప్రవాహం వరద నియంత్రణపరంగా, తాగునీటి సరఫరా పరంగా, భూగర్భ జలకాలుష్యం పరంగా అనేక రకాలుగా వీటి పరిరక్షణ అత్యంత ముఖ్యం అనేది పర్యావరణ వేత్తల మాట. కుండపోత వానలు, వరదల నుంచి కాపాడేవి ఇవే. వాటి చుట్టుపక్కల అక్రమ కట్టడాలను ఆపకుండా జీవోనే తీసేస్తే ఎలా? అంటూ ఎంతో మంది పర్యావరణ పరిరక్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మల్లన్నసాగర్ నీరు సరిపోతాయని ముఖ్యమంత్రి వాదిస్తున్నారు. అసలు హైదరాబాద్‌కు ఎంత నీరు కావాలి? రానున్న దశాబ్దాల్లో నీటి లభ్యత ఎలా మారుతుంది? నది నీరు ఎలా వస్తుంది? దానికి ఏర్పాట్లేంటి? ఈ లెక్కల అధ్యయనం లేకుండా కేవలం మల్లన్న సాగర్‌ను చూపించి ఈ రెండు చెరువులను నాశనం చేస్తారా?అంటూ సాగు, తాగు నీటి వనరుల రంగనిపుణులు హెచ్చరించారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పలుమార్లు ఈజీవో 111 ఎత్తివేతపై ఎంతగానో చర్చ సాగింది. అందుకే వైఎస్ఆర్ హయాంలో 2016లో దీనిపై కమిటీ వేశారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా ఈ జీవో ఎత్తేయాలని ప్రయత్నించారు. కానీ కుదరలేదు. అయితే పూర్తిగా జీవో ఎత్తేయకుండా మధ్యేమార్గంగా ఒక పరిష్కారం కనిపెట్టే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. మొత్తం నిర్మాణాలు అనుమతించకుండా గ్రీన్ జోన్ తరహా ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఈ జీవో పరిధిలో దాదాపు 538 చదరపు కిలోమీటర్ల భూమి ఉంది. ఇది హైదరాబాద్ నగర విస్తీర్ణం కంటే కాస్త తక్కువ. ఈ జీవో తీసేస్తే దాదాపు లక్షా 32వేల ఎకరాల భూమి అందుబాటులోకి వస్తుందని ఒక అంచనా. అంటే తెలుగుదేశం ప్రభుత్వం అమరావతి కోసం సేకరించిన భూమి కంటే ఇది నాలుగు రెట్లు ఎక్కువ. ఈ భూమిలో ప్రభుత్వానికి చెందినదే 18వేల ఎకరాలకుపైగా ఉంది. దీంతో హైదరాబాద్ విస్తరణ అవకాశం బాగా పెరుగుతుంది. దీన్ని జీవో సడలింపు వెనుక ఉన్న మరో కారణంగా చెబుతున్నారు. ఈ జీవో ఉన్నప్పటికీ వాస్తవానికి ఆ ప్రాంతంలో చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. అనేక రాజకీయ వివాదాలూ వచ్చాయి. అటు గ్రామస్తులు, వ్యాపారుల పోరాటం జాతీయ హరిత ట్రిబ్యునల్ వరకు వెళ్లింది. ఈ జీవోను సమీక్షించడానికి ఎన్జీటీ మూడేళ్ల కింద నిర్ణయం తీసుకుంది. జీవో విడుదల చేయడమే అశాస్త్రీయంగా జరిగిందని మరోవైపు స్థానికులు వాదిస్తున్నారు. చెరువులతో సంబంధం లేని దూరంగా ఉన్న ప్రాంతాలనూ జీవోలో కలిపారని, సరైన సర్వే జరగలేదనీ వారు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌తో సమానమైన పట్టణీకరణ తమ ప్రాంతంలో లేదని గ్రామస్తులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.అయితే ఎలాంటి పరిమితులులేకుండా జీవోను ఎత్తేస్తే ఈ రెండు చెరువులూ మరోహుస్సేన్‌సాగర్‌లా తయారవుతాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఈ జీవో వల్ల వ్యవసాయానికి సమస్యలేదు.కేవలం భూవ్యాపారం కోసమే ఈ జీవోను తొలిగిస్తున్నారని ప్రభుత్వపెద్దలు వాదిస్తున్నారు. ఇదికోర్టు కేసులతో ముడిపడిన అంశం.అంత తేలికగా తెగదు. ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. 111ఎత్తేయడంపై సుప్రీంకోర్టు 2001లో ఇచ్చిన తీర్పును అతిక్రమించడమేనని రాజేంద్రసింగ్ చెబుతున్నారు. హించ్ లాల్ వర్సెస్ కమలాదేవి కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సయిద్ షా ఖాద్రీ, జస్టిస్ ఎస్ఎస్ ఫుఖాన్‌ల బెంచ్ 2001లో హిమాయత్‌సాగర్,గండిపేటల క్యాచ్‌మెంట్ ఏరియాను పరిరక్షిస్తూ తీర్పునిచ్చారని ఆయన గుర్తు చేస్తున్నారు. కాళేశ్వరం నుంచి లిఫ్ట్ చేయడం ద్వారా రానున్న వందేళ్ల వరకు కూడా ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదని,అందుకోసం భారీగా ఖర్చుచేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. వర్షాలతో సహజ ప్రవాహం,గ్రావిటీ ద్వారా వచ్చేనీటిని వదులుకొని భారీఖర్చుతో నీటిని ఎత్తిపోయడం అర్థరహితమని నిపుణులు సైతం వెల్లడిస్తున్నారు. సహజ వనరుల పరిరక్షణ రాష్ట్రప్రభుత్వాల రాజ్యాంగ బాధ్యత అని, తెలంగాణ ప్రభుత్వం ఈ బాధ్యత నుంచి తప్పించుకుంటోంది. రాష్ట్ర సర్కార్ నిర్ణయంపై తాము సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని పలువురు ఇప్పటికే బహిర్గతంగా ప్రకటిస్తున్నారు. 111ను రద్దు చేయడంపై కాంగ్రెస్ సైతం తీవ్రంగా మండిపడుతున్నది. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 186, మృతి జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,49,92,648

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్10: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 186కేసులు నమోదయ్యాయి. మృతి నమోదుకాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితులసంఖ్య 4,49,92,648కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,259 మంది కోలుకోగా 2501మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,888 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు1.18శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,69,489కి చేరగా,80,20,783 మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 69,06,677కి చేరింది. అందులో 68,33,418 మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,512కిచేరింది. అందులో 40,48,084 మంది కోలుకు న్నారు. 40,356మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 36,10,537కి చేరింది. అందులో 35,72,434మంది కోలుకున్నారు. 38,080 మంది మరణించారు.

## బిజెపి అసహనానికి ఇదే నిదర్శనం: చిదంబరం



న్యూఢిల్లీ, జూన్ 10: ఒడిశా రైలు ప్రమాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్రమోడీకి ఇటీవల లేఖ రాశారు. దీన్ని కర్ణాటకకు చెందిన నలుగురు బిజెపి ఎంపీలు తీవ్రంగా విమర్శించారు. బిజెపి ఎంపిల విమర్శలపై తాజాగా కాంగ్రెస్ సీనియన్ నేత చిదంబరం తీవ్రంగా స్పందించారు. బిజెపి ఎలాంటి విమర్శలను సహించలేదని చెప్పడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఖర్గే రాసిన లేఖకు ప్రతిస్పందనగా బిజెపి ఎంపీలు విడుదల చేసిన లేఖలో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు. సిబిఐ ఉన్నది నేరాలపై విచారణ జరపడానికని ప్రధానికి రాసిన లేఖలో ఖర్గే అన్నారు. రైలు ప్రమాద ఘటనలపై దర్యాప్తు చేయడం సిబిఐ పని కాదన్నారు. సాంకేతిక, వ్యవస్థాగత, రాజకీయ వైఫల్యాలను సిబిఐ తేల్చలేదన్నారు. అలాగే రైల్వే భద్రతకు అనేక చర్యలు తీసుకుంటున్నామంటూ ఇప్పటి వరకు చెబుతూ వచ్చిన ప్రభుత్వ డొల్లతనం తేటతెల్లమైందని విమర్శించారు. దీనిపై బిజెపి ఎంపీలు తేజస్వీ సూర్య, పిసి మోహన్, మునిస్వామి, సదానంద గౌడ ఘాటుగా స్పందించారు. వాట్సప్ యూనివర్సిటీ నుంచి వచ్చిన సమాచారంతో ప్రధానికి లేఖ రాయడం ఖర్గే స్థాయి నేతకు తగదని విమర్శించారు. బిజెపి ఎంపీల విమర్శలపై చిదంబరం స్పందిస్తూ, ఇది బిజెపి అసహనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాజ్య సభలో ప్రతిపక్ష నేతగా ప్రధానికి లేఖ రాసే హక్కు ఖర్గేకు ఉందన్నారు. ప్రజా స్వామ్యంలో అలాంటి లేఖలకు ప్రధాని స్వయంగా స్పందిస్తారని ప్రజలు ఆశిస్తారని అన్నారు. కానీ మన ప్రజాస్వామ్యంలో మాత్రం ఇలాంటి లేఖలకు బదులివ్వడం తగదని ప్రధాని భావిస్తారని విమర్శించారు. పైగా దీన్ని బిజెపి ఎంపీలు తమ భుజాలపై వేసుకొని స్పందించడం ఏ మాత్రం సరికాదని అన్నారు.

# ఎన్‌సిపికి ఇద్దరు వర్కింగ్‌ప్రెసిడెంట్ల నియామకం

**● కుమార్తె సుప్రియాసూలే, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌కు కొత్తబాధ్యతలు ● అజిత్‌ను పక్కనపెట్టిన పవార్**



న్యూఢిల్లీ, జూన్ 10: ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ పార్టీ కార్యవర్గాన్ని ప్రక్షాళనచేసారు. పార్టీ 25వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈమార్పులు చేర్పులను అంగీకారం తెలిపారు. పిఎం సంగ్మాతో కలిసి 1999లో పవార్ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి మహారాష్ట్రలో అప్రతిహతంగా కొనసాగుతున్న ఎన్‌సిపికి ఇటీవల తన మేనల్లుడు అజిత్‌పవార్‌తో కొంతమేర చిక్కులు వచ్చాయి. తదనంతరం ఆయన మళ్లీ ఎన్‌సిపితోనే రావడం ఎంవిఎ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగా కూడా పనిచేయడం వంటి సంఘటనలుజరిగాయి. అయితే పార్టీ ప్రక్షాళనలో ఇపుడు శరద్‌పవార్ తన సోదరుడు అజిత్‌ను పక్కన పెట్టారు. ఆయన స్థానంలో పవార్ కుమార్తె సుప్రియా సూలే, గతంలో కేంద్ర మంత్రిగాపనిచేసిన ప్రఫుల్‌పటేల్ లను వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా నియమించారు. అంతేకాకుండా పటేల్‌కు మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, గోవా రాష్ట్రాల బాధ్యతలను అప్పగించారు. అలాగేతన కుమార్తె సుప్రియాసూలేకు మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, మహిళలు, యువత, లోక్‌సభ సమన్వయ బాధ్యతలను అప్పగించారు. వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా ఆమె ఈ బాధ్యతలునిర్వహిస్తారని పవార్ మీడియాకు తెలిపారు. వీరితోపాటే పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ తత్కారేకు ఒడిశా, పశ్చిమబెంగాల్, రైతులు, మైనార్టీ విభాగం బాధ్యతలు అప్పగించారు. పార్టీపరంగా అజిత్‌పవార్ సమక్షంలోనే శరద్‌పవార్ ఈప్రకటన చేసారు. మహారాష్ట్రలోని బారామతినుంచి సుప్రియాసూలే ఎంపిగా కొనసాగుతున్నారు. తనకు అప్పగించిన బాధ్యతపట్ల ఆమె సంతోషం వ్యక్తంచేస్తూ పార్టీకి మరింత అంకితభావంతోపనిచేస్తానన్నారు. ఎన్‌సిపి వార్షికోత్సవం సందర్భంగా తనతోపాటు ప్రఫుల్‌పటేల్ ఇద్దరూ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎన్నికయ్యామని, పార్టీకి ఎంతో రుణపడి ఉంటామన్నారు. ఎంతోనమ్మకంతో తనపై ఉంచి బాధ్యతలను శక్తివంచనలేకుండా నిర్వర్తిస్తానని చెప్పారు. ఎన్‌సిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులనుంచి కూడా తనకు గతంలో మంచి మద్దతు లభించిందని, భవిష్యత్తులోకూడా కొనసాగుతుందని ఆకాంక్షించారు. అలాగే పవార్ జాతీయ అధ్యక్షుడిగా చేసిన రాజీనామాను వెనక్కితీసుకున్నారు. ఆయన నిర్ణయంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో నిరసనలు ఆందోళనలు వ్యక్తంచేసారు. పవార్ ఆఫర్‌ను తిరస్కరించిన పార్టీ కమిటీ ఆయనే అధ్యక్షుడుగా కొనసాగాలని తీర్మానించింది. మీరు చూపించిన అభిమానంకాదనలేకనని, మీపై ఉన్న గౌరవంతోనే రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు పవార్ తెలిపారు. శరద్‌పవార్ మేనల్లుడు అజిత్‌పవార్‌కు ఈ కార్యవర్గంలో ఎలాంటి బాధ్యతలను అప్పగించలేదు. అయితే అజిత్ ఎంతమాత్రం నిరాశపడలేదని, మహారాష్ట్రకోసం పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. అంతేకాకుండా పటేల్, సుప్రియాసూలేలకు అభినందనలు తెలిపారు. అంతకుముందు అజిత్‌పవార్ ఎన్‌సిపినుంచి బయటకు వచ్చి బిజెపితో చేతులు కలుపుతారన్న వార్తలు గుప్పుమన్నాయి. అయితే ఆ తర్వాత అజిత్ స్వయంగా తాను కాషాయదళంలో చేరడంలేదని స్పష్టతనివ్వడంతో ఆ పుకార్లుకు తెరపడింది.

## డికె శివకుమార్ పాదయాత్ర కేసు రద్దు



బెంగళూరు, జూన్ 10: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మీద నమోదైన కేసుల నుంచి ఆయన ఒక్కొక్క కేసు నుంచి విముక్తి పొందుతున్నారు. కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్‌పై నమోదు అయిన ఒక కేసును కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. అయితే మరో రెండు కేసుల్లో స్టే విధించింది. ప్రస్తుతానికి డికె శివకుమార్ హైకోర్టు ఆదేశంతో ఊపిరిపీల్చుకున్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే డికె కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుంది. తమిళనాడు సరిహద్దులో మేకే దాటు డ్యామ్ నిర్మాణ ప్రాజెక్టును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో డికె శివకుమార్‌చేపట్టిన పాదయాత్రతో కరోనా నిబంధనలను ఉల్లంఘించి అంటువ్యాధులు వ్యాపింప చేసినందుకుగాను ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మీద బెంగళూరులోని ఉప్పరపేట పోలీస్ స్టేషన్‌లో గతంలో కేసు నమోదైంది. ఆ కేసును కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు జస్టిస్ ఎం.నాగప్రసన్న ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై దాఖలైన ఫిర్యాదును రద్దుచేయాలని డికె శివకుమార్ హైకోర్టును అభ్యర్థించారు. ఈ క్రమంలో డికె శివకుమార్ మీద దాఖలు చేసిన పిటిషన్‌ను ఆమోదించింది. అదే సమయంలో కొవిడ్ నిబంధ నలను ఉల్లంఘించారనే ఆరోపణలపై ప్రకృతి విపత్తు నిర్వహణ చట్టం కింద కనకపుర టౌన్ పోలీస్ స్టేషన్‌లో, బెంగళూరు లోని హలసూరు పోలీస్ స్టేషన్ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల విచారణ వాయిదా వేసిన కోర్టు ఆ రెండు కేసుల్లో స్టే విధించింది. తదుపరి చట్టపరమైన చర్యలను కోర్టు వాయిదా వేసింది. మరోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు మండ్యలో ప్రజాధ్వని యాత్ర సందర్భంగా కార్యకర్తలపై రూ.500 నోట్లు విసిరిన కేసుకు సంబంధించి మండ్య రూరల్ పోలీస్ స్టేషన్‌లో దాఖలు చేసిన పిటీషన్ కేసును ఉపసంహరించుకున్నారు. కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టుకు పోలీసులు బి రిపోర్టు సమర్పించడంతో డికె శివకుమార్ మీద నమోదు చేసిన కేసు ఉపసంహరించుకున్నారు.

మేకేదాటు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2022 జనవరి 9 నుంచి 10 రోజుల పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. నడక సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా, అంటువ్యాధి వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలపై కర్ణాటక అంటు వ్యాధుల నివారణ చట్టంకింద డికె శివకుమార్ మీద కేసు నమోదుచేయబడింది.



## ఒకే రన్‌వేపైకి రెండు విమానాలు..

టోక్యో, జూన్ 10: జపాన్ రాజధాని టోక్యోలోని ఓ ప్రధాన విమానాశ్రయంలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. రన్‌వేపై రెండు కమర్షియల్ విమానాలు ప్రమాదవశాత్తూ ఒకదాన్నొకటి తాకాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని అధికారులు వెల్లడించారు. టోక్యోలోని హనేడా ఎయిర్‌పోర్టులో స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బ్యాంకాక్ బయల్దేరిన థాయ్ ఎయిర్‌వేస్ ఇంటర్నేషనల్ విమానం, తైపీకి బయల్దేరిన ఇవా ఎయిర్‌వేస్ విమానం రన్‌వేపై ఒకేసారి వచ్చి ఒకదాన్నొకటి తాకాయి. దీంతో పైలట్లు వెంటనే అప్రమత్తమై విమానాలను నిలిపి వేశారు. ఒకే రన్‌వేపై రెండు విమానాలు నిలిపిన దృశ్యాలు సామాజిక మాధ్యమా ల్లో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలుకాలేదు. అయితే ఈ విమానం వింగ్‌లెట్ స్వల్పంగా దెబ్బతింది. ఆ వింగ్ బాగాలు రన్‌వైపై పడ్డాయి. కాగా ఈ ప్రమాదానికి గలకారణాలు తెలియరాలేదు. రెండు విమానాలను ఒకేసారి రన్‌వైపైకిఎలా అనుమతించాలన్న దానిపై స్పష్టతలేదు. దీనిపై ఎయిర్‌లైన్ సంస్థలు గానీ, ఎయిర్‌పోర్టు అధికారులు గానీ స్పందించలేదు. ఈ విమానాశ్రయంలో నాలుగురన్‌వేలు ఉన్నాయి. ప్రస్తుతానికి ఘటనజరిగిన రన్‌వేను తాత్కాలి కంగామూసివేశారు. దీంతో కొన్ని విమానాల రాకపోకలు ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.

## జులై 1 నుంచి అంత్యోదయ కార్డుదారులకు ఉచితంగా పది కిలోల బియ్యం

**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య**

మైసూరు, జూన్ 10: అన్న భాగ్య పథకం కింద అంత్యోదయ కార్డుదారులకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఉచితంగా 10 కిలో బియ్యం సరఫరా చేయనున్నట్లు కర్ణాటక ముఖ్య మంత్రి సిద్దరామయ్య శనివారం తెలిపారు. ఈ పథకాన్ని మైసూరు జిల్లాలో వచ్చే నెల 1 నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. అదేరోజు.. 'గృహజ్యోతి' పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటును కలబురగిలో ప్రారంభిస్తామన్నారు. ఇక్కడికి సమీపంలోని సుత్తూరు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి సిద్దరామయ్య మీడియాతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక సిద్దరామయ్య ఈ జిల్లాలో తొలిసారిగా పర్యటిస్తున్నారు. కాగా, గృహలక్ష్మి పథకం కింద ఈ నెల 15 నుంచి మహిళలకు నెలవారి ప్రోత్సాహం కింద రూ. 2000 ఇవ్వనున్నట్లు ఇందుకోసం నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ పథకం ఈ యేడాది ఆగస్టు 15 నుంచి బెలగావిలో లాంచనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య వివరించారు. ఎన్నికల్లో తాము ఏమైతే వాగ్దానాలు చేసామో వాటికికార్యరూపం ఇవ్వడం మొదలు పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన అయిదు హామీల్లో మొదటిది. శక్తి పథకం కింద రాష్ట్ర రవాణా బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నుంచి అందుబాటులోకి రానున్నదని అన్నారు. ఆదివారం ఉదయం 11-00 గంటలకు విధానసౌధ వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీసిఎం డి.కె.శివకుమార్, రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి పాల్గొంటారు. అలాగే మధ్యాహ్నం ఒంటిగంటకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు.

మరో హామీ యువ నిధికి సంబంధించి ముఖ్యమంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ.. 2022-23 విద్యా సంవత్సరంలో పట్టభద్రులై ఉండి గత ఆరు నెలలుగా నిరుద్యోగులుగా ఉన్న వారు ఈ నిరుద్యోగ భృతి ప్రయోజనానికి అర్హులు అని అన్నారు. అయితే నిరుద్యోగులు తమకు ప్రభుత్వ లేదా ప్రయివేటు రంగాల్లో ఉద్యోగం లభించిన తర్వాత వారికి లభిస్తున్న నిరుద్యోగ భృతిని నిలిపివేస్తారు. ఆ మేరకు నిరుద్యోగ యువకుల నుంచి నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ముందే డిక్లరేషన్లు తీసుకుంటామని, తద్వారా ఈ పథకం దుర్వినియోగం కాకుండా అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. రుతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాకాలానికి ముందుగా కురిసే వానలు పడకపోవడంతో రాష్ట్రంలో తాగునీటి తాజా పరిస్థితిని సమీక్షించేందుకు సోమవారం బెంగళూరులో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య అన్నారు. జిల్లాల్లో నీటి సమస్యపై జిల్లాల డిప్యూటీ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తానని అన్నారు.

ప్రభుత్వ స్థలాల మంజూరు అంశాన్ని రెవెన్యూ మంత్రి కృష్ణబైరెగౌడ చేపడతారని సిఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో మైసూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి హెచ్‌సి మహదేవప్ప, చామరాజనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కె.వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే యతీంద్ర, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## సెలవులో ఉన్న టీచర్లకు రిటైర్మెంట్!

### ఉత్తరాఖండ్ కీలక నిర్ణయం

డెహ్రాడూన్, జూన్ 10: ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విధులకు హాజరుకాకుండా సుదీర్ఘకాలం సెలవులో ఉన్న టీచర్లతో పదవీ విరమణ చేయించనుంది. వారి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ధన్ సింగ్ రావత్ ఇటీవల ప్రకటించారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలలు అంతకంటే ఎక్కువ కాలం నుంచి స్కూళ్లకు రాకుండా విధుల నుంచి తప్పించుకుంటున్న ఉపాధ్యాయుల జాబితాను తయారుచేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఇలాంటి వారు దాదాపు150 మంది ఉన్నారని, వారందరితో పదవీ విరమణ చేయించాలని సర్కారు నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. జాబితా పూర్తయిన తర్వాత వారికి రిటైర్మెంట్ ఇచ్చి కొత్త నియామకాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కొండల ప్రాంతంలో ఉన్న జిల్లాల్లో నియామకాలు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో చాలా మంది విధులకు రావట్లేదు. రాకపోకలు ఇబ్బందిగా ఉన్నాయని చెబుతూ చాలా మంది దీర్ఘకాల సెలవులను తీసుకుంటున్నట్లు విద్యాశాఖ అధికారిక వర్గాలు తెలిపాయి. కొందరైతే జీతం లేని సెలవుల ఆప్షన్ కింద సంవత్సరాల తరబడి విధులకు గైర్హాజరవుతున్నట్లు తేలింది. అయితే ఇలా సుదీర్ఘకాలం సెలవుల్ల ఉన్న వారికి స్వచ్ఛంద పదవీ విరమణ సదుపాయం ఉన్నప్పటికీ, చాలా మంది రిటైర్మెంట్ తీసుకోకుండానే సెలవులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో ఈ తప్పనిసరి రిటైర్మెంట్ నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

## 35కుపైగా యుద్ధ విమానాలతో విన్యాసాలు.. సత్తాచాటిన నౌకాదళం!

న్యూఢిల్లీ, జూన్ 10: భారత నౌక దళం తన సత్తాను మరోసారి చాటుకుంది. రెండు యుద్ధవిమాన వాహక నౌకలతోపాటు జలంతర్గాములు, ఇతర యుద్ధనౌకల కార్యకలాపాలను ఏకకాలంలో సమన్వయం చేస్తూ ట్విన్ క్యారియర్ సిబిజి ఆపరేషన్స్'ను విజయవంతంగా నిర్వహించింది. అంటే రెండు వాహక నౌకలతో కూడిన యుద్ధ బృందంతో ఏకీకృత కార్యకలాపాలు నిర్వహించడం. అరేబియా సముద్రంలో ఈ మేరకు విన్యాసాలు చేపట్టింది. దీనికి సంబంధించిన ఫొటోలను భారత నౌకాదళం ట్విట్టర్ వేదికగా పంచుకుంది. 'భారత నౌకాదళం అరేబియా సముద్రంలో 35కుపైగా యుద్ధ విమానాలతో ట్విన్ క్యారియర్ సిబిజి ఆపరేషన్'లు చేపట్టింది. ఈ కార్యకలాపాలు దేశ ప్రయోజనాలను పరిరక్షించడంలో నౌకాదళ నిబద్ధతను చాటి చెబుతూనే, సముద్ర జలాల్లో వైమానిక సేవల దీటైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. రెండు వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లతోపాటు ఇతర యుద్ధనౌకలు, జలాంతర్గాములు ఇందులో భాగమయ్యాయి. వీటి కార్యకలపాల మధ్య ఏకీకరణ, సముద్ర ఆధారిత వైమానిక శక్తికి, సముద్ర జలాల్లో భారత్ సామర్థ్యానికి బలమైన నిదర్శనం' అని నౌకాదళం పేర్కొంది.

# ఆసియా క్రీడలు బహిష్కరిస్తాం

### కేంద్ర మంత్రికి రెజ్లర్ల అల్టిమేటమ్

### బ్రిజ్‌భూషణ్‌ను తొలగించాలని డిమాండ్

### లైంగిక వేధింపులు నిజమే..రిఫరీ జగ్‌బీర్




న్యూఢిల్లీ, జూన్ 10: రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోకపోతే తాము ఈ ఏడాదిజరిగే ఆసియా క్రీడలను బాయ్‌కాట్ చేస్తామని నిరసన చేస్తున్న రెజ్లర్లు కేంద్రానికి అల్టిమేటమ్ ఇచ్చారు. రెండునెలలుగా తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నామని, అన్నివర్గాల మద్దతు ఉన్నప్పటికీ కేంద్రం మాత్రం మద్దతు ఇవ్వడంలేదని వారు నిరసన తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 15వరకూ కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ సమయం ఇచ్చారని, తర్వాత భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. రోజు రోజుకూ మానసికంగా ఎంత బాధపడుతున్నామో ప్రభుత్వానికి అర్థం కావడంలేదన్నారు. హర్యానాలోని సోనిపట్‌లో రైతులు నిర్వహించిన ఖాప్ పంచాయత్‌లో రెజ్లర్లు పాల్గొన్నారు. స్టార్ రెజ్లర్లు భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్ వినేశ్ పొగాట్‌లు ఈ పంచాయత్‌కు హాజరయ్యారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలకు సంబంధించిన విషయాలను ఖాప్‌పంచాయత్‌లో రైతులతో పంచుకున్నారు. తాను భజరంగ్, వినేశ్ ముగ్గురం ఒక్కటిగానే ఉన్నట్లు సాక్షిమాలిక్‌చెప్పారు. ఎప్పటికీ ఇలాగే ఉంటామని ఆమె తెలిపారు. క్రీడలమంత్రితో ఐదు గంటలపాటు సమావేశం అయిన రెజ్లర్లు తమ డిమాండ్లను చెప్పారు. రెజ్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన కేంద్ర మంత్రి 15లోగా బ్రిజ్‌భూషణ్‌పై విచారణపూర్తిచేస్తామని చెప్పారు. అయితే లిఃతపూర్వక హామీలో ఆయన అరెస్టును మాత్రం స్పష్టంచేయలేదు. ఈ ఆరోపణలపై ఏర్పాటయిన ప్రత్యేక కమిటీ 180మందికిపైగా విచారణజరిపింది. మహిళా రెజ్లర్ సంగీతాఫొగాట్‌ను తీసుకెళ్లి బ్రిజ్‌భూషణ్ ఇంటివద్ద ఏవిధంగా వేధించాడన్న అంశంపై విచారించారు. పోలీసులు సీన్ రిక్రియేషన్‌కోసం వెళితే రెజ్లర్లు రాజీకోసం వెళ్లారన్న వార్తలపై వీరంతా అసహనం వ్యక్తంచేసారు. బ్రిజ్‌భూషణ్ అధికార బలానికి నిదర్శనమని సాక్షిమాలిక్ అన్నారు. పోలీసులు తమపై విరుచుకుపడే బదులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టుచేస్తే న్యాయం జరుగుతుందన్న ఆశ ఉంటుందని వినేశ్‌ఫొగాట్ పేర్కొన్నది.

**నేడు బ్రిజ్‌భూషణ్ భారీ ర్యాలీ:** ఇదిలా ఉంటే రెజ్లింగ్‌సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో భారీ ర్యాలీని నిర్వహించనున్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం విజయవంతమైన తొమ్మిదేళ్లపాలన సందర్భంగా ఆయన ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు, బిజెపి కార్యవర్గ నాయకులు, బ్లాక్‌చీఫ్‌లు, మున్సిపాలిటీలు,కౌన్సిలర్లు, జిల్లాపంచాయత్ సభ్యులు జిల్లా పంచాయత్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ఈర్యాలీలో పాల్గొని విజయవంతంచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు అయోధ్యలో జనచేతనా మహార్యాలీ నిర్వహించ తలపెట్టినా పోలీసులు అనుమతించలేదు. 11వ తేదీ ర్యాలీకి మధ్యప్రదేశ్ ఉన్నత విద్యాశాఖమంత్రి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా వస్తారని బ్రిజ్‌భూషణ్‌ప్రకటించారు.

**బ్రిజ్‌భూషణ్ అసభ్యప్రవర్తన నిజమే:** రెజ్లర్లపట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందని అంతర్జాతీయ రిఫరీ జగ్‌బీర్ స్పష్టంచేసాడు. రెజ్లర్లపట్ల బ్రిజ్‌భూషణ్ ఎలా వ్యవహరించేవాడో తాను స్వయంగా చూసానని చెప్పాడు. అయితే మైనర్ రెజ్లర్ తండ్రి యూటర్న్‌పై తానేమీ స్పందించనని చెపుతూ మహిళా రెజ్లర్లపట్ల అనుచితంగాను, అసభ్యంగాను ప్రవర్తించేవారని జగ్‌బీర్ వెల్లడించారు. ఈనేపథ్యంలో పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై లోతుగా దర్యాప్తును చేపట్టారు.

## గంజాయితో వస్తున్న డ్రోన్‌ను పంజాబ్ సరిహద్దుల్లో కూల్చివేత



అమృత్‌సర్, జూన్ 10: పాకిస్థాన్‌వైపునుంచి డ్రగ్స్‌తో వస్తున్న డ్రోన్‌ను పంజాబ్ సరిహద్దుల్లో భద్రతాదళాలు కూల్చివేసాయి. సరిహద్దుల్లో పహారాకాస్తున్న బిఎస్ఎఫ్ బృందాలు డ్రోన్ రాకను గుర్తించారు. అమృత్‌సర్ గ్రామంలోని రాయ్ గ్రామంవద్ద ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో డ్రోన్ వస్తున్నట్లు సంకేతాలు రావడంతో బిఎస్ఎఫ్ దళాలు వెంటనే అప్రమత్తం అయ్యాయి. అంతకుముందే రాయ్‌గ్రామంలో ముందురోజు తెల్లవారుఝామున మరొక డ్రోన్ డ్రగ్స్‌తో రావడాన్ని గుర్తించిన సిబ్బంది కూల్చివేసి మొత్తం మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్‌ఫ్రాంటియర్ పిఆర్ఒ ఈ ఘటనపై ఒక ప్రకటన విడుదలచేసారు. మొత్తం ఈప్యాకెట్ బరువు 5.5 కిలోలుగా ఉందని, పాకిస్తాన్ వైపునుంచి ఒక డ్రోన్ వస్తు న్నట్లు గుర్తించి దళాలు ముందుగానే అప్రమత్తం అయ్యాయన్నారు. డ్రోన్‌శబ్దాన్ని పసిగట్టి కూల్చివేసినట్లు తెలిపారు. పసుపురంగు టేప్‌ను చుట్టిన ఒక ప్యాకెట్‌ను దళాలు స్వాధీనం చేసుకున్నాయి. రాయ్‌గ్రామం సరిహద్దుల్లో వ్యవసాయ పొలాల్లో డ్రోన్ పడినట్లు గుర్తించారు. ఒక పెద్ద ప్యాకెట్‌ను విప్పితే 5.5కిలోల గంజాయిని గుర్తించామన్నారు. గడచిన రెండురోజుల్లోను పాకిస్థాన్‌నుంచి నిరం తరం డ్రోన్లసాయంతో మత్తు పదార్థాలను పంపిస్తున్నట్లు గుర్తించినట్లు బిఎస్ఎఫ్ ఫ్రాంటియర్ విభాగం పిఆర్ఒ తెలిపారు. స్థానిక పోలీసులతో కలిసి బిఎస్ఎఫ్ గాలింపుజరిపింది. ముందు రోజుజరిపిన ఈ గాలింపుచర్యల్లో అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలోనే రీర్ కక్కర్‌గ్రామం వద్ద 5.26కెజిల గంజాయిని స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు.

## మీడియా ప్రతినిధికి కేంద్రమంత్రి స్మృతి ఇరాని బెదరింపులు



న్యూఢిల్లీ, జూన్ 10: కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఒక విలేఖరిపై మండిపడుతున్న విడియో ఇపుడు సామాజిక మాధ్యమాల్లో హాల్‌చల్‌చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో ఈ విడియోన ్షేర్‌చేసి స్మృతి ఇరానిపై విమర్శలు గుప్పించింది. మీడియాపై స్మృతి ఇరానీ బెదిరింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది. స్మృతి ఇరానీ ఉత్తరప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన అమేథిలో పర్యటిస్తోంది. ఆమెను మీడియా చుట్టుముట్టిప్రశ్నలు అడిగారు. అదే సమయంలో ఓ విలేకరిపై ఆమె మండిపడ్డారు. తన నియోజకవర్గ ప్రజలను అవమానిస్తున్నావంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్‌లో చక్కర్లు కొడుతోంది. తన నియోజకవర్గప్రజలను అవమానిస్తే తాను ఊరుకోని ఆమె అన్నారు. దీనికి విలేకరి బదులిస్తూ నేను ఎవరినీ కించపరచట్లేదు. మీచర్యల గురించి ప్రశ్నిస్తున్నాను అంతే. మీరు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా లేరని అన్నాడు. దీనికి ఆగ్రహించిన స్మృతి మరోసారి నా నియోజకవర్గ ప్రజలను అవమానిస్తే చూస్తూ ఉండనని, మీకు ప్రజలను కించపరిచే హక్కులేదని, మీరు పెద్ద రిపోర్టర్ కావొచ్చు. కానీ ఇంకోసారి ఇలాచేస్తే మీపై అధికారికి కాల్‌చేయాల్సి ఉంటుంది. వాళ్లే అన్నీచూసుకుంటారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ విడియోను షేర్‌చేసిన కాంగ్రెస్ సమాధానం చెప్పలేకి విలేకరులను బెదిరిస్తున్నారని విమర్శించింది. వారి ఉద్యోగాలను ఊడగొట్టాలని చూస్తున్నారని ఎద్దేవా చేసింది.

## ప్రపంచదేశాల్లో 69.01 కోట్లకు పెరిగిన కేసులు

### 68.90 లక్షలకు చేరుకున్న మరణాలు



జెనీవా, జూన్ 10: ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు పెరుగుతున్నారు. మరోపక్క రికవరీలు కూడా ఆశాజనకంగా ఉంటున్నాయి. కొత్తకేసులతోపోలిస్తే రికవరీలు శరవేగంగాపెరుగుతుండటం కొంత ఉపశమనం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 69.01 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.90 లక్షలమంది చనిపోయారు. మరో 37,637 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతంఅవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి వైరస్‌సోకి 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5638 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6014 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.16 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కేసులురాగా 15.47 లక్షలమందిచనిపోయారు. మరో 15,234 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.87కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56లక్షలమందిచనిపోయారు. మరో 10,104 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,30,802 మందిపరిస్థితి ఆందోళనకరంగామారింది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,80,562మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,511 మందిచనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,38,314 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## ఎంపి పదవికి బోరిస్‌జాన్సన్ రాజీనామా



లండన్, జూన్ 10: బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ ఎంపిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానిగా ఉన్న కాలంలో పార్టీగేట్ కుంభకోణాలతోపాటు కేబినెట్ మంత్రులతో ఏర్పడిన అభిప్రాయబేధాలతో ప్రధాని పదవికి రాజీనామాచేసి ఎన్నికలకు వెళ్లిన తర్వాత ఎంపిగా వచ్చిన బోరిస్ తనపై వచ్చిన ఆరోపణలకు గాను బ్రిటన్‌పార్లమెంటును తప్పుదారిపట్టించారన్న విమర్శలతో యుకె పార్లమెంట్ హక్కుల కమిటీ ఆయనకు నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులను ప్రస్తావిస్తూ బోరిస్ తనపై కొద్దిమందిచేసిన కుట్రలవల్లనే హక్కుల కమిటీ పక్షపాతంతో కూడిన నిర్ణయానికి వచ్చిందని, సాక్ష్యాధారాలను పరిశీలించకుండానే ఏకపక్షంగా నిర్ణయాన్ని ప్రకటించడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ ఎంపి పదవికి రాజీనామాచేసారు. విచారణకమిటీ బోరిస్‌పై అభియోగాలను విచారించి ధృవీకరిస్తే పదిరోజులపాటు ఆయన్ను సస్పెండ్‌చేసే అవకాశం ఉంది. తనపై వచ్చిన విమర్శలన్నింటినీ కొట్టి పారేసిన బోరిస్ నైతికంగా తన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకుంటూ ఎంపి పదవికి రాజీనామాచేసారు. కాగా గ్రేటర్ లండన్‌లోని ఉక్స్‌బ్రిడ్స్ అండ్ సౌత్ రూయిస్లిప్ నుంచి 2015నుంచి ఎన్నికవుతూ వచ్చారు. 2019లో జరిగిన ఎన్నికల్లోకూడా ఏడువేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో గెలిచిన బోరిస్ అనతికాలంలోనే పార్టీనుంచి, కేబినెట్‌నుంచి ఇతర విపక్షం అయిన లేబర్‌పార్టీనుంచి విమర్శలు ఎదుర్కొంటూ వచ్చారు. వీటన్నింటినీ అధిగమించడంతోపాటుబ్రెగ్జిట్ సాధనకు కీలకంగాచేసిన కృషి ఆయనకు ప్రధానిగా మంచి పేరుతెచ్చింది. ఏడాదికంటే తక్కువ కాలంలోనే ప్రధాని గా పనిచేసిన బోరిస్ జాన్సన్ ఇపుడు ఎంపి పదవికికూడా రాజీనామాచేసి తన గౌరవాన్ని నిలబెట్టుకున్నారు. కొవిడ్‌నిబంధనలను ఉల్లంఘించి లాక్‌డౌన్ కాలంలో డౌనింగ్‌స్ట్రీట్ నివాసంలో భారీ ఎత్తున విందులు వినోదాలు ఏర్పాటు చేసారన్న విమర్శలు ఆయనకు ప్రతికూలంగా మారాయి.




తెలంగాణ రన్ సందర్భంగా నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో సోమవారం ట్రాఫిక్ ఆంక్షలకు సంబంధించి పోలీసు శాఖ విడుదల చేసిన ఫొటో

# రేపు నెక్లెస్‌రోడ్‌లో తెలంగాణ రన్

- 2కె, 5కె రన్ కోసం ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో సచివాలయం సమీపం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి లేక్ పోలీసు స్టేషన్, తెలుగుతల్లి విగ్రహం మీదుగా తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు సాగనున్న తెలంగాణ రన్ (2కె, 5కె రన్)కోసం నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఉదయం ఆరు లేదా ఏడు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి.

వాహనాల మళ్లింపు వివరాలు

1) ఖైరతాబాద్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి వైపు వచ్చే వాహనాలను అనుమతించరు.

2) సోమాజిగూడ, పంజాగుట్ట నుంచి ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి వైపు వచ్చే వాహనాలను ఖైరతాబాద్, లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.

3) చింతల్‌బస్తీ నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ మీదుగా నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.

4) ఇక్బాల్ మినార్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ట్యాంక్‌బండ్, లిబర్టి వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లిస్తారు.

5) ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

6) బిఆర్‌కె భవన్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

7) ఖైరతాబాద్ బడా గణేష్ ప్రాంతం నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను మీరా టాకీస్ వైపు మళ్లిస్తారు.

8)బుద్ధ భవన్ నుంచి నల్లగుట్ట జంక్షన్ మీదుగా నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాల ను రాణీగంజ్ వైపు మళ్లిస్తారు.

**ఆర్టీసీ బస్సుల మళ్లింపు.. ట్రాఫిక్ రద్దీ వుండే జంక్షన్ల వివరాలు**

కాగా తెలంగాణ రన్ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షల సమయంలో అఫ్జల్‌గంజ్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే బస్సులు తెలుగుతల్లి ఫ్లై ఓవర్, కట్టమైసమ్మ మీదుగా మళ్లిస్తారు. ఈ సమయంలో ఖైరతాబాద్, ఓల్డ్ సైఫాబాద్, రవీంద్ర భారతి, మింట్ కాంపౌండ్, తెలుగుతల్లి, నెక్లెస్ రోటరీ, నల్లగుట్ట, కట్ట మైసమ్మ, ట్యాంక్‌బండ్, లిబర్టి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే వీలుందని పోలీసులు తెలిపారు.

**వాహనాల పార్కింగ్ కేంద్రాలు**

కాగా తెలంగాణ రన్ కోసం వచ్చే వారి వాహనాల పార్కింగ్ కోసం కొన్ని ప్రాంతాలను ఎంపిక చేశారు. వివిపిల కోసం అంబేద్కర్ విగ్రహం వద్ద వంద కార్లను నిలిపే విధంగా ఏర్పాట్లు చేశారు. ఉద్యోగుల వాహనాల పార్కింగ్ కోసం ఐ మ్యాక్స్ సమీపంలోని రేస్ రోడ్ వద్ద 150 వాహనాలను నిలిపేందుకు ఏర్పాట్లు చేశారు. బస్సులు ఇతర వాహనాల కోసం నెక్లెస్ రోడ్, లేక్ పోలీసు స్టేషన్, జలవిహార్ వద్ద వంద బస్సులు, వెయ్యి కార్ల కోసం సింగల్ లేన్ పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. కాంటిన్‌జెన్సీ పార్కింగ్ కోసం ఎన్టీఆర్ ఘాట్, ఎన్టీఆర్ గార్డెన్ వద్ద వేరే ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహనదారులతో పాటు రన్‌ను వీక్షించేందుకు వచ్చే పౌ రులు పోలీసులకు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 9010203626 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని ఆయన కోరారు.

# ఓఎంఆర్ విధానంలోనే సీటెట్ పరీక్ష

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్)-2023 పరీక్షను ఈసారి నుంచి ఓఎంఆర్ విధానంలోనే నిర్వహించ నున్నారు. ఈ యేడాది జనవరిలో నిర్వహించిన పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వ హించిన సంగతి తెలిసిందే. అయితే ఏమైందో ఏమో తెలియదు కానీ సీటెట్17వ ఎడిషన్ పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు పరీక్షను నిర్వహించే సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ప్రకటించింది. 17వ ఎడిషన్‌ను ఆగస్టు 20న నిర్వహించనున్నట్టు ప్రకటించింది. సీటెట్ పరీక్షను ప్రారంభంలో ఆఫ్‌లైన్(ఓఎంఆర్)లోనే నిర్వహించారు. అనంతరం గత 4 ఏళ్లుగా ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ)గా నిర్వహించారు. తిరిగి ఇప్పుడు ఓఎంఆర్(ఆఫ్‌లైన్) విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 60 వేల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.

# ధరణి పోర్టల్‌పై సిఎం కెసిఆర్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు

## పెరిగిన అవినీతి, పైరవీలు, హత్యలు

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** కొండ నాలుకకు మందెయ్యబోతే ఉన్న నాలుక ఊడిందనే సామెత లెక్కనే సిఎం కెసిఆర్ తీసుకుని ధరణి వెబ్‌సైట్ ఉందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఎన్నికలు సమీపించే సరికి బయటకు వచ్చిన కుంభకర్ణుడు ధరణిపై మాయమాటలు చెప్తున్నాన్నారు. 99శాతం రైతులకు మేలు జరిగిందట అంటున్నారన్నారు. దళారీ, పైవరీకారుల వ్యవస్థ బంద్ అంటూ వేదాలు వల్లిస్తున్నాడన్నారు. మళ్లి అధికారం ఇవ్వకపోతే ధరణిని ఆపేస్తారని, అప్పుడు రైతు బంధు, రైతు భీమా రాదంటూ అబద్దాలు అదనంగా చెప్తున్నారన్నారు. వేల ఎకరాలను కావాల్సిన వాళ్లకు కట్టబెడుతున్నారన్నారు. ధరణి రాకముందు గ్రామంలో 10 సమస్యలుంటే ఇప్పుడు 150 అయ్యాయని, 2014 కంటే ఈ తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ తీసుకుని వచ్చిన ధరణి కారణంగా భూ సమస్యలు వెయ్యిరెట్లు పెరిగాయన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన పట్టా పాసుబుక్కులు కలర్లు మార్చి ఇచ్చారని, కొత్తగా ఇచ్చింది ఏమీలేదన్నారు. పక్కా పారదర్శకంగా ఉన్న రైతుల భూములను వివాదాస్పద జాబితాలోకి నెట్టేసారని, వందేళ్ల నుంచి సాగుచేసుకుంటున్న భూములపై హక్కులు లేవని వివాదాస్పద భూములని కొత్త రికార్డులను తెచ్చారన్నారు. కాగా ధరణి తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేస్తే సిఎం సొంత జిల్లాలోనే 35శాతం సర్వే నెంబర్లు గల్లంతు అయినట్లు తేలిందన్నారు. ధరణి పోర్టల్‌లో పట్టాలకు హద్దులేవు, సర్వేతోపాటు మ్యాపులు లేరు, సర్వేయర్లు లేరు, డిజైన్ చేసే అధికారులు లేరు, సమస్యలపై దరఖాస్తులు తీసుకునేవారు కూడ లేరు, ధరణి వెబ్‌సైట్‌లో లక్షలాది సర్వేనెంబరు కనిపించ కుండా పోయాయయన్నారు. దీంతో రైతులు మీ సేవా కేంద్రాలు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు.

# నేడు కొత్తగూడెంలో సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు(ఆదివారం) లక్ష మందితో కొత్తగూడెంలో ప్రజాగర్జన బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో దశాబ్ధి ఉత్సవాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర విభజనలో కేంద్రం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ కూడా అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. కృష్ణా, గోదావరి జలాల మీద కేంద్రం బోర్డులను ఏర్పాటు చేసి రాష్ట్రం యొక్క హక్కులను కాలరాసిందని విమర్శించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక సహాయం చేయలేదన్నారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యలు, ధరణిలో చోటుచేసుకున్న లొసుగులను సవరణ చేయకపోవడం, ఇతర సంక్షేమ పథకాలు ఇంకా పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం వేలాది పోరాటాలు చేసిందని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రెండు ప్రాంతాల్లో ఒకే తెలంగాణ నినాదంతో రాష్ట్ర సాధన కోసం కృషి చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా ప్రజాసమస్యలపైన కమ్యూనిస్టు పార్టీ అలుపెరగని ఉద్యమాలు చేస్తుందని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. నేడు కొత్త గూడెంలో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని చాడ వెంకట్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఈ నెలాఖరుకు మండల కమిటీలు

**ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చెప్పాం**

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్, అంజన్‌కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్‌కుమార్ మాట్లాడుతూ బూతుస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. మండల కమిటీలను ఈనెలాఖరు వరకు ఫైనల్ చేయాలని ఆదేశించామన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌ను వాడుకోవాలన్నారు. రాచరిక పాలన, అవినీతి, కుటుంబ పాలన ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని చెప్పామన్నారు. మొన్నటి వరకు ఏఐసిసి సెక్రటరీగా ఉన్న బోసురాజు కర్ణాటకలో మంత్రి అయ్యారని, నదీమ్ జావిద్ కూడా బదిలీ అయ్యారాన్నరు. వారికి అభినందనలు తెలుపుతూ తీర్మానం చేసినట్లు తెలిపారు. విష్ణునాథన్ కొత్తగా ఏఐసిసి సెక్రటరీగా వచ్చారని, కర్ణాటక యువ నాయకుడు మన్సూర్ అలీ కూడా వస్తున్నారన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తన పాదయాత్రను వెయ్యికిలోమీటర్లు పూర్తిచేసుకున్నారని, నల్గొండలో భట్టి యాత్ర సాగుతుందన్నారు. కొంత మంది ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు తెలంగాణ సంపదను లూటి చేస్తున్నారన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో అధికారం వచ్చేలా పనిచేయాలని చెప్పడం జరిగిందన్నారు.

# ధరణిపై ముఖ్యమంత్రివన్నీ అసత్యాలే

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ధరణి వల్ల అంతా బాగుందని సిఎం కెసిఆర్ అనడం అబద్ధాలు చెప్పడమే అవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో మాట్లాడారు. ధరణిపై ప్రతిసారి కెసిఆర్ ప్రజలకు మాయ మాటలతో ప్రలోభాలకు గురిచేస్తున్నాడన్నారు. ఒఆర్ఆర్ సమీపంలో ఆనాడు పేదవారికి పంచిన భూములు ఇప్పుడు ఎకరం రూ.5కోట్లు పలుకుతుందన్నారు. 12వ తేదిన నిజ నిర్ధారన కోసం క్షేత్రస్థాయిలో భూములు అసలు యజమానులు మీడియా ముందుకు తీసుకుని వస్తారు. కెసిఆర్ రోజు అదే రూట్‌లో తన ఫాం హౌజ్‌కు పోతున్నారన్నారు. ఒక్కసారి అక్కడ ఆగి చూస్తే వాస్తవాలు తెలుస్తా యన్నారు. ధరణి వల్ల అంత బాగుందని కెసిఆర్ అనడం అబద్దాలు చెప్పడమే అవుతుందన్నారు. వాస్తవాలు వేరే విధంగా ఉన్నాయని, పేదలకు భూములు నష్టపోతునా్రని, అందుకు కీసర భూములు ఉదాహరణ అన్నారు.

# తొమ్మిదేళ్లలో మరే రాష్ట్రం సాధించనంతగా తెలంగాణ అభివృద్ధి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- ఘనంగా తెలంగాణలో సుపరిపాలన దినోత్సవం



ఎంసిహెచ్‌ఆర్‌డిలో శనివారం ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో రాష్ట్ర ఆవతరణ తొమ్మిదేళ్ల పూర్తయిన కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకత్వంలో దేశంలో మరే రాష్ట్రం సాధించని రీతిలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవంగా పాటించారు. ఎంసి హెచ్‌ఆర్‌డిలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి సిఎస్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో డిజిపి అంజనీకుమార్, పిసిసిఎఫ్ డోబ్రి యాల్‌తోపాటు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు ఇతర ఉన్న తాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ నీటిపారుదల, ఐటి, వ్యవసాయం, విద్యా, ఆరోగ్యం, సంక్షేమం, సుపరిపాలన, శాంతి భద్రతలు ఇలా ఏ రంగాన్ని తీసుకున్న ఆయా రంగాల్లో రికార్డు స్థాయిలో పురోగతి ఉందన్నారు. 2014కు ముందు హైదరాబాద్ జుబ్లీహిల్స్ ప్రాంతంలో వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి ఉండి, వాటర్ ట్యాంకులకు కూడా పెద్దఎత్తున పైరవీలు చేయాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. గతంలో వేసవికాలం వచ్చిందంటే జిల్లా కలెక్టర్లతో సమా ప్రభుత్వం సమ్మర్‌యాక్షన్ ప్లాన్‌లు రూపొందించే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.

ఈ తొమ్మిది సంవత్సరాల్లో ఎన్నో అద్బుతాలు సృష్టించామని, దీనిక ప్రధాన కారణం సిఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ రెవల్యూషన్ అనేది ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. హరితహారంలో నాటిన మొక్కల్లో దాదాపు 90శాతం మొక్కలు మనుగడ సాధించడం ఒక అద్భుతంఅ న్నారు. రాష్ట్రంలో ప్రసూతి మరణాలలో గణనీయమైన తగ్గుదల సాధించామన్నారు. ఇమ్యునైజేషన్ పెరిగిందని, వైద్య, ఆరోగ్య రంగంలో అద్భుతాలు చవిచూసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను 21 రోజులు నిర్వహించేందుకు రూపకల్పన చేయగా, ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందన్నారు. తన 34 సంవత్సరాల సర్వీసులో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి చూడలేదన్నారు. దీని కారణం, ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి అంకిత భావంతో పనిచేయడం అన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శులు తమతమ శాఖలు సాధించిన విజయాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. వైద్యఆరోగ్యశాఖపై రిజ్వీ, వ్యవశాఖ శాఖపై రఘునందన్‌రావు, టిఎస్‌బిపాస్‌పై అరవింద్‌కుమార్, విద్యుథ్ శాఖపై సునీల్ వర్మ, ఆర్థికశాఖపై రామకృష్ణారావు, విద్యాశాఖపై వాకాటి కరుణ, రెవన్యూపై నవీన్ మిట్టల్, ఐటిశాఖపై జయేష్‌రంజన్‌లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# పెళ్లి కోసం ఒత్తిడి చేయగా హత్య

## నిద్రిస్తుండగా కారులోనే రాయితో మోది చంపాడు

## రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్న పోలీసులు

## నిందితుడు వెంకటసాయికృష్ణకు 14 రోజుల రిమాండ్



మృతురాలు అప్సర (ఫైల్)

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జూన్ 10, ప్రభాత వార్త :** ప్రియురాలితో పూజారి ప్రేమ వ్యవహా రానికి సంబంధించి పలు ఆసక్తికరమైన విషయాలను పోలీ సులు వెల్లడించారు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తీవ్రం కావడంతో చిరాకు చెందిన పూజారి హత్యకు పథకం రూపొందించాడు. గూగుల్లో వెతికి హత్య ఎలా చేయాలో ప్రణాళిక రూపొందిం చుకున్నాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడించినట్లు సమాచారం. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉం టున్న బంగారు మైసమ్మ దేవాలయం పూజారి వెంకటసాయికృష్ణ తన ప్రియురాలు అప్సరను హత్య చేసిన ఉదాంతం గురించి రిమాండ్ రిపోర్టులో పలు విషయాలు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. యేడాది క్రితం దేవాలయంలో ఏర్పడిన పరిచయం ఇద్దరి మధ్య ప్రేమగా మారింది. ప్రేమ కారణంగా ఇరువురి మధ్య వాట్సప్ మెసేజ్‌ల పరంపర కూడా కొనసాగింది. కాగా గత యేడాది నవంబర్లో గుజరాత్‌లోని సోమనాథ్, ద్వారక దేవాలయానికి కూడా వెంకటకృష్ణసాయి అప్సరలు సందర్శించారని దీంతో ఇద్దరి మధ్య బంధం మరింత బలపడినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. కాగా ఇటీవల కాలంలో తనను వివాహం చేసుకోవాలని అప్సర ఒత్తిడి తీవ్రం చేసింది. వివాహమై ఇద్దరు సంతానం ఉన్న పూజారి ఈ విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందనే ఆలోచనతో అప్సరను వదిలించుకునేందుకు అనేక మార్గాలను వెతకడం ప్రారంభించాడు. ఈ క్రమంలో వదిలించుకునేందుకు చివరకు హౌ టు కిల్ హ్యూమన్ బీయింగ్ అంటూ గూగుల్లో వెతికి చంపడానికి ప్రణాళిక రూపొందించుకున్నాడు. అయితే తనను కోయంబత్తూరు తీసుకువెళ్లాలని కోరడంతో హత్య చేసేందుకు అదే సరైన స్థలం అని భావించిన పూజారి జూన్ మూడవ తేదీన కోయంబత్తూర్ టికెట్ అప్సరకు తెలిపాడు. ఈ గ్రామంలో రాత్రి 9 గంటలకు కోయంబత్తూర్‌కు బస్సు ఉందని నమ్మించి అదే రోజు రాత్రి 8గంటల సమయంలో సరూర్‌నగర్ నుంచి వెంకటసాయికృష్ణ తన కారులో శంషాబాద్ వైపు తీసుకువెళ్లాడు. శంషాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న తర్వాత టికెట్ బుక్ చేయలేదని గోశాలకు వెళ్దామని నమ్మించి రాళ్లగూడ వద్ద ఆగారు. కాగా అనారోగ్యంతో ఉన్న అప్సర ఆ సమయంలో వారికి కూడా చేసుకుంది. అర్ధరాత్రి 12 గంటల సమయంలో సుల్తాన్‌పల్లి వద్దకు చేరుకున్న సమయంలో అప్సర నిద్రిస్తోంది. అది గమనించిన పూజారి ఆమెను రాళ్లతో మోదీ హత్య చేసినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో వివరించారు. 9న మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. శనివారం అప్సర కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

**పూజారికి 14 రోజుల రిమాండ్**

ప్రియురాలు అప్సర హత్యకు కారణమైనట్లుగా భావించిన పోలీసులు పూజారి వెంకటసాయికృష్ణను రాజేంద్రనగర్ న్యాయస్థానంలో హాజరపరిచారు. న్యాయ స్థానంలో పూజారికి 14 రోజుల రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. దీంతో పూజారిని చీరపల్లి జైలుకు తరలించారు. ఈనెల 22వ తేదీ వరకు పూజారి చర్లపల్లి జైల్లోనే ఉంటారని పోలీసులు వెల్లడించారు. మృతురాలు అప్సర తన కొడుకును మూడు నెలలుగా వేధిస్తున్నదని పూజారి వెంకటసాయికృష్ణ తండ్రి తెలిపారు.

# తెలంగాణ దృష్టి అంతా ఖమ్మం సభపైనే

- సభ సక్సెస్‌తో రాజకీయ సమీకరణలు మారే అవకాశం
- ఖమ్మంలో బిజెపి లేదనే వాళ్లకు కనువిప్ప కలిగించండి
- నేను ఖమ్మం సభకు పోతున్నా.. మీరు వస్తున్నారా? అంటూ ప్రచారం చేయండి
- బిజెపి కార్యకర్తలకు బండి సంజయ్‌కుమార్ పిలుపు



**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఖమ్మంలో బిజెపి ఎక్కడుంది? అక్కడ లక్ష మందితో బహిరంగ సభను నిర్వహించే సత్తా ఖమ్మం బిజెపి నాయకులకు ఉందా? ఖమ్మం బిజెపి నాయకులకు సభ నిర్వహించడమే చేతకాదు, అనే దుష్ప్రచారం జరుగుతోంది. మీ తరుపున నేను సవాల్ స్వీకరించిన, ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించే టైమొంచ్చింది, దుష్ప్రచారం చేస్తున్న నేతలకు కనువిప్పు కలిగేలా కనీవినీ ఎరగని రీతిలో బహిరంగ సభను చేద్దామంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మీరంతా కసితో పనిచేయాలన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఖమ్మం జిల్లా పోలింగ్ బూత కమిటీల సభ్యులు, ఆపై స్థాయి నాయకులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 15న ఖమ్మంలో లక్ష మందితో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి సభను విజయవంతం చేయాలన్నారు. బిజెపిపై వస్తున్న దుష్ప్రచారం చేస్తున్న నేతలందరికి కనువిప్పు కావాలన్నారు. సభ సక్సెస్ చేయాలన్నారు. అభినవ సర్దార్‌వల్లబాయ్ పటేల్ అమిత్ షా ఖమ్మం కార్యకర్తలకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. తెలంగాణలోని రాజకీయ విశ్లేషకులు, మీడియా అంతా ఖమ్మంలో నిర్వహించబోయే బిజెపి బహిరంగ సభపై దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఖమ్మంతో సభ సక్సెస్ కాదు, ఎట్లా సభ నిర్వహిస్తారో చూద్దామని కొంత మంది అనుకుంటున్నారన్నారు.

ఖమ్మంలో బిజెపి సభ సక్సెస్ అవుతుందా లేదా అనే ఉత్కంఠతో చాలా మంది ఎదరు చూస్తున్నారన్నారు. ఎందుకంటే తెలంగాణలో బిజెపి నిర్వహించిన సభలన్ని సక్సెస్ అయ్యాయని, ఇప్పుడు అందరి దృష్టి ఖమ్మంపై నెలకొంద న్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి సభను విజయవంతం చేయాలన్నారు. అందులో భాగంగా మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలి. ఇంటింటికి తిరిగి బొట్టుపెట్టి సభను రావాలని ఆహ్వానిం చాల న్నారు. ప్రజా, కుల సంఘాలను వ్యాపారులను సభకు ఆహ్వానించండి, నేను ఖమ్మం సభకు పోతున్న, మీరు వస్తున్నారా? అంటూ విస్తృత ప్రచారం నిర్వహిం చాలన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఖమ్మం రావడం జిల్లా నాయకులు, కార్యకర్తలకు అందివచ్చిన మంచి అవకాశమన్నారు. సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఖమ్మంలో బహిరంగ సభను సక్సెస్ చేస్తే తెలంగాణలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. నిన్న నేను ఖమ్మం వచ్చిన, సభ ఏర్పాట్లపై నిర్వహించిన ప్రిపరేటరీ మీటింగ్‌లో కార్యకర్తల జోష్ చూసానని, సభ సక్సెస్ అవుతుందనే నమ్మకం, భరోసా కలిగిందని, సమష్టిగా పనిచేసి సభను సక్సెస్ చేయాలని కోరుతున్నానన్నారు.

# 19న రాష్ట్రవ్యాప్తంగా హరితోత్సవం

- పర్యావరణహిత కార్యక్రమాలు, హరితహారం విజయాల ప్రదర్శనలు
- జిల్లా అధికారులతో పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ విడియో కాన్ఫరెన్సు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా అటవీశాఖ తరుపున హరితోత్సవం ఘనంగా నిర్వహిస్తామని అటవీ సంరక్షణ ప్రధాని అధికారి ఆర్ఎం డోబ్రియాల్ వెల్లడించారు. హరితోత్సవ ఏర్పాట్లపై సంబంధించి అధికారులలో సమీక్షించారు. అన్ని జిల్లాల అటవీ అధికారులతో పిపిసిసిఎఫ్ విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత చాలా ముందు చూపుతో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ పథకం అద్భుత విజయాలను సాధించిందన్నారు. అదే ఉత్సాహంలో దశాబ్ది ఉత్సావాల సందర్భంగా నిర్వహించే హరితోత్సవాన్ని అందరూ విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామ స్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటాలని అందకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వర్షాలకు అనుగుణంగా తొమ్మిదవ విడ హరితహారాన్ని ప్రారంభించి ముమ్మరం చేయాలన్నారు. సిఎం ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ హరితోత్సవం రోజున హరితహారం విజయాలను అన్ని చోట్ల ప్రచారం చేయాలని, ప్రజల్లో మరింత పర్యావరణ స్పృహ పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు చేయాలన్నారు. రాష్ట్రమంతటా పరుచుకున్న పచ్చదనం, ప్రతీ గ్రామంలో వెలసిన నర్సరీలు, ప్రకృతి వనాలు, రోడ్ల వెంట అవెన్యూప్లాంటేషన్, అర్బన్ ఫారెస్టు పార్కులు, అటవీ పునరుద్ధరణ ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారన్నారు. ఇవే విజయాలను పోస్టర్లు, వీడియో ద్వారా ప్రదర్శించాలన్నారు.

19 రాష్ట్రంలో ఉన్న అన్ని నేషనల్ పార్కులు, అర్బన్ ఫారెస్టు పార్కులు, జూ పార్కుల్లో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు పిసిసిఎఫ్ వెల్లడించారు. పిల్లల్లో పర్యావరణ స్పృహ పెరిగేలా ఆయా ప్రాంతాలలో ప్రత్యేక కారన్యరకమాలను నిర్వహించాలని అన్ని జిల్లా అధికారులకు సూచించారు. సాగునీటి శాఖ ఆధ్వర్యంలో ఉన్న భూముల్లో ప్రత్యేక హరితోత్సవం నిర్వహించాలని, దశాబ్ది సంపదనాలుగా నాటికి పేరు పెట్టాలన్నారు. గ్రామాలు, మండలాల్లో కొత్తగా మొక్కలు నాటే ప్రాంతాలకు దశాబ్ది వనాలుగా నామకరం చేయాలన్నారు. 19న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మొక్కలు ఖటే కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున మొక్కలు, ప్లాంట్ మెటిరీయల్ సిద్ధం చేయాలని, అన్ని స్థాయిలో ప్రజా ప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల అటవీ అధికారులు, గ్రామీణ అభివృద్ధి, జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.



హరితోత్సవ ఏర్పాట్లపై సంబంధిత అధికారులలో సమీక్ష నిర్వహిస్తున్న అటవీ సంరక్షణ ప్రధాని అధికారి ఆర్ఎం డోబ్రియాల్

అమరవీరుల స్మారకచిహ్న నిర్మాణం..

## తుదిదశ పనులను పరిశీలించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 10:** హుస్సేన్‌సాగర్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం ఫినిషింగ్ పనులను రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ అధికారులకు,వర్క్ ఏజెన్సీకి పలు సూచనలు చేశారు. ప్రధాన ద్వారం,ఫౌంటెన్,ల్యాండ్ స్కేప్ ఏరియా, గ్రీనరీ, పార్కింగ్ ఏరియా, నిర్మాణ లోపలి భాగంలో ఆర్ట్ గ్యాలరీ,ఆడియో విజువల్ రూమ్, పై అంతస్తుకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఎస్కలేటర్,లిఫ్ట్‌లు పరిశీలించారు. కన్వెన్షన్ సెంటర్, ఫైన్ రెస్టారెంట్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 22న సిఎం కెసిఆర్ చేతుల మీదుగా తెలంగాణ అమర వీరుల స్మారక చిహ్నం ప్రారంభించుకోనున్న నేపథ్యంలో మిగిలిన ఫినిషింగ్ వర్క్స్ వేగంగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అమరుల త్యాగాలు ప్రతిబింబించేలా నిరంతరం జ్వలించే జ్వాల ఆకృతి దీపం వద్ద లైటింగ్‌ను పరిశీలించి సూచనలు చేశారు. యావత్ తెలంగాణ ప్రజల మది నిండా నిలిచే నిర్మాణమని అధికారులు,వర్క్ ఏజెన్సీ అదే రీతిలో తుది మెరుగుల్లో సిఎం కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి ఈఎన్సీ గణపతిరెడ్డి, ఈ మోహన్ నాయక్,ఎస్‌ఈలు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# వరి కంటే ఇతర పంటలే భేష్

మిగిలిన వాటికి తక్కువ నీరు, ఎక్కువ లాభం

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి పంట సాగు కన్నా ఇతర పంటలే రైతులకు కలిసివచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉండని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులు తాయని ఉద్యాన శాఖ ఒక నివేదికలో వెల్లడించింది. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని ఉద్యాన శాఖ ఒక నివేదికలో వివరించింది. సీతాఫలం సాగుకు ఎకరానికి 57,900 రూపాయలు ఖర్చవుతుండగా, దిగుబడి ఆధారంగా 65 నుండి 75 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి 2.80 లక్షల రూపాయల మేర ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి 2.20 లక్షల రూపాయలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం 12,500 రూపాయలు మాత్రమే వస్తుందని ఉద్యాన శాఖ పేర్కొంది. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, 25 వేల రూపాయల వరకూ ఈ పంట సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు అయితే ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర సాగు నీరు అవసరం ఉండగా, ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఖర్చవుతుంది. నికర ఆదాయం 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, సాగు వ్యయం 69 వేల రూపాయలు అవుతుండగా, ఖర్చులు పోను నికర ఆదాయం 2,16,000 రూపాయలు ఉంటుందని, బెండకాయల సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, రూ. 50 వేలు ఖర్చవుతుండగా 1,03,000 రూపాయలు నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చని తేల్చిచెప్పింది.



సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ కూర రఘోత్తమరావు

## డిఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ఎమ్మెల్సీ కూర రఘోత్తమరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 10, ప్రభాతవార్త:** డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రావు హామీఇచ్చారు. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో డిఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు అంశాలను చర్చించారు. కేంద్ర ప్రభుత్వం 2004 జనవరి 1వ తేదీ నుంచి సిపిఎస్(కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను అమలులోకి తెచ్చిందని, నియామక ప్రక్రియలో జాప్యం కారణంగా సిపిఎస్ పరిధిలోకి వచ్చినటువంటి ఉద్యోగులకు, పాతపెన్షన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖలు అమలు చేశారని సభకు అధ్యక్షత వహించిన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్ వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాప్యం వల్ల ఆలస్యంగా ఉద్యోగాలలో చేరి సిపిఎస్ పరిధిలోకి వచ్చిన ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెసులుబాటు కల్పించిన విధంగా రాష్ట్రంలో డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తెచ్చిన సీపీఎస్ విధానాన్నే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ కేంద్రం ఉత్తర్వులను అమలు చేస్తూ 6వేల మంది డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా ఇగా స్వియాటెక్

**పారిస్, జూన్ 10 :** ఎర్రమట్టికోర్టులోమరోసారి తనకు తిరుగులేదని పోలండ్ స్టార్ ఇగా స్వియాటెక్ ప్రపంచానికి చాటిచెప్పింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో అడుగుపెట్టిన ఆమె మరోసారి ఎర్రమట్టి కోర్టులో ఓపెన్ టోర్నీ ఛాంపియన్‌గా నిలతిచింది. 6:2, 5:7, 6:4తో చెక్ రిపబ్లిక్‌ప్లేయర్ కరోలినా మకోవాపై విజయం సాధించింది. సుమారు మూడు గంటలపాటు సాగిన ఈ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ ఇగా స్వియాటెక్‌కు ప్రపంచ 43వ ర్యాంకర్ మకోవా గట్టిపోటీ ఇచ్చింది. మరోవా ఈ మ్యాచ్‌లో ఆరుఏస్‌లు సంధించినా కీలక సమయంలో అనవసరపు తప్పిదాలుచేసి మూల్యం చెల్లించుకుంది. మరోవైపు రెండోసెట్‌లో వెనుకబడినా కీలకమైన మూడోసెట్‌లో కమ్‌బ్యాక్‌చేసిన స్వియాటెక్‌ప్రపంచ ఓపెన్‌ఛాంపియన్‌గా నిలిచింది. స్వియాటెక్‌కు ఇది మూడో ఫ్రెంచ్ ఓపెన్ కావడం విశేషం. 2020,2022లలో ఆమెఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక యుఎస్ ఓపెన్‌ను ఒకసారి 2022లో నెగ్గింది. స్వియాటెక్‌కు ఓవరాల్‌గా ఇది నాలుగోగ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ విజయంతో స్వియాటెక్ రూ.20.39 కోట్లను ప్రైజ్‌మనీగా సాధించింది. ఇక పురుషుల విభాగంలో ఆదివారం ఫైనల్ జరుగుతుంది. 2 2సార్లు గ్రాండ్‌స్లామ్ విన్నర్ నొవాక్ జకోవిచ్‌తో క్యాస్పర్‌రూడ్ పోటీపడుతున్నాడు. జొకోవిచ్‌గెలిస్తే పురుషులవిభాగంలో అత్యధికగ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం నాదల్, జకోవిచ్‌లు సంయుక్తంగా 22 గ్రాండ్‌స్లామ్స్‌తో ఉన్నారు. రూడ్‌గెలిస్తే ఆతడి కెరీర్‌లో ఇదే తొలి టైటిల్ అవుతుంది.

# తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్

- ఫ్రెండ్లీ పోలీసింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో మెరుగైన సేవలు
- రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రులు పువ్వాడ, మహమూద్‌అలీ



**ఖమ్మం, ప్రభాతవార్త :** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. ఖమ్మం పోలీసు కమీషనరేట్ రూరల్ డివిజన్ రఘునాథపాలెం మండల పరిధిలో 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి, రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి మహ్మద్ అలీ మాట్లా డుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గత తొమ్మిది ఏళ్లలో తెలంగాణ ప్రభుత్వం స్నేహపూర్వక పోలీసింగ్‌తో సహ పోలీసు శాఖలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిందని కొనియాడారు. తెలంగాణ పోలీసులు అద్భుతమైన పనితీరుతో దేశంలో నెంబర్ వన్ పోలీసింగ్‌గా పేరు తెచ్చుకున్నారన్నారు. తెలంగాణ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించడం ద్వారా అనేక కేసులను చేదించగలుగుతున్నారని చెప్పారు. తెలంగాణలో మహిళల భద్రత అత్యంత ప్రాముఖ్యత ఇచ్చామని, వారి సమస్యలను పరిష్కరించడానికి, వారికి భద్రత కల్పించడానికి షీ టీమ్స్, భరోసా, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలతో మెరుగైన సంబంధాలు ఏర్పరచుకుని వారి సమస్య లను పరిష్కరించడంలో విజయం సాధించారన్నారు. అనంతరం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. రఘునాథ పాలెం మండలం ఏర్పడిన తరువాత స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఒకచోట మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మించడం గర్వించదగ్గ అంశమని అన్నారు. గతంలో జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్నప్పటికి రోడ్లు, మంచినీటి సౌకర్యం లేక అభివృద్ధికి ఆమడదూరంలో ఉండే రఘునాథపాలెం మండలానికి గడిచిన తొమ్మిది ఏళ్లలో రూపురేఖల మార్చి పరిపూర్ణమైన అభివృద్ధి సాధించామని అన్నారు. ఇళ్ల పట్టాల కోసం గత 20 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పోలీస్ అమరవీరుల కుటుంబాలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ గౌతమ్ చోరవతో 21 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం సంతోషకరమైనదని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కొండబాల కోటేశ్వరరావు, అడిషనల్ డీసీపీ లా, ఆర్డర్ సుభాష్ చంద్రబోస్, ట్రైనీ ఏఎస్‌పీ అవినాష్‌కుమార్, జెడ్పిటీసీ మాలోతూ ప్రియాంక, ఎంపీపీ భుక్యా గౌరీ, సర్పంచ్ గుడిపూడి శారధ, ఏసీపీ భాస్వారెడ్డి, సిఐ రాజిరెడ్డి, ఎస్సై రవి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పత్తి మార్కెట్ యార్డ్‌లో అగ్నిప్రమాదం

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :** ఖమ్మం పత్తి మార్కెట్‌లో శనివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఖమ్మం పత్తి మార్కెట్‌లో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు వేల పత్తి బస్తాలు దగ్ధమయ్యాయి. మార్కెట్‌లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన పత్తిని కొందరు వ్యాపారులు మార్కెట్ యార్డ్‌లో నిల్వ ఉంచారు. ఇందులో భాగంగా ఖమ్మం పట్టణానికి చెందిన పత్తి వ్యాపారి చిత్తారు శ్రీను పత్తి అగ్ని ప్రమాదానికి గురైంది. దీంతో ఆ వ్యాపారికి రూ. 30లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది. మార్కెట్ యార్డ్‌లో మంటలు వస్తున్న విషయాన్ని స్థానికులు గమనించి వెంటనే ఫైర్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. స్థానికుల సహాయంతో నిప్పంటుకున్న బస్తాల పక్కన ఉన్న ఇతర పత్తి బస్తాలను పక్కకు వేశారు. ప్రమాదం జరిగిన తీరుపై త్రీటౌన్ పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు.

**రూ. 30 లక్షల విలువైన 2వేల బస్తాలు దగ్ధం**

## టిడిపి తెలుగు మహిళ కమిటీలో మరో 23 మందికి చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 10:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా రాష్ట్ర కమిటీలో మరో 23 మందికి చోటు కల్పించారు. ఈ మేరకు వీరికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి అధ్వర్యంలో శనివారం తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ప్రధాన కార్యదర్శిగా ధనకాడ్ రాధిక, అధికార ప్రతినిధిగా లక్షీని నియామకం చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆరుగురు, కార్యదర్శులుగా 15 మందిని నియంచినట్లు టిటిడిపి మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

# కూకట్‌పల్లిలో 100 పడకల ఆసుపత్రికి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన

**హైదరాబాద్ (మూసాపేట), జూన్ 10, ప్రభాతవార్త:** కెపిహెచ్‌బిలో 100 పడకల ఆసుపత్రికి శనివారం మంత్రి హరీష్‌రావు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం పేదల అభ్యున్నతి కోసమే పాటుపడుతున్నారని అన్నారు. ఇటీవల ఎర్రగడ్డలోని వెయ్యి పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. అలాగే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంతసేపు ప్రజల పక్షానే ఉంటారని, గత రెండు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి, తన వెంటపడుతూ మా నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేయాలని తపన పడ్డారని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతినిత్యం పేదల గురించి ఆలోచించే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అని కొనియాడారు. మొదటగా తాను పార్టీలో ఆహ్వానించి నప్పుడు మా కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజల దాహార్తిని తీర్చాలని కోరిన వ్యక్తి కృష్ణారావు అని చెప్పారు. అంటే తన కోసం తాను ఏమీ కోరుకోకపోయినా ప్రతినిత్యం ప్రజల గురించి ఆలోచించే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అని తెలిపారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఇంటింటికి మంచినీరు, రైతులకు రైతుబంధు, కెసిఆర్ కిట్, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ వంటి పథకాలతో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఉందన్నారు. నిరుపేద గర్భిణీ స్త్రీలకు ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, బిడ్డ కడుపున పడగాన ఆ తల్లికి పౌష్టికాహారం అందించేందుకు సరికొత్త పథకాన్ని తీసుకొస్తూ న్యూట్రిషన్ కిట్లు అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తల్లి ప్రసవం తరువాత కెసిఆర్ కిట్ తదనంతరం గురుకుల విద్యాలయాలు, కళ్యాణలక్ష్మీ షాదిముబారక్‌తో 1లక్ష 116రూపాయలతో నిరుపేదలకు ఏమి కావాలో పుట్టుక నుంచి వారి ఎదుగుదల వరకు అన్ని ఆలోచించిన గొప్ప మహా నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. అలాగ కెపిహెచ్‌బి డివిజన్‌లో నిర్మించబోతున్న 100 పడకల ఆసుపత్రిలో 35మంది డాక్టర్లతో 89మంది సిబ్బందితో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని, అతి త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌గా చెబుతున్న బిజెపి సర్కార్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఇటీవల తాను పర్యటించానని అక్కడి ప్రజలను అడిగితే పది రోజులకు వారం రోజులకు ఒకసారి మంచినీరు వస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. నిత్యావసర ధరలు పెంచి పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన ధరలు కూడా చరిత్రలో ఎన్నడూ లేనంతగా పేదవాడిపై భారం మోపిన సర్కార్ బిజెపి సర్కార్ అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పోరేటర్లు మందడి శ్రీనివాసరావు, ముద్దం నరసింహాయాదవ్, జూపల్లి సత్యనారాయణ, మహేశ్వరి శ్రీహరి, సబియాగౌసుద్దీన్, మాజీ కార్పోరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు, నరేంద్రచారి, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు

# స్వపరిపాలన వచ్చింది.. సుపరిపాలన కెసిఆర్ లక్ష్యం

**స్వరాష్ట్రంలో తొలగిన తాగునీటి కష్టాలు**

**సుపరిపాలన దినోత్సవంలో మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణలో స్వపరిపాలన వచ్చిందని, సుపరిపాలన కూడా రావాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యం అని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. అందుకే ముఖ్యమంత్రి వేగంగా పరిపాలన సంస్కరణలు చేపట్టినట్లు తెలపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొని ప్రసంగించారు. శనివారం జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో హైటెక్స్‌లో జరిగిన కారన్యరకమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు నగరపరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎంసి ఏర్పాటు చేయనున్న వార్డు ఆఫీసు కార్యక్రమంపై జరిగిన అవగాహన శిక్షణ సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రజలే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల పరిష్కారమే ఇతి వృత్తంగా పనిచేస్తే ఏ ప్రభుత్వమైనా ప్రజల ప్రశంసలు పొందుతుందన్నారు. పురపాలన అంటే పౌరుల భాగస్వామ్యంతో జరిగేందని నగర పాలన అని సిఎం కెసిఆర్ భావిస్తారన్నారు. నాలుగు కోట్ల ఉన్న రాష్ట్ర జనాభాలో కోటి 25లక్షల మంది హైదరాబాద్ పట్టణంలో ఉన్నారని, హైదరాబాద్ నగరం తెలంగాణా రాష్ట్రానికి గుండెకాయలాంటిదన్నారు.

తెలంగాణ రాష్ట్రం లక్షా 12వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంటే హైదరాబాద్ నగరం 675 చదరపు కిలోమీటర్లు, ఇక్కడ ఉన్న 675 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలోనే 25శాతానికిపైగా రాష్ట్ర జనాభా కేంద్రీకృతమైందన్నారు. పరిపాలన, వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకి వేగంగా తీసుకెళ్లడం కోసం కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, నూతన పురపాలికలు, గ్రామపంచాతీలను ఏర్పాటు చేశామన్నారు. దేశంలో మూడు శాతం కంటేతక్కువ జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రం 30శాతం జాతీయ అవార్డులను గెలుచుకుందన్నారు. హైదరాబాద్ నగరం ఒక వార్డు అంటే ఒక్క మున్సిపాలిటీతో సమానమైన జనాభా ఉందన్నారు. ఇన్ని రోజులలో ఒక మున్సిపాలిటీకి ఉన్నంత సిబ్బందిగానీ, సదుపాయలు లేవన్నారు. ప్రజల సహకారం ఉంటే హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకుపోవడం సాధ్యమవుతుందన్నారు. వార్డు కార్యాలయం ద్వారా ఆచరణాత్మకమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకుపోదామని అధికారులకు పిలుపునిచ్చారు. 2014 నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్ నగరం గణనీయమైన మార్పులు సాధించిందని, ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్క జిహెచ్‌ఎంసి అధికారికి ధన్యవాదాలు తెలిపారు. నగరంతో 8000 మెట్రిక్‌టన్నుల చెత్త సేకరణ జరుగుతుందని, సెప్టెంబరు నాటికి పూర్తిస్థాయిలో లిక్విడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ చేస్తున్న నగరం హైదరాబాద్ నిలవబోతుందని, ఇది మనందనికి గర్వకారణం అన్నారు. ప్రభుత్వం నిర్మించిన ప్రతి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, ఈ విషయంలోన స్థానిక మెమ్మెల్యేలు, కార్పోరేటర్లతో కలిసి పనిచేయాలన్నారు. చెరువులను కాపాడుకునే కార్యక్రమాలు, ప్రతి శనివారం రీతింగ్ డే జరుపుకుందన్నారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ స్థాయి అధికారి వార్డు కార్యాలయానికి ఇంచార్జ్‌గా ఉంటారని, ఆయన కింద 10 మంది అధికారులు పనిచేస్తారన్నారు. ప్రతి వార్డులో ఉండే ఇంజనీరింగ్ సిబ్బంది రోడ్లు, డ్రైనేజీ వంటి వాటి నిర్వహణ, మరమత్తుల కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. దోమల నిర్వహణ, మహిళా సంఘాలకు, పారిశుధ్యం, అర్బన్ బయోడైవర్సిటీ, తాగునీటి, మురుగునీరు, విద్యుత్ శాఖకు సంబంధించిన లైన్‌మెన్, ఒక కంప్యూటర్ ఆపరేటర్ ఉంటారన్నారు. వార్డు కార్యాలయం కోసం ప్రస్తుతం తీసుకున్న భవనాల స్థానంతో నూతన భవనాలను కట్టిస్తామన్నారు. తెలంగాణతో ఈ గవర్నెన్స్‌లో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. వార్డు కార్యాలయాలను జోనల్ కమిషనర్‌లు పర్యవేక్షించాలన్నారు.

16వ తేదిన పట్టణ ప్రగతి దినోత్సవం రోజున 150 ప్రాంతాలలో ఒకేసారి వార్డు కార్యాలయాలను ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుతన పథకాలను, పాలసీలను, దేశంలోని కేంద్ర ప్రభుత్వంతో పాటు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నాయని, కాపి కొడుతున్నాయన్నారు. మనం తీసుకురానున్న వార్డు కార్యాలయ వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదని, ఇదే ప్రథమం అన్నారు. ఈ వ్యవస్థను విజయవంతం చేయాలన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ పుట్టి పెరిగినా పౌరునిగా, మంత్రిగా జీవితంలో ఇంత ప్రగతిని ఎప్పుడు చూడలేదన్నారు. మా రాజకీయ జీవితంలో మంత్రి కెటిఆర్ లాంటి మున్సిపల్ శాఖ మంత్రి ఎప్పుడు మా అనుభవంలో లేదన్నారు. కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అందించిన సుపరిపాలన వల్ల హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ ఖ్యాతి విశ్వవ్యాప్తం చేసిన మంత్రిగా కెటిఆర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. వార్డు కార్యాలయాన్ని ప్రారంభించాలన్న కెటిఆర్ ఆలోచనల నగర పరిపాలన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దీని వల్ల పరిపాలనా ఫలాలు నగర పౌరులకు వేగంగా అందుతాయన్నారు.



శనివారం హైటెక్స్‌లో నిర్వహించిన తెలంగాణ సుపరిపాలన దినోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### నగరానికి నీరు..

హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమయ్యే ప్రతి మురుగునీటి చుక్కను ఈ యేడాది ఆగస్టు చివరి నాటికి శుద్ధి చేయాబోతున్నామని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. ఫలితంగా దేశంలోనే వంద శాతం మురుగుశుద్ధి చేసే తొలి నగరంగా హైదరాబాద్ అవతరిస్తుందని పునరుద్ఘాటించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న వార్డు కార్యాలయాల సిబ్బందితో హైటెక్స్‌లో ఇంటరాక్షన్ సెషన్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎండి దానకిషోర్‌తో పాటు ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు. మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ నగరంలో తాగునీటి కష్టాలు ఉండేదని, స్వరాష్ట్రంలో ఆ బాధలన్ని తొలగిపోయాయన్నారు. జలమండలి ఆధ్వర్యంలో రూ.3866 కోట్లతో కొత్తగా 31 ఎస్‌టిపిలు నిర్మిస్తున్నామన్నారు. ఇవి అందుబాటులోకి వస్తే మురుగు శుద్ధి సామర్థ్యం రెండు వేల ఎంఎల్‌డిలకు చేరుతుందన్నారు. దేశ ఆర్థిక రాజధాని ముంబాయిలో తొమ్మిది శాతం మాత్రమే మురుగుశుద్ధి చేస్తున్నారన్నారు.

## టీమిండియా కమ్‌బ్యాక్

రెండో ఇన్నింగ్స్‌లో 164 పరుగులు

లక్ష్యఛేదనకు 280 మాత్రమే..

**లండన్, జూన్ 10 :** ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో తొలిరెండురోజులు ఆస్ట్రేలియా ఆధిపత్యం చూపిస్తే ఆ తర్వాత రెండురోజుల్లో భారత్‌కమ్‌బ్యాక్‌చేసింది. 444 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్ నాలుగోరోజు ఆటముగిసేసమయానికి రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 164 పరుగులుచేసిది. భారత్ విజయం సాధించలంటే చివరిరోజు ఆటలో 280 పరుగులుచేయాల్సి ఉంది. చేతిలో ఏడు వికెట్లు ఉన్నాయి. ప్రస్తుతం కోహ్లీ 60 బంతుల్లో 44 పరుగులుచేసి బ్యాటింగ్ సాగిస్తున్నాడు. అజింక్యా రహానె 59 బంతుల్లో 20 పరుగులుచేసి బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. రోహిత్‌శర్మ 43పరుగులతో రాణించాడు. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్,గిల్‌లు శుభారంభంచేసారు. రోహిత్‌ఫోర్ల వర్షంకురిపించాడు. భారత్ ఓవర్‌కు ఆరుపరుగులుచొప2న రాబట్టింది. అయితే థర్డ్ అంపైర్‌ఇచ్చిన వివాదాస్పద నిర్ణయం కారణంగా గిల్ ఔట్ అయ్యాడు. ఇక పుజారా లేనిషాట్‌కోసం వెళ్లి 27 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. వెంటవెంటనే వికెట్లుకోల్పోవడంతో టీమిండియా మరోసారి కుప్పకూలుతుందా అనే అనుమానంఅభిమానుల్లో కలిగింది. అయితే ఈదశలోక్రీజులో ఉన్న కోహ్లీ రహానె



టీమిండియా ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. ఇద్దరూ మరో వికెట్‌పడకుండా జాగ్రత్తపడ్డారు. ఇద్దరూ అజేయమైన నాలుగో వికెట్‌కు 71 పరుగులుజోడించారు. దాంతోభారత్‌మరోసారి లక్ష్యంవైపు కదిలింది. చివరిరోజుకూడా వీరిద్దరూ ఇలాగే ఆడితే భారత్ విజయం ఖాయం. చేయాల్సింది మరో 280 పరుగులు మాత్రమేకాగా 90 ఓవర్లు ఉన్నాయి. ఓవర్‌కు 3 పరుగులుసాధిస్తేచాలు. అయితే వికెట్లు నష్టపోకుండా జాగ్రత్తగా కొనసాగాలి. భారత్ ఈమ్యాచ్లఓ విజయం సాధిస్తే ఐసిసి నిర్వహించిన అన్ని టోర్నీల్లో నెగ్గిన తొలిజట్టుగా నిలుస్తుంది. ఇప్పటికే భారత్ వన్డే టి20 ఛాంపియన్స్ ట్రోఫీలను నెగ్గింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను నెగ్గితే అన్ని ఐసిసి టైటిల్స్‌నెగ్గిన జట్టుగా నిలుస్తుంది ఒకవేళ ఆస్ట్రేలియా నెగ్గితే అపుడు ఆసీస్‌కు ఆ ఘనత అందుతుంది.

## మార్కెట్లోకి ముడి శెనగపప్పు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** కేంద్రం వద్ద భారీ మొత్తంలో శనగలు (చనా) నిల్వలు ఉన్న కారణంగా వాటిని పప్పుగా మార్చి రిటైల్ మార్కెట్లో సరఫరా చేయాలని నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్) నిర్ణయించింది. మార్కెటింగ్ ఫేడరేషన్ వద్ద ఉన్న నిల్వల్లో 20 శాతం ముడి శనగలను పప్పుగా (శనగ పప్పు) మార్చడం ద్వారా భారీగా ఆదాయం సమకూర్చుకోవచ్చని అంచనా వేస్తోంది. ప్రస్తుతానికి మార్కెటింగ్ ఫెడరేషన్ వద్ద దాదాపు 3.6 మిలియన్ టన్నుల శనగలు నిల్వ ఉన్నాయి. ఇవి రికార్డు స్థాయిలో ఉత్పత్తి కావడం, అలాగే గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ సేకరణ కూడా ఎక్కువగా ఉండటం వల్ల శనగల నిర్వలు ఖరీగా పేరుకుపోయాయి.

## కుటుంబ సభ్యుల సమక్షంలో వరుణ్‌తేజ్, లావణ్యత్రిపాఠిల ఎంగేజ్‌మెంట్





మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్, యువనటి లావణ్యత్రిపాఠి ఎంగేజ్‌మెంట్ కుటుంబసభ్యుల సమక్షంలో హైదరాబాద్ మణికొండలోని నాగబాబు నివాసంలో వైభవంగా జరిగింది. గతంలో మిస్టర్, అంతరిక్షం సినిమాలో వీరిద్దరూ కలిసి నటించారు. ఫైనల్‌గా వీరిద్దరూ ఒకటి కావటంతో అటు మెగాఫ్యామిలీ ఫ్యాన్స్‌తోపాటు ప్రేక్షకులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జరిగిన వరుణ్, లావణ్యల ఎంగేజ్‌మెంట్‌కి నాగబాబు తల్లి అంజనాదేవి, చిరంజీవి కుటుంబ సభ్యులు, పవన్‌కల్యాణ్, రామ్‌చరణ్ కుటుంబ సభ్యులు, అల్లు అరవింద్ కుటుంబ సభ్యులు, అల్లు అర్జున్ కుటుంబ సభ్యులు, అల్లు బాబీ కుటుంబ సభులతోపాటు అల్లు శిరీష్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సాయి ధరమ్‌తేజ్ , వైష్ణవ్‌తేజ్, సుస్మిత కొణిదెదల, ఆమె కుటుంబం, శ్రీజ కొణిదెల, పలువురు ఈ వేడుకు విచ్చేసి ఆశీర్వదించారు. వీరి పెళ్లి తేదీ ఇంకా ఖరారు కాలేదు.. కాగా ఫౌండ్ మై లవ్ అంటూ వరుణ్ తేజ్ పోస్ట్ చేసిన వారి ఎంగేజ్‌మెంట్ పిక్స్‌ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## రాష్ట్రపతిని కలిసిన సమంత, వరుణ్ ధావన్



టాలీవుడ్ స్టార్ నటి సమంత రూత్ ప్రభు ప్రస్తుతం ది ఫ్యామిలీ మ్యాన్ దర్శక ద్వయం రాజ్ అండ్ డికె దర్శకత్వం వహిస్తున్న సిటాడెల్ ఇండియన్ ఇన్‌స్టాల్ మెంట్‌లో నటిస్తోంది.. ది ఫ్యా మిలీ మ్యాన్ సీజన్2లో తన బోల్డ్ రోల్‌లో నటించిన సమంతకు అందరి నుంచి ప్రశంసలు దక్కాయి.. అందుకే సిటాడెల్‌పై ఆమె అభిమానులతోపాటు ప్రేక్షకుల్లో కూడ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. సిటాడెల్ ఇండియన్ వెర్షన్‌లో బాలీవుడ్‌స్టార్ హీరో వరుణ్‌ధావన్ కూడ మరోప్రధాన పాత్రలో నటించారు. ఇదిలా ఉండగా ఇటీవల వరుణ్‌ధావన్, సమంత వీరిద్దరూ దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు.. ప్రస్తుతం ఆమె సెర్బియాలో ఉఆన్నరు. కాగా ఆమెతో కలిసి దిగిన ఫొటోను వరుణ్‌ధావన్ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. భారత రాష్ట్రపతిని కలవటం సిటాడెల్ టీమ్‌కు దక్కిన విశేషమని వరుణ్ పోస్ట్‌చేశారు. ప్రస్తుతం ఈఫొటో సోషల్‌మీడియాలో సంచలనం సృష్టిస్తోంది.. ఇక సిటాడెల్‌తోపాటు, ఆటు విజయ్ దేవరకొండ హీరోగా శివ నిర్వాణ తీస్తున్న ఖుషి మూవీలో సమంత నటిస్తోంది..

## 'అర్ధమైందా అరుణ్‌కుమార్'

పోటీ ప్రపంచంలో అందరూ ఉరుకులు పరుగులు మీదుంటారు.. కానీ ఇవేమీ తెలియని ఓ కుర్రాడు.. జీవితంలో ఏదోసాధించాలనే సంకల్పంతో సిటీలోకి అడుగుపెడతాడు.. అతని పేరే అరుణ్‌కుమార్.. తను కోరుకున్న జీవితాన్ని సాధించాలనుకుని ఇంటర్న్ షిప్ ఉద్యోగంతో హైదరాబాద్‌లోకి అడుగుపెడతాడు.. అయితే అక్కడునన తన కొలీగ్స్ మాత్రం ఇటంర్న్‌షిప్ ఉద్యోగి అంటే ఫ్యూన్ కాని ఫ్యూన్ అనేలా అన్నీ పనులు తనతో చేయిస్తారు. ఏదైనా ఆఫీసు పనిచెప్పమని అడిగిన ప్రతి




సారి అంత ఈజీగా నీకేది దొరకదు అర్ధమైందా? అని అందరూ చెబుతుంటారు.. ఇలాంటి పరిస్థితుల నుంచి ఆ యువకుడు ఎలా బయటపడ్డాడనేది తెలుసుకోవాలంటే జూన్ 30న తెలుగు ఓటిటి 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతున్న వెబ్‌సిరీస్ 'అర్ధమైందా అరుణ్‌కుమార్'ను చూడాల్సిందే అంటున్నారు మేకర్స్.శనివారం దీనికి సంబంధించిన టీజర్‌ను విడుదలచేశారు.. ఇందులో ఓ ఇంటర్న్ బాధలను చూపించారు.. అతనొక్కడే కాదు సిటీలో అలాంటి ఇంటర్న్లు బాధలు ఎలా ఉంటాయనే కాన్సెప్ట్‌తో రూపొందిన సిరీస్ ఇది.. హర్షిత్‌రెడ్డి తనదైన నటనతో మెప్పించాడని టీజర్‌ను చూస్తుంటే తెలుసోంది.. ఈ వెబ్‌సిరీస్‌ను ఆరె స్టూడియోస్, లాఫింగ్ కౌ ప్రొడక్షన్స్ బ్యానర్లు రూపొందించాయి.. ఈ సిరీస్‌లో అనసూయ శర్మ, తేజస్వి మడివాడ తదితరులు ప్రధానపాత్రల్లో నటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ ప్రపంచంలో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న ఉద్యోగులక కనెక్ట్ అయ్యే కథాంశమని అన్నారు. జూన్ 30నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్‌కానుంది.

# బాబీ డైరెక్షన్‌లో 'ఎన్‌బికె 109' ప్రారంభం

గాడ్ ఆఫ్‌మాసెస్ నందమూరి బాలకృష్ణ భార్లీ బ్లాక్ బస్టర్లను అందిస్తూ తన అభిమానులనుఎంతగానో అలరిస్తున్నారు. ఇపుడు ఆయన మరో బ్లాక్‌బస్టర్‌అందించాలని, ఓ భారీ యాక్షన్ చిత్రం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో చేతులు కలిపారు.. బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ భారీ మొదటి షాట్‌కు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. ఈసినిమా కథ ఎలా ఉండబోతుందో తెలిసేలా కాన్సె ప్ట్ పోస్టర్‌ను యూనిట్ విడుదలచేసింది.. మద్యం సీసా, గొడ్డలి, ఇతర పదునైన ఆయుధాలతో కథనాయకుడి పాత్ర ఎంత శక్తివం తంగా ఉండబోతుందో తెలిపారు. కాన్సెప్ట్ పోస్టర్‌తోనే ఈసినిమాపై అభిమానుల్లో అంచనాలు పెరిగేలా







చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. నందమూరి బాలకృష్ణ, బాబీ కొల్లి, సూర్యదేవర నాగవంశీ పూజా కార్యక్రమాలను నిర్వహించి సినిమాను అధికారి కంగా ప్రక టించి చిత్రం పనులు ప్రారంభించార.. బాలకృష్ణ పుట్టినరోజు (జూన్10) సందర్భంగా నిర్వహించిన పూజాకార్యక్రమంలో స్క్రిప్టును బడామాస్ డైరెక్టర్ వివి వినాయక్ తన చేతులమీదుగా యూనిట్‌కు అందజేశారు.. దక్షిణకొరియా గౌరవ కౌన్సిల్ జనరల్ చుక్కపల్లి సురేష్ ముహూర్తపు షాట్‌కు క్లాప్ ఇచ్చారు. విజయవంతమైన దర్శకుడు గోపీచంద్‌మలినేని కెమెరా స్విచ్చాన్‌చేశారు. చేసింది యూనిట్. వయలెన్స్ కా విజిటింగ్‌కార్డ్ అనే లైన్‌తో ఈసినిమా ఎలా ఉండబోతుందో వివరించారు. అలాగే ప్రపంచానికి అతను తెలుసు కానీన అతని ప్రపంచం ఎవరికీ తెలియదు. అంటూ పోస్టర్‌పై రాసిఉన్న సినిమా ట్యాగ్‌లైన్ ఆకట్టుకుంటోంది.. ఈ రెండు లైన్స్‌తోసినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది యూనిట్. అభిమానులకు, సినీ ప్రియులకు థియేటర్లలో గొప్ప అనుభూతిని ఇచ్చేసినిమా అవుతుం దని యూనిట్ చెబుతోంది.. ఈచిత్రాన్ని 2024 ప్రారంభంలో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు..

## దసరాకు 'భగవంత్ కేసరి' మామూలుగా ఉండదు: అనిల్ రావిపూడి

ఫస్ట్ ప్రమోషనల్ క్యాంపెయిన్, టైటిల్ రివీల్ గ్రాండ్‌గా జరిగి భారీ విజయాన్ని సాధించింది. ఇపుడు మరో బిగ్‌ట్రీట్ వచ్చింది. గాడ్ ఆఫ్‌మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, షైన్‌స్క్రీన్స్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్స్ సాహు గారపాటి, హరీష్‌పెద్ది కాంబి నేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'భగవంత్ కేసరి'..టైటిల్ పోస్టర్ రెండు రోజుల క్రితం విడుదలై టెర్రిఫిక్ రెస్పాన్స్ అందుకుంది..





బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభా కాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఈచిత్రం టీజర్ ను లాంచ్ చేశారు.. టీజర్ ప్రపంచ వ్యాప్తంగా 108ప్లస్ థియేటర్లలో స్క్రీన్ చేశారు. టీజర్‌ను పెద్దస్క్రీన్‌లపై చూడటం అభిమా నులకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది.. భగవంత్ కేసరి పాత్రలో బాలకృష్ణ పవర్‌ప్యాక్డ్ పాత్రలో ప్రజెట్ చేసింది టీజర్.. రాజు అహంకారానికి , మొండివాడికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బాలకృష్ణ వివరిం చటంతో టీజర్ ప్రారంభమైంది.. అర్జున్ రాంపాల్‌ను రూలర్‌గా పరిచయం చేయగా, బాలకృష్ణను మొండివాడిగా చూపించారు.. అడవి బిడ్డ... నేలకొండ భగవంత్ కేసరి అని తనను తాను పరిచయం చేసుకున్నారు బాలయ్య..టీజర్ ఊహకు మించి ఉంది.. భగవంత్ కేసరి కచ్చితంగా సాధారణ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌కాదని, టీజర్ ద్వారా తెలుస్తోంది.. బాలకృష్ణను మునుపెన్నడూ చూడని పాత్రలో అనిల్ రావిపూడి చూపించారు.. గెటప్ నుంచి క్యారెక్టరైజేషన్ వరకు పూర్తి భిన్నంగాఉంది.. బాలకృష్ణమాస్, ఆరోగెన్స్, కూల్ నెస్ కూడ టీజర్‌లో చూపించారు.. హిందీ, తెలంగాణ యాసలో బాలకృష్ణ చెప్పిన డైలాగులు దద్ద రిల్లాయి... థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈసందర్భంగా దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లా డారు.. నటసింహ బాలకృష్ణగారికి జన్మదినశుభాకాంక్షలు అని తెలిపారు. అభిమానులతో పాటు తెలుగు సినిమాను ప్రేమించే ప్రేక్షకులందరూ ఈసినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తార న్నారు. బాలకృష్ణ గారు అద్భు తంగా పెర్ఫార్మ్‌చేశారన్నారు.. భగవంత్ కేసరి నా కెరీర్‌లో గుర్తుండి పోయే సినిమా అవుతుందన్నారు. రామ్‌ప్రసాద్‌గారు అద్భుతమైన విజువల్స్ అందించారని అన్నారు.. ఇది బిగినింగ్ మాత్రమే ముందు ముందు చాలా వస్తాయన్నారు.. కార్యక్రమంలో అర్జున్ రాంపాల్, నిర్మాత సాహుగారపాటి, నిర్మాత హరీష్ పెద్ది మాట్లాడుతూ ఇది శాంపిల్ మాత్రమే అని, ఈ దసరాకు అందరినీ ఉత్సాహపరుస్తామని అన్నారు.కార్యక్రమంలో డిఒపి రామ్‌ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈచిత్రం షూటింగ్ హైదరా బాద్‌లో జరుగుతోంది.. ఇందులో కోర్ టీం పాల్గొంటోంది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది. ఈ చిత్రం దసరా పండక్కి థియేటర్లలో రాబోతోంది.

## మాతంగులు జీవితాల ఆధారంగా



శ్రీకృష్ణార్జున మూవీ మేకర్స్ బ్యానర్‌లో పెదారికట్ల చెన్నెబోయిన నరసమ్మ వెంకటేశ్వర్లు యాదవ్ నిర్మాతగా, సివిఎస్‌ఎం వెంకట్ రవీంద్రనాథ్ ఎంఎస్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ మొదటి చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. గతంలోగ్రామాల్లో మాతంగులుగా జీవిస్తున్నవారి జీవితాలను ఆధారంగా ఒక కథను తీసుకుని హారర్ థ్రిల్లర్ జోడించి 'టెర్రర్ ద వే ఆఫ్ డెవిల్' అనేచిత్రం నిర్మిస్తు న్నారు. మొదటి షెడ్యూ ల్ పూర్తి చేసుకున్న సందర్భంగా విలేకరులతో యూనిట్ సభ్యులు మాట్లాడారు. ఈ షెడ్యూల్‌లో ప్రముఖ దర్శకుడు, నటుడు రవిబాబు ఒక మాంత్రి కుడు పాత్రలో కన్పిస్తారని, ఈచిత్రంలో ముగ్గురు కొత్త అమ్మాయిలు హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారని తెలిపారు.. రెండో షెడ్యూల్ జూన్ 12 నుంచి ప్రారంభం అవుతుందని ఈ షెడ్యూల్‌లో ప్రముఖ విలన్ పాత్రధారి సత్యప్రకాష్, కమెడియన్ చిత్రం శీను, జబర్దస్త్ టీం, జూనియర్ రాజశేఖర్ , ప్రేమకథ చిత్రం ఫేం సైదులు నటించనున్నారని దర్శకుడు సివిఎస్‌ఎం వెంకట్ రవీంద్రనాథ్ ఎంఎస్ తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, ఈ చిత్రం కన్నడ, తెలుగు భాషల్లో ఏకకాలంలో నిర్మితం అవుతుందని తెలిపారు. ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని అన్నారు.



న్యూఈవెంట్ పిక్: యంగ్ హీరో శర్వానంద్, రక్షితల వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు



న్యూ ఫొటో షూట్ ఈషా రెబ్బా

## ప్రేక్షకులకు ధన్యవాదాలు..

సూర్యదేవర నాగవంశీ, మారుతీ టీమ్ సమర్పణలో ఐవీవై ప్రొడక్షన్స్ నిర్మించిన కుటుంబ కథాచిత్రం 'ఇంటింటి రామాయణం'.. వెంకట్ ఉప్పటూరి, గోపీచంద్ యిన్నమూరి నిర్మాతలు.. రాహుల్ రామకృష్ణ నవ్యస్వామి, నరేష్, సురభి ప్రభావతి, గంగవ్వ ప్రధానపాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి సురేష్ నరెడ్ల దర్శకత్వం వహించారు. కల్యాణ్ మాలిక్ సంగీతం అందించారు. గ్రామీణ నేపథ్యంలోమధ్యతరగతి కుటుంబ కథగా తెరకెక్కింది.. ఈచిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తున్న నేపథ్యంలో యూనిట్ శనివారం



మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు మాట్లాడుతూ, నిన్ననే ఇంటింటి రామాయణం సినిమా థియేటర్లలో విడుదలైందన్నారు. ప్రేక్షకులందరూ సినిమాను స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఎమోషనల్ సీన్స్‌కు కనెక్ట్ అవుతున్నారని అన్నారు.. సంధ్య థియేటర్‌లో షో చూడటానికి వెళ్లామని, ప్రేక్షకుల స్పందన చూసి చాలా ఆనందం కల్గిందన్నారు. అందరూ ప్రశంసిస్తున్నారని తెలిపారు. మానవ సంబంధాల మీద నడిచే సినిమా అని, మనుషులు పరిస్థితులను బట్టి ఎలా మారతారు? వారి నిజ స్వరూపాపాలు ఎలా బయటకు వస్తాయి? అనేది ఈసినిమాలోచూపించామని అన్నారు. నటి నవ్యస్వామి, నటుడు అంజి, నటి కవిత, బాలనటి చైత్ర తదితరులు మాట్లాడారు.

# మెరిసే చర్మం కోసం ..



మచ్చల్లేని మెరిసే, మృదువైన చర్మం కావాలని ఎవరి కుండదు? కానీ ఇది ఖరీదైన క్రీములు, పూతల తోనే రాదు. లోపల్నుంచీ పోషణ కావాలి. కాబట్టి, వీటిన ఆహారంలో తప్పక చేర్చుకోండి.

**చియా..** ఒమెగా ఫ్యాటీ ఆసిడ్లు ఎక్కువ. దీనిలోని పోషకాలు చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కొలాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మంపై ముడతలు రాకుండా అడ్డుకుంటాయి.



**అల్లం..** దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. ఇవి చర్మపొరల్ని స్థాయులనే కాదు. చర్మంలో నూనె ఉత్పత్తినీ తగ్గిస్తుంది. ఇక మొటిమలకు తావేది?

**డార్క్ చాక్లెట్..** పాలీఫినాల్స్, ఫ్లావనాల్స్ ఇకా ఇతర యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో పుష్కలం. ఇవి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడమే కాకుండా వృద్ధాప్య ఛాయలను నెమ్మదింపజేస్తాయి.



**అవిసెలు :** ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలం. చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంలో సాయపడతాయివి. జిడ్డు చర్మం ఉన్నవారికి దివ్యౌషధం. టీ, పండ్ల రసాలు, స్మూతీల్లో దీన్ని చేర్చుకోండి. రక్తంలో చక్కెర




ఆరోగ్యవంతం చేయడమే కాక అలర్జీల నుంచీ కాపాడతాయి.

**అవకాడో..** ముడతలు, పిగ్మెంటేషన్ బాధిస్తున్నాయా? దీన్ని తెచ్చేసుకోండి. దీనిలో ఎక్కువ మొత్తంలో ఉండే మోనోశాచ్యు రేటెడ్ కొవ్వులు చర్మానికి ఆరోగ్యాన్నిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. ❑



# ఎంతోమంది గృహిణులకు ఉపాధినిస్తూ..

కొత్తగా ప్రయత్నించడానికి వయసు అడ్డుకాదని ఆ అమ్మ అభిప్రాయం. చేసేది ఏదైనా ప్రకృతికీ.. చుట్టూ ఉన్నవారికీ సాయపడాలన్నది కూతురి భావన. ఇద్దరూ కలిసి ప్రారంభించిన వ్యాపారం విజయవంతమవడమే కాదు.. ఎంతోమంది గృహిణులకీ ఉపాధినిస్తోంది. మీనాక్షి, ఐశ్వర్యల ప్రయాణమేంటో తెలుసుకుందాం.



వృథాని అందమైన వస్తువులుగా మలచడంలో మీనాక్షి జావర్‌ది అందెవేసిన చేయి. అత్తగారితో కలిసి వృథా వస్త్రాలు, పాత్రలను గృహాలంకరణ వస్తువులుగా తీర్చిదిద్దేవారు. ఈమె కూతురు ఐశ్వర్య డిజైనింగ్‌లో బ్యాచిలర్స్ పూర్తి చేసింది. వీళ్లది రాజస్థాన్‌లోని కోటా. అమ్మ చేతి మాయ చూసిన ఐశ్వర్యకి 'సస్టెయినబుల్ బ్రాండ్ ప్రారంభించాదలనిపించింది. అమ్మ, బామ్మ చేతి పనితనం చిన్నతనం నుంచీ చూస్తున్నా. వాళ్ల గొప్పతనం మాత్రం ప్రాజెక్టు సమయంలో తెలిసింది. నేను చదివింది కర్ణాటకలో, ప్రాజెక్టు పనిలో భాగంగా బీదర్ వెళ్లా. అప్పుడు ఎంతోమంది గృహిణులు పాత వస్తువులు, వస్త్రాలను అందమైన కళాకృతులుగా తీర్చిదిద్దడం గమనించా. వాళ్ల సృజనాత్మకత చూసి ఆశ్చర్యమేసింది. వాటిని ప్రపంచానికి అందించే వేదిక ఉంటే బాగుండేది అనిపించింది. అప్పుడే అమ్మ ప్రతిభ ఇంటికే పరిమితమైందే అనిపించింది. గృహిణుల చేతుల్లో దాగున్న ఈ మ్యాజిక్‌ని ప్రపంచానికి పరిచయం చేయాలనుకున్నా' అంటుంది ఐశ్వర్య. అమ్మతో తన ఆలోచన పంచుకొని, చేయి కలపమంది. అందరూ 'ఈ వయసులోనా?' అన్నా మీనాక్షి మాత్రం 'ఇన్నేళ్లు కుటుంబాన్ని నడిపించా. ఇప్పుడైనా నచ్చింది ఎందుకు ప్రయత్నించకూడదు? అయినా ఏదైనా చేయడానికి వయసుతో పనేముంది అనుకొని ముందుకే సాగారు. అలా 2019లో 'ఏకత్ర మొదలైంది. వెబ్‌సైట్ ప్రారంభించి ప్రకృతిలో త్వరగా కలిసిపోయే పేపర్, వస్త్రాలతో చేసిన, అప్‌సైకిల్డ్ వస్తువులను అమ్ముతున్నారు. దీన్ని గమనించిన 'ఫ్యాబ్ ఇండియా' వీళ్లకో భారీ ఆర్డర్ ఇచ్చింది. తమ ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి అందమైన పేపర్, వస్త్ర బ్యాగులను రూపొందించమంది. విజయవంతంగా పూర్తిచేయడంతో పేరుతోపాటు కలిసి పనిచేసే అవకాశం దక్కించుకున్నారు. అలా వ్యాపారం పెరిగింది.

ఉద్యోగం చేస్తూనే వెబ్‌సైట్ వ్యవహారాలన్నీ ఐశ్వర్య చూసుకునేది. తయారీ, పంపిణీ వంటివి మీనాక్షి బాధ్యతలు. మనమే ఎదిగితే ఏం లాభం? నలుగురికీ సాయమవ్వాలిగా అన్న ఆలోచన వచ్చింది. మీనాక్షికి. దీంతో చుట్టుపక్కల గృహిణులతో మాట్లాడి, వారికి శిక్షణిచ్చారు. వాళ్ల తయారు చేసినవాటినీ వెబ్‌సైట్ ఉంచడం మొదలుపెట్టారు. వ్యాపారం విస్తరిస్తుండటంతో ఐశ్వర్య 2021లో ఉద్యోగాన్నీ వదిలేసి, పూర్తిగా దీనిపైనే దృష్టిపెట్టింది. నలుగురితో మొదలై ఇప్పుడు ఆ సంఖ్య 32 మందికి చేరింది. చిన్నముక్కలనీ తిరిగి అప్‌సైకిల్ చేస్తాం. ఇప్పటివరకూ 75 వేలకుపైగా మీటర్ల వస్త్రాన్ని అప్‌సైకిల్ చేశాం. ఇదే పెట్టుబడి దారుల్నీ ఆకర్షిస్తోందనే వీళ్ల వ్యాపారం కోట్లకు చేరుకుంది. షార్క్‌ట్యాంక్ నుంచి రూ.20లక్షలు పెట్టుబడీ దక్కించుకుంది. ❑

# ఇప్పుడే ఎందుకనుకుంటున్నారా?

చాలామంది పిల్లలకు ఏవైనా పనులు నేర్పించాలంటే నెమ్మదిగా వాళ్లే నేర్చుకుంటారులే అనేస్తారు. కానీ జీవన నైపుణ్యాలు నేర్చుకోడానికి ఎదిగే వయసే సరైన సమయమట. వారికి 12 ఏళ్లు వచ్చేలోపు ఈ అలవాట్లు నేర్పించాలంటున్నారు నిపుణులు.



- స్టవ్ మీద చేసే వంటలు కాకపోయినా కనీసం శాండ్‌విచ్‌లు షేక్‌లు వంటివి వారే స్వయంగా తయారుచేసుకునేలా ఉండాలి.
- నిద్ర లేవగానే బెడ్‌షీట్లు మడత పెట్టుకోవటం. వాళ్ల వస్తువులు సర్దుకోవం, గదిని శుభ్రం చేసుకోవటం వంటివి తెలిసుండాలి. అలానే రోజూ ప్రయాణించే మార్గాలు, ఇంటి నుంచి స్కూలుకి వెళ్లే మార్గం గుర్తుంచుకోగలగాలి.
- కనీస అవసరాలైన పాలు, పెరుగు, కిరాణా సామాన్లు వంటి కనీస వస్తువులను దగ్గరలోని దుకాణాల నుంచి తీసుకొచ్చే నైపుణ్యం ఉండాలి. అలానే అపాయాలప్పుడు ప్రాథమిక చికిత్స అందించే వస్తువులు, మందుల గురించి తెలుసుకొని ఉంటే మంచిది. పెద్దవాళ్లు సమయానికి లేకపోతే వాళ్లే చికిత్స చేసుకుంటారు.
- ఒక్కొక్కసారి మనకు ఏదైనా పనిపడి బయటకెళ్లే సందర్భం రావొచ్చు. ఇంట్లోఎవరు ఉన్నా, లేకపోయినా సరే తన కన్నా చిన్నవాళ్లను చూసుకునే నైపుణ్యం పెద్ద పిల్లలకు రావాలి. అలానే వాళ్ల అభిప్రాయాలు, ఆలోచనలు ఎదుటివారికి స్పష్టంగా చెప్పగలిగేనేర్పు ఉండాలి.
- ఈ వయసు కల్లా పిల్లలు సొంతంగా వాళ్ల హోం వర్క్ వాళ్లే చేసుకునేలా ఉండాలి. ఏవైనా సందేహాలు వస్తే తీర్చొచ్చు. అంతేకాని వాళ్ల పని కూడా మీరే చేయకూడదు. అంతేకాదు. కుటుంబంలో కనీసపం ఒకరిద్దరివైనా ఫోన్ నంబర్లు కంఠత వచ్చేలా చూడాలి. అప్పుడే తెలియని ప్రదేశాల్లోకి వెళ్లినప్పుడు ఇవి ఉపయోగపడతాయి. అలానే ఏవి సురక్షిత ప్రాంతాల్లో, ఏవి కావో వాళ్లకు కనీస అవగాహన ఉండాలి. అప్పుడే ప్రమాదాల బారిన పడకుండా ఉంటాయి.

# ఏకాగ్రత పెరుగుతుంది

రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడవాలా.. మనసు ప్రశాంతంగా ఉండాలా.. మేను మెరిసిపోవాలా.. ఆరోగ్యమూ కావలంటారా.. అయితే ఉదయం లేవగానే ఈ యోగాసనాలు వేయడానికి ప్రయత్నించండి. అన్నీ మీ సొంతమవుతాయి.



**ధ్యానం:** ఐదు నిమిషాలపాటు కళ్లు మూసుకుని ధ్యానం చేయండి. ఇలా రోజు చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. మనసు ప్రశాంతంగా మారుతుంది.

**చైల్డ్ పోజ్:** మ్యాట్‌పై మోకాళ్లను మడిచి పాదాలు పిరుదులను తాకేలా కూర్చోవాలి. ముందుకు వంటి చేతులు, తలను భూమికి తాకిస్తూ గాలి పీల్చుకోవాలి. ఈ స్థితిలో మీరు ఉండగలిగినంత సేపు ఉండాలి. ఆ తర్వాత పైకి లేచే క్రమంలో గాలిని బయటకు వదలాటి. ఇలా కనీసం అయిదే నుంచి పదిసార్లు చేయాలి. ఇలా చేయడం వల్ల పొట్ట తగ్గుతుంది. చర్మం కాంతులీనుతుంది.

**క్యాట్ కౌ..** రెండు పీలు స్తూ, పొట్టను లోపలివైపున కు లాగాలి. ఇప్పుడు గాలి వదులుతూ తలను పైకి లేపాలి ఇలా ఇరవై సార్లు చేయాలి. ఈ ఆసనం వేయడం వల్ల మెడ భుజాలు, వెన్ను కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. నాడులు ఉత్తేజంగా మారతాయి. చాలాసేపు కూర్చొని పనిచేసేవారు దీన్ని ప్రయత్నిస్తే మంచిది. ❑

# వేడి దాహానికి సబ్జా

వేడి దాహం.. నీరసం, నిస్సత్తువ వీటి నుంచి ఉపశమనం పొందాలన్నా.. అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలన్నా కాసిని సబ్జాగింజలు నానేయండి. పాలతో, రోజ్‌సిరప్‌తో.. నిమ్మకాయరసం పానీయాలు కలపండి, ఎండ, చెమట కారణంగా పోయిన పోషకాలని తిరిగి రాబట్టుకోండి.

## కస్టర్డ్ ఫలూదా



కావాల్సినవి : పాలు-2 కప్పులు (ఫుల్‌క్రీం మిల్క్), సబ్జా గింజలు-చెంచా, సేమియా-అరకప్పు, కస్టర్డ్ పౌడర్-రెండు చెంచాలు, తరిగిన పండ్ల ముక్కలు-రెండు కప్పులు, పంచదార-పావుకప్పు, రోజ్‌సిరప్-పావుకప్పు, ఐస్‌క్రీం-టాపింగ్‌కోసం, డ్రైఫ్రూట్స్ పలుకులు-2 చెంచాలు, టూటీఫ్రూటీ-2, చెర్రీస్-అలంకరణకు.

**తయారీ :** సబ్జా గింజలని పావుగంట నానబెట్టి నీళ్లు వడకట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాలు మరిగించుకుని, అందులో సేమియా వేసి తక్కువ మంట మీద ఉడికించుకోవాలి. పంచదార కూడా వేసి బాగా కలపాలి. ఇప్పుడు కొన్ని పచ్చిపాలలోల కస్టర్డ్ మిల్క్ పొడి వేసి ఉండల్లేకుండా కలిపి, పంచదార కలిపిన పాలల్లో వేసుకోవాలి. ఉండలు రానీయకుండా కలుపుతూ రెండు నిమిషాలు తర్వాత కట్టేయాలి. చల్లారాక ఫ్రిజ్‌లో ఉంచాలి. దానిమ్మ, అరటి, ద్రాక్ష, మామిడి వంటి పండ్ల ముక్కలని ఫలూదాలోకి ఎంచుకోవచ్చు. పొడవాటి గ్లాసుల్లో ముందు రోజ్‌సిరప్, తర్వాత సేమియా, ఆపై సబ్జాగింజలు, తర్వాత తరిగిన పండ్లముక్కలు, చివరిగా ఐస్‌క్రీం టూటీఫ్రూటీ, డ్రైఫ్రూట్ పలుకులు, చెర్రీలు వేసుకుంటే ఫలూదా సిద్ధం.

## పుచ్చకాయతో...

**కావాల్సినవి :** పుచ్చకాయ ముక్కలు-మూడు కప్పులు, సబ్జాగింజలు-చెంచా, పంచదార నాలు చెంచాలు, నల్లుప్పు-అరచెంచా, జీలకర్ర- పావుచెంచా, నీళ్లు-పావుకప్పు, పుదీనా ఆకులు-ఐదు.


**తయారీ :** సబ్జాగింజల్ని పదినిమిషాలు నాబెట్టి నీళ్లు వడకట్టుకోవాలి. మూడు కప్పుల పుచ్చకాయ ముక్కల్లో ఒక కప్పు ముక్కలని సన్నగా తరిగి పెట్టుకోవాలి. మిగిలిన పుచ్చకాయ ముక్కలు, జీలకర్ర, నల్లుప్పు, పంచదార వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు గ్లాసుల్లో పుచ్చకాయ రసం వేసుకుని కొద్దిగా పుచ్చకాయ ముక్కలు, నానబెట్టిన సబ్జాగింజలు, పుదీనా ఆకులు వేసుకుంటే ఈ పానీయం భలే రుచిగా ఉంటుంది.

## రూఅఫ్జాతో..



**కావాల్సినవి :** సబ్జాగింజలు-రెండు చెంచాలు, ఐస్‌క్యూబ్స్- తగినన్ని, చల్లటి నీళ్లు-2 గ్లాసులు, రూఅఫ్జా సిరప్-6 చెంచాలు, నిమ్మరసం-2 చెంచాలు, పుదీనా ఆకులు-ఆరు.

**తయారీ :** సబ్జాగింజల్ని శుభ్రం చేసి కడిగి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఈ గింజలు వేసి రెండుగంటలపాటు నానబెట్టుకుంటే చక్కగా ఉబ్బుతాయి. ఒక గిన్నెలో రెండు గ్లాసుల నీళ్లు, రూఅఫ్జా సిరప్ వేసి బాగా కలపాలి. ఆ తర్వాత.. సబ్జాగింజలు, నిమ్మరసం, పుదీనా ఆకులు, ఐస్‌క్యూబ్స్ వేస్తే రూ.అఫ్జా, సబ్జా గింజల పానీయం సిద్ధం. ఎండ నుంచి ఉపశమనంతోపాటు పోషకాలూ అందుతాయి.




## రోజ్‌మిల్క్‌తో...



**కావాల్సినవి :** పాలు-అరలీటరు, రూఅఫ్జా-ఆరు చెంచాలు, పంచదార-రెతడు చెంచాలు, టూటీఫ్రూటీ-మూడు చెంచాలు, క్యూబ్స్-కప్పు.

**తయారీ :** ఒక గిన్నెలో సబ్జాగింజల్ని శుభ్రం చేసి పదినిమిషాలు నానబెట్టి, నీళ్ల వడకట్టుకోవాలి. మరొక గిన్నెలో పాలు కాచి చల్చార్చి పెట్టుకోవాలి. మిక్సీలో పంచదార, రూఅఫ్జా, ఐస్‌క్యూబ్స్, కాచి చల్లార్చిన పాలు వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు గ్లాసులో ఒక చెంచా రోజ్‌సిరప్, బ్లెండ్ చేసి పెట్టుకున్న రోజ్‌మిల్క్, తగినన్ని సబ్జా గింజలు వేసి కలపాలి. పైన టూటీఫ్రూటీ ముక్కలు వేసుకుంటే రోజ్‌మిల్క్ సిద్ధం.

## సబ్జా పాయసం....



**కావాల్సినవి :** జీడిపప్పులు-అరకప్పు, సబ్జాగింజలు-రెండు చెంచాలు, పాలు-రెండు కప్పులు, పంచదార-మూడు చెంచాలు, బాదం పప్పులు-నాలుగు, యాలకులు-రెండు, నెయ్యి, చెంచా, జీడిపప్పు పలుకులు-చెంచా.

తయారీ : సబ్జా గింజలని 20 నిమిషాలపాటు నానబెట్టుకుని, నీళ్లు వడకట్టుకోవాల. బాదం, జీడిపప్పులు, యాలకులు వీటిని దోరగా వేయించి మిక్సీలో పొడికొట్టుకోవాలి. పాలు మరిగించుకుని అందులో జీడిపప్పు పొడి వేసి ఉండకట్టకుండా బాగా కలుపుకోవాలి. దీనికి పంచదార కలిపి అది కరిగాక, సబ్జా గింజలు వేసుకుని నాలుగు నిమిషాలు ఉడకనిచ్చి, స్టౌ కట్టేయాలి. ఒక చిన్న పాన్‌లో నెయ్యి వేసి వేడెక్కాక అందులో జీడిపప్పు పలుకులు వేసి దోరగా వేగాక పాలను వేసుకుని కలిపితే సబ్జా పాయసం సిద్ధం. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# ఇతరుల క్షేమం గురించి ప్రార్థించాలి..

'యెహోవా, నన్ను బాధించువారు ఎంతో విస్తరించియున్నారు. నామీదికి లేచువారు అనేకులు. దేవుని వలన అతనికి రక్షణ యేమియు దొరకదని నన్ను గూర్చి చెప్పువారు అనేకులు. యెహోవా, నీవే నాకు కేడెముగాను, నీవే నాకు అతిశయాస్పదముగాను నా తల ఎత్తువాడవుగాను ఉన్నావు. ఎలుగెత్తి నేను యెహోవాకు మొఱ్ఱపెట్టునప్పుడు ఆయన తన పరిశుద్ధ పర్వతము నుండి నాకుత్తరమిచ్చును' (కీర్తన 3:1-4). ఇది దావీదు మహారాజు అనుభవం. అవును మనం దేవుడిని విశ్వసించినప్పుడు మనకు ఎన్నో శ్రమలు వస్తాయి. మనల్ని బాధించేవారు మన చుట్టూ నిరంతరం ఉంటూనే ఉంటారు. ఇంకా చెప్పాలంటే లోకస్తుల కంటే మనకే శత్రువులు ఎక్కువగా ఉంటారు. అలాగని మనమేమీ వారిమీదకు గొడవలకు దిగము. వారే మనపైకి వస్తుంటారు. మనల్ని విమర్శించడం మాత్రమే కాదు, మనకు వ్యతిరేకంగా ఎన్నో పనులు చేస్తుంటారు. అయినా మనల్ని ద్వేషించేవారిపైకానీ, మనల్ని విమర్శించేవారిపై మనం ఎలాంటి ప్రతీకారానికి పూనుకోలేం.




పూనుకోకూడదు కూడా. మనం మౌనంగా వారి రక్షణ గురించి ప్రార్థించాలి. మన నిజక్రైస్తవ భక్తిని చూసి, వారు ఒకరోజు తప్పనిసరిగా మారుమనసును పొందుతారు. అయితే మనకు కావాల్సింది ఒకేఒక్కటి అదే సహనం, ఓర్పు. దావీదు ఎంతో యుద్ధ నేర్పరి. కొన్నివేల మందిని యుద్ధంలో హతమార్చాడు. అయినా తన బలాన్ని ఆధారం చేసుకోకుండా, శత్రువులు అతనిని బాధించినప్పుడు దేవుడికే విన్నవించుకున్నాడు. తనను బాధించేవారి నుండి రక్షించమని వేడుకున్నాడు. సొంత కుమారుడు అబ్షాలోము తండ్రిపై తిరుగుబాటు చేసి, రాజ్యాన్ని చేజిక్కించుకున్నప్పుడు దావీదు యుద్ధం చేస్తే అబ్షాలోము ఓడిపోతాడు. అయితే దావీదుకు యుద్ధం చేసి, అపారమైన ప్రాణ, ఆస్తి నష్టం చేయడానికి ఇష్టపడక, యేరుషలేంను వదిలేసి పారిపోయాడు. తర్వాత దేవుడే అబ్షాలోమును నుంచి దావీదును కాపాడాడు. దావీదుకు అనేకమంది శత్రువులు ఉన్నారు. కానీ వారి క్షేమం గుర్తించి ప్రార్థించాడు. తద్వారా నీతిమంతుడిగా, దేవుడికి ఇష్టమైన రాజుగా చరిత్రలో నిలిచిపోయాడు. మనకూ ఆదర్శప్రాయుడయ్యాడు. అన్నింటికంటే మిన్నగా యేసుక్రీస్తును సిలువలో హతమార్చినప్పుడు వారిని క్షమించమని వేడుకున్నాడు. మన శత్రువుల గురించి ప్రార్థించాలని దేవుడు మనకు ఆజ్ఞ ఇస్తున్నాడు. కాబట్టి మనం అందరినీ ప్రేమించాలి, అందరి రక్షణ గురించి ప్రార్థించడం మన కర్తవ్యం, బాధ్యత.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# నిరూపించుకోవడానికి వెనకాడొద్దు !

కార్యాలయంలో ప్రెజెంటేషన్‌లు ఇవ్వడం, సమావేశాలకి సమన్వయకర్తగా పనిచేయడం, వేదికలపై ప్రసంగించడం.. నేటి కార్పొరేట్ సంస్కృతిలో తప్పనిసరి కానీ పనిచేయడం, వేదికలపై ప్రసంగించడం.. నేటి కార్పొరేట్ సంస్కృతిలో తప్పనిసరి. కానీ చాలామంది అమ్మాయిలు బాధ్యతలు తీసుకోవడానికీ, ముందుండి నడిపించడానికీ వెనుకాడుతుంటారు. ఈ ఇబ్బందిని అధిగమించడానికి కొన్ని సూచనలు చేస్తున్నారు కెరియర్ నిపుణులు.



- మాట లతో ఆకట్టు కోవా లంటే.. మాట్లాడే అంశం పై ముందు మనకి పట్టుండాలి. కొంతసాధన చేయాలి. అప్పుడు భయపడ కుండా ముందడుగు వేయగలరు.
- మాట్లాడేటప్పుడు ఎదుటివాళ్ల దృష్టిని ఎక్కువగా ఆకర్షించేవి హావభావాలే. మనం చెప్పే విషయాలని ఎలాగూ ఒకటి.. రెండూ.. మూడు.. అంటూ పాయింట్లుగా వివరిస్తుంటాం కదా! ఆ ఒకటి.. రెండు అంటూ చేతివేళ్లనే చూపించండి. చెప్పే విషయాన్ని చేతులతో వ్యక్తపరచండి. దీనివల్ల మీరు చెప్పేది ఏదైనా సరే ఎదుటివారిదృష్టిని మరల్చనీయదు.
- సమావేశాల్లో సమన్వయకర్తగా వ్యవహరించాల్సి వచ్చినప్పుడు..కంగారెందుకు? ప్రణాళికతో ముందకెళ్లే అన్నీ క్రమ పద్ధతిలో జరిగి పోతాయి. అయితే, దీన్ని నోటిమాటగా అనుకోవద్దు. ఓ పుస్తకంలో మీరు చేయాల్సి ప్రతి పీన ప్రారంభం నుంచి చివరి వరకూ రాసుకోండి. స్నేహితుల సాయమూ తీసుకోండి. కచ్చితంగా పూర్తి చేయగలరు.
- ప్రెజెంటేషన్లు ఇచ్చేప్పుడు..అది వీలైనంత సూటిగా ఉండాలి.సింపుల్‌గా గ్రాఫిక్స్, ఇమేజ్‌లతో చూపించగలగాలి. ఇందుకు తగ్గట్లుగా సాధన చేస్తే మీరు సాధించలేనిదంటూ ఏమీ ఉండదు. ❑

# ఐపిఎల్ క్రికెట్టా.. జట్టుకు ఆడటమా?



## బిసిసిఐ కొత్తరూల్ తీసుకురావాలి: రవిశాస్త్రి


**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ టాప్ ఆర్డర్ గోరంగా విఫలం కావడంపై తీవ్ర విమర్శలువచ్చాయి. ఐపిఎల్‌లో అదరగొట్టిన కోహ్లీ, గిల్ వంటి ఆటగాళ్లు తేలిపోవడంపై టీమిండియా మాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి కఠిన వ్యాఖ్యలుచేసాడు. విరాట్ 14పరుగులుచేస్తే గిల్ 13 పరుగులకే క్రీజును వీడాడు. దీనితో బిసిసిఐముందు రవిశాస్త్రి కొన్ని ప్రతిపాదనలు తెచ్చాడు. ఆటగాళ్లు భారత జట్టుకు ఆడేందుకు ఆసక్తిగా ఉన్నారా ఫ్రాంచైజీ క్రికెట్‌ఖు మాత్రమే ఆడతారా అనే క్లాజ్‌ను ఐపిఎల్‌కాంట్రాక్టులోపొందుపరిచేవిదంగా బిసిసిఐ నిర్ణయించాలని సూచించాడు. ఆటగాళ్ల ప్రాదాన్యత ఫ్రాంచైజీ క్రికెట్టా, భారత్‌జట్టు తరపున ఆడటమా అన్న నిర్ణయం తెలపాలని కేవలం ఫ్రాంచైజీ క్రికెట్ అంటే ఇక డబ్ల్యుటిసి ఫైనల్‌గురించి మరిచిపోవాలని అన్నాడు. ఒకవేళ ఇదే ముఖ్యమని భావిస్తే బిసిసిఐ కీలకనిర్ణయం తీసుకోవాలి. అందుకోసమే ఐపిఎల్ కాంట్రాక్టులో ఒక క్లాజ్‌ను చేర్చాలని అన్నాడు. భారత్‌తరపున ఆడాల్సి వస్తే ఐపిఎల్‌నుంచి బయటకు రావాలన్న నిబంధన ఉండాలని, ఫ్రాంచైజీనుంచి అనుమతి కూడా తీసుకోవాల్సి న అవసరం ఉంటుందని, భారీ మొత్తం ఇన్వెస్ట్‌చేసి ఆటగాళ్లను కొనుగోలుచేస్తారని, కస్టోడియన్ బిసిసిఐ కాబటి తుదినిర్ణయం తీసుకోవాలని రవిశాస్త్రిసూచించాడు.

# టాలీవుడ్ డైలాగులతో అదరగొట్టిన స్టీవ్‌స్మిత్



**లండన్:** ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు మరోక్రికెటర్ ఇపుడు తోడయ్యాడు. వార్నర్ తెలుగు సినిమాల్లో పాటలకు డ్యాన్సులుచేస్తూ డైలాగులు చెపుతూఊరిస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు అదే కోవలో మరో స్టార్ స్టీవ్ స్మిత్ తయారయ్యాడు. తెలుగుసినిమాల్లోని మాస్ డైలాగులు చెపుతూ అలరించాడు. అపాయింట్‌మెంట్ లేకుండా వస్తే వెకేషన్ చూడను,లొకేషన్ చూడను. ఫ్లూటు జింకముందు ఊదు సింహం ముందుకాదు. డోంట్‌ట్రబుల్‌ది ట్రబుల్ ఇఫ్‌యు ట్రబుల్‌ది ట్రబుల్.ట్రబుల్‌ట్రబ్స్ యూ ఐయామ్‌నాట్‌ది ట్రబుల్. ఐయామ్‌ది ట్రూత్ అంటూ హీరో నందమూరి బాలకృష్ణ డైలాగులు వల్లెవేసాడు స్మిత్.కొన్ని ఎంతో స్పష్టంగా చెప్పిన స్మిత్ మరికొన్ని డైలాగులకు తడబడ్డాడు. ఓవల్‌లోజరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీచేసిన స్మిత్ ఆస్ట్రేలియా భారీ స్కోరుచేయడంలో తన వంతుపాత్రపోసించాడు. రెండో ఇన్నింగ్స్‌లోనే 19 పరుగులుచేసి వెనుదిరిగాడు.

# ఓవల్ పిచ్‌పై శార్దూల్ అసంతృప్తి



**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్ మ్యాచ్ నాలుగోరోజుకు చేరింది. ఈక్రమంలో మ్యాచ్ జరుగుతున్న కెన్నింగ్టన్ ఓవల్‌పిచ్‌పై టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్ కీలక వ్యాఖ్యలుచేసాడు. పిచ్‌ను సరిగ్గా సిద్ధంచేయలేదన్న శార్దూల్ 2021లో ఇక్కడ తాము ఆడిన పిచ్‌కంటే భిన్నంగా ఉందన్నాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 157 పరుగులతేడాతోమ్యాచ్‌గెలిచింది. అందులో శార్దూల్ రెండు ఇన్నింగ్స్‌లోనూ అర్థసెంచరీలతో రాణించాడు. ఇపుడు ఫైనల్‌పిచ్‌పై స్పందిస్తూ ఆటకొనసాగుతున్నపుడు గంతలో రోలర్లను ఉపయోగించడంతో పిచ్ ఫ్లాట్‌గా మారింది. కానీ ఈ సారి అలాజరగడంలేదు. పిచ్ అంతగా సిద్దంగా లేనట్లుతెలుస్తోంది. గత రెండురోజులను చూస్తే కాస్త ఎగుడు దిగుడుగా ఉందన్నాడు. ఐసిసి ఫైనల్ లాంటి మ్యాచ్‌ల్లో ఇదే సరైన టోటల్ స్కోర్ అని ఎవరూ చెప్పలేరన్నాడు. మంచి భాగస్వామ్యం ఉంటే చాలని 450 పరుగులైనా ఛేదించవచ్చున్నాడు. ఇక్కడ గత ఏడాది ఇంగ్లండ్ ఎక్కువ వికెట్లు కోల్పోకుండానే 400 పరుగులను ఛేదించిందని శార్దూల్ పేర్కొన్నాడు.

# ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసిన ఆసీస్

## భారత్‌ముందు 444 పరుగుల టార్గెట్



**లండన్:** ఓవల్ వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసింది. 84.3 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 270 పరుగులవద్ద ఆసీస్ డిక్లేర్‌చేసింది. దాంతోభారత్‌ముందు 444 పరుగుల భారీ టార్గెట్‌ను ఉంచింది. అలెక్స్ క్యారీ 105 బంతుల్లో ఎనిమిది ఫోర్లతో 66 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆతడికి మిచెల్ స్టార్క్ ఏడు ఫోర్లతో 41 పరుగులుచేసిమంచి సహకారం అందించాడు. ఇద్దరూ ఏడో వికెట్‌కు 93 పరుగులుజోడించారు. దాంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 400 పరుగులు దాటింది. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లుతీసాడు. ఉమేష్‌యాదవ్, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. షమీ ఒక వికెట్‌సాధించాడు. ఓవర్‌నైట్ స్కోరు నాలుగు వికెట్లకు 123 పరుగులతో నాలుగోరోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే పెద్ద షాక్ తగిలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ లబుషేన్ నాలుగోరోజు ఒక్కపరుగు చేయకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఈదశలోక్రీజులోకి వచ్చిన అలెక్స్ క్యారీ, గ్రీన్‌తో కలిసి నెమ్మదిగా ఆడాడు. దాంతో స్కోరుబోర్డు నెమ్మదిగా కదిలింది. ఈ క్రమంలో బౌలింగ్‌కు వచ్చిన జడేజా గ్రీన్‌ను ఔట్‌చేసాడు. ఇక్కడినుంచి క్యారీ తన బ్యాట్‌కుపనిచెప్పాడు. వేగంగాపరుగులుచేసాడు.లంచ్‌తర్వాతకూడా స్టార్‌వేగం తగ్గించలేదు. స్కోరుబోర్డు వేగంగా కదిలింది. బౌలింగ్ వచ్చిన షమీ మిచెల్‌స్టార్క్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికే కమిన్స్ కూడా ఔట్ అయ్యాడు. అనంతరంఆస్ట్రేలియా డిక్లేర్‌చేసింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 69.4 ఓవర్లలో 296 పరుగులుచేసి ఆలౌట్ అయింది. అజింక్యారహానె 129 బంతుల్లో 83 పరుగులుచేసాడు. శార్దూల్‌ఠాకూర్ 109 బంతుల్లో 51పరుగులుచేసి అర్థసెంచరీతో రాణించాడు.రవీంద్రజడేజా 48 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బైలర్లలో ప్యాట్‌కమిన్స్ మూడు వికెట్లుతీసాడు. బొలాండ్, గ్రీన్ స్టార్క్ తలా రెండు వికెట్లు సాధించారు. నాథన్ లయన్‌కు ఒక వికెట్ లభించింది. ప్రస్తుతం ఆస్రేల్లఇయాకు 173 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 121.3 ఓవర్లలో 469 పరుగులకు ఆలౌట్ అయింది. మహ్మద్‌సిరాజ్ నాలుగు వికెట్లతో ఆసీస్ నడ్డివిరిచాడు. షమీ, శార్దూల్‌ఠాకూర్‌లకు చెరో రెండు వికెట్లు దక్కాయి. రవీంద్రజడేజాకు ఒక వికెట్ దక్కింది. ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ 174 బంతుల్లో 163పరుగులుచేసాడు. స్టీవ్ స్మిత్ 121పరుగులుచేసి సెంచరీలతో కదం తొక్కారు. అలెక్స్ క్యారీ 48, డేవిడ్ వార్నర్ 43 పరుగులతో పర్వాలేదనిపించారు. అయితే ఇపుడు టెస్ట్‌మ్యాచ్ గెలవాలంటే భారత్ టార్గెట్ ఏకంగా 444 పరుగులు,. ఒకటిన్నర రోజులుమాత్రమే మిగిలి ఉన్నా చరిత్ర తిరగరాస్తే తప్ప భారత్ గెలిచే సూచనలు లేవు. ఓవల్‌పిచ్‌చరిత్రలో ఇప్పటివరకూ 300 సమీపంలో టార్గెట్‌ను ఏ ఒక్కజట్టు కూడా ఛేజ్‌చేయలేదు. చివరిగా 1902లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 263పరుగుల టార్గెట్‌ను ఇంగ్లండ్‌ఛేజింగ్‌చేసింది. ఆసీస్ విధించిన 444 పరుగుల టార్గెట్‌ను ఛేదించడం భారత్‌కు అత్యంత కష్టంగానే భావించాలి. టీమిండియా బ్యాటర్లు డిఫెన్సివ్‌గా ఆడితే లక్ష్యం ఛేదించే వీలులేదు. కచ్చితంగా భారత్ ఆటగాళ్లువేగం పెంచాలి. రోహిత్ ఫామ్‌లో లేకపోవడం, ఇంగ్లండ్‌లో ఆడిన అనుభవం గిల్‌కు లేకపోవడం కొంత ఆందోళనకలిగించేదే. మరోసారి పుజారా, కోహ్లీలపైనే భారత్‌బ్యాటింగ్ ఆధారపడాల్సి ఉంది. వారుకూడా ఫెయిల్ అయితే ఈమ్యాచ్‌లో భారత్ ఓటమి ఖాయం అని ఫ్యాన్స్ అంచనాలు వేస్తున్నారు.

# పెళ్లిచేసుకుంటావా గిల్?

## స్టేడియంలో యువతి ప్రపోజల్




**లండన్:** టీమిండియాలో అన్ని ఫార్మాట్లలోరాణిస్తున్న శుభ్‌మన్‌గిల్‌కు అమ్మాయిల ఫాలోయింగ్‌కూడా ఎక్కువే. తన బ్యాటింగ్‌తోప్రిన్స్ అని పేరు సంపాదించిన గిల్‌ను అమ్మాయిలు ఇపుడు తెగ ఇష్టపడుతున్నారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్ ఆడుతున్న గిల్‌కు మైదానంలోనే ఒక యువతి ప్రపోజ్‌చేసింది. నన్ను పెళ్లిచేసుకుంటావా గిల్ అంటూ ప్లకార్డును చేతబట్టుకుని మరీ ప్రదర్శించింది. ఈ అమ్మాయి చేష్టలు మొత్తం కెమేరాల్లో పడ్డాయి. డబ్ల్యుటిసి ఫైనల్‌లోభాగంగా మూడోరోజు ఈఘటన జరిగింది. యువతిప్రతిపాదనను చూసి శుభ్‌మన్‌గిల్ తెగ సిగ్గుపడిపోయాడు. అమ్మాయి ప్రపోజల్‌ప్రభావమో ఏమోకానీ తర్వాత గిల్ ఒక సునాయాస రనౌట్‌ఛాన్స్‌ను మిస్‌చేసాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో సిరాజ్ బౌలింగ్‌లో మార్నస్ లబుషేన్ ఆడిన సాట్‌నేరుగా గిల్‌చేతికి వెళ్లింది. సమన్వయ లోపంతో ఇద్దరూ బ్యాటింగ్‌వైపే పరుగెత్తారు. స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న గిల్ అది గమనించకుండా ఫీల్డర్‌లేని చోటుకు బంతిని విసిరాడు. దీనితో సులువుగా రనౌట్‌చాన్స్ మిస్ అయింది. ఐపిఎల్‌లో పరుగులు వరద పారించిన గిల్ ఇంగ్లండ్ మ్యాచ్‌లోమాత్రం తొలి ఇన్నింగ్స్‌లో స్వల్పస్కోరుకే ఔట్ అయ్యాడు. బోలాండ్ వేసిన బంతిని తప్పుగా అంచనావేసి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. 13 పరుగులుచేసి వెనుదిరిగాడు.

# గిల్ ఔట్‌పై సందేహాలు?




**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్‌లోభాగంగాఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియాకు షాక్ తగిలింది. 44 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్‌కు గిల్ రోహిత్‌లు మంచి బోణీ ఇచ్చారు. ఇద్దరూ కలిసి తొలి వికెట్‌కు 41పరుగులుజోడించారు. టీబ్రేక్‌కు ముందు టీమిండియాకు ఊహించని షాక్ తగిలింది. స్కాట్‌బోలాండ్ బౌలింగ్‌లో షాట్ ఆడే క్రమంలో గిల్ స్లిప్‌లో ఉన్న క్రికెటర్‌కు క్యాచ్‌ఇచ్చి వెనుదిరిగాడు. దీనితో టీమిండియా తొలి వికెట్ నష్టపోయింది. అయితే గిల్ ఔట్‌పై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. క్యాచ్‌తీసుకునే క్రమంలో డైవ్‌చేసిన గ్రీన్‌బంతిని అందుకున్నప్పటికీ ఫోర్స్‌కు బంతిని నేలకు తాకించినట్లు కనిపించింది. దీనితో గిల్ రివ్యూకువెళ్లాడు. అల్ట్రా ఎడ్జ్‌లో కెమేరా యాంగిల్‌పరిశీలించగా గ్రీన్ బంతిని అందుకున్నప్పటికీ నేలకు తాకినట్లు కనిపించింద.ఇ అయితేగ్రీన్‌చేతివేలు బంతికింద ఉన్నట్లు థర్డ్ అంపైర్‌మైక్‌లో చెప్పి బిగ్‌స్క్రీన్‌పై ఔట్ అని ప్రకటించారు. థర్డ్ అంపైర్‌నిర్ణయం గిల్‌తోపాటు కెప్టెన్ రోహిత్‌ను విస్తుపోయేలాచేసింది. ఫ్యాన్స్ కూడా థర్డ్ అంపైర్‌పై ట్రోల్స్ వెల్లువెత్తించారు. థర్డ్ అంపైర్ ఆసీస్ పక్షపాతి అంటూ అందుకే నాటౌట్ అని క్లియర్‌గా కనిపిస్తున్నా ఔట్ ఇచ్చాడని, కళ్లకు గంతలు కట్టుకుని తన నిర్ణయం చెప్పాడని ప్యాన్స్ విమర్శలుచేసారు రిప్ థర్డ్ అంపైర్ అంటూ వ్యాఖ్యలు పోస్టుచేసారు.

# వాణిజ్యం

# దిగివచ్చిన వంట నూనె ధరలు



**ముంబై, జూన్ 10:** ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో ప్రముఖ పాల సరఫరాదారుగా ఉన్న మదర్‌డెయిరీ, ధారా బ్రాండ్ కింద విక్రయించే ఎడిబుల్ ఆయిల్‌ల గరిష్ట రిటైల్ ధరని లీటరుకు రూ.10 తగ్గించింది. కొత్త ధరలతో స్టాక్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. వచ్చే వారం నుంచి మార్కెట్, గ్లోబల్ మార్కెట్‌లో ఎడిబుల్ ఆయిల్స్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ఎంఆర్‌పి తగ్గిందని కంపెనీ తెలిపింది. వంట నూనెలను సాధారణంగా రిటైలర్లు సీసాలు, ప్యాకెట్లపై ముద్రించిన ఎంఆర్‌పి కంటే తక్కువ ధరకు విక్రయిస్తారు. గత వారం కేంద్రం తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రధానమైన ఎడిబుల్ ఆయిల్‌ల ఎంఆర్‌పిని లీటరుకు రూ.8-12 తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఎడిబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్ బాడీలను ఆదేశించింది. అంతర్జాతీయంగా ఎడిబుల్ ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ధార ఎడిబుల్‌ఆయిల్స్ అన్ని రకాల గరిష్ట రిటైల్ ధర లీటరుకు రూ.10 తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. సవరించిన ఎంఆర్‌పి స్టాక్‌లు ఒక వారంలో మార్కెట్‌లోకి రానున్నాయని ప్రతినిధి తెలిపారు. ధారా శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ కొత్త రేటు లీటరుకు రూ.140 కాగా, ధార రిఫైండ్ రైస్ బ్రాన్ ఆయిల్ ఎంఆర్‌పి లీటరుకు రూ.160 కి తగ్గించారు. ధారి రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఎంఆర్‌పి ఇప్పుడు లీటరుకు రూ.150కి చేరింది. ధారా వేరుశనగనూనెను లీటరుకు రూ.230 ఎంఆర్‌పి చొప్పున విక్రయిస్తామని ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో రోజుకు 30 లక్షల లీటర్ల కంటే ఎక్కువ పాలను విక్రయిస్తున్న మదర్ డెయిరీ తెలిపింది. జూన్ 2న, ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా, సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ), ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఐవిపిఎ)తో సహా ప్రముఖ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆహార నూనెల రిటైల్‌ధరలను మరింత తగ్గించడంపై చర్చించారు. ప్రధాన ఎడిబుల్ ఆయిల్స్ యొక్క ఎంఆర్‌పి లీటరుకు రూ.8-12 తగ్గేలా చూసుకోవాలని, తక్షణమే అమల్లోకి వచ్చేలా చూడాలని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# డిజిటల్ చెల్లింపుల్లో ఇండియా రికార్డ్



**ముంబై, జూన్ 10:** డిజిటల్ చెల్లింపుల్లో ఇండియా టాప్‌లో నిలిచింది. రికార్డు కలెక్షన్స్ తో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. 2022 సంవత్సరంలో 89.5 మిలియన్ల డిజిటల్ లావాదేవీలతో భారత దేశం ఐదు దేశాల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. అంతేకాకుండా మొత్తం నాలుగు దేశాల లావాదేవీలను కలిపిన దాని కంటే ఎక్కువగా ఉండడం విశేషం. ఈ డేటా ప్రకారం 2022 సంవత్సరంలో భారత దేశం గ్లోబల్ రియల్ టైమ్ చెల్లింపులలో 46శాతం వాటాను సొంతం చేసుకుంది. భారత దేశంలో డిజిటల్ చెల్లింపు లావాదేవీలు ఇతర నాలుగు ప్రముఖ దేశాలతో కలిపిన దానికంటే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. డిజిటల్ చెల్లింపు ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం ఆధిపత్యం కొనసాగిస్తోందని ట్వీట్ చేసింది. ఈ జాబితాలో 29.2 మిలియన్లతో బ్రెజిల్ రెండో స్థానంలో, చైనా 17.6 మిలియన్ల లావాదేవీలతో మూడో స్థానంలోనూ నిలిచాయి. ఇక 16.5 మిలియన్లతో 4వ స్థానంలో థాయిలాండ్ ఉండగా, దక్షిణ కొరియా 8మిలియన్ల లావాదేవీలో అయిదో స్థానంలో నిలిచినట్లు డేటా పేర్కొంది.

# టాటామోటార్స్ షేర్లకు భారీ డిమాండ్





**ముంబై, జూన్ 10:** టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి (డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్) దాఖలు చేసిన తర్వాత టాటా మోటార్స్ షేర్లు పెరుగుతూ వస్తున్నాయి. ఐటి కంపెనీ టాటా టెక్నాలజీస్ ఐపిఒ కోసం డిఆర్‌హెచ్‌పి ఫైల్ చేసి సరిగ్గా మూడు నెలలైంది. ఈ మూడు నెలల్లో, టాటా మోటార్స్ షేర్ ధర ఒక్కో షేరుకు రూ.430 నుంచి రూ.562కు చేరింది. దాదాపు 30 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదుచేసింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒ వచ్చే వరకు టాటా మోటార్స్ షేర్లు పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ద్వారా వచ్చే నిధులతో టాటా మోటార్స్ బ్యాలెన్స్ బలోపేతం అయ్యే అవకాశం ఉందని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ రీసెర్చ్ హెడ్ అవినాష్ చెప్పారు. టాటా గ్రూప్ చాలా కాలంగా నిర్మించుకున్న బలమైన బ్రాండ్ ఇమేజ్ ఉన్నందున టాటా టెక్నాలజీస్ ఐటిపిలో ప్రైమరీ, సెకండరీ మార్కెట్ రెండూ బుల్లిష్‌గా కనిపిస్తున్నాయని కూడా తెలిపారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ప్రారంభించిన తర్వాత మార్కెట్ బలమైన త్రైమాసిక సంఖ్యలను ఆశిస్తున్నందున టాటా మోటార్స్ షేర్లలో అప్‌ట్రెండ్ కొనసాగవచ్చుని ఆయన అన్నారు. టాటా టెక్నాలజీస్ తన ఐపిఒ కోసం 9 మార్చి 2023న సెబికి డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసింది. 9.571 కోట్ల షేర్లను విక్రయించడానికి, దాని పెయిడ్-అప్ షేర్ కేపిటల్‌లో దాదాపు 23.6శాతాన్ని ఆఫర్ ఫర్ సెల్ ద్వారా విక్రయించనుంది. టాటా టెక్నాలజీలో టాటా మోటార్స్‌కు 74.69 శాతం వాటా ఉంది. ఆల్ఫా టిసి హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిడెట్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్-1 వరుసగా 7.26శాతం, 3.63శాతం వాటాలను కలిగి ఉన్నాయి. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ఎప్పుడు తీసుకొస్తారో ఇంకా ప్రస్తుతానికి క్లారిటీ లేదు. అయితే చాలా రోజుల తర్వాత టాటా గ్రూప్ నుంచి ఐపిఒ రావడంతో పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ ఉండే అవకాశంఉంది. టాటాగ్రూప్ నుంచి చివరగా టిసిఎస్ ఐపిఒ వచ్చింది.

# ఫండ్స్‌లోకి భారీ పెట్టుబడులు




**ముంబై, జూన్ 10:** అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల స్మాల్ క్యాప్ ఫండ్స్ మంచి ప్రాచుర్యం పొందాయి. మే లో ఈక్విటీ స్కీమ్‌లలో ఇన్‌ఫ్లోలో అత్యధిక స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లోకి వచ్చాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం మ్యూచువల్ ఫండ్స్ స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి మే లో రూ.3,282.50 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. లార్జ్‌క్యాప్, ఫ్లెక్సీ క్యాప్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి కేటగిరీలు నికర అవుట్‌ఫ్లోలను చూసినప్పటికీ, స్మాల్ క్యాప్ స్కీమ్‌లలో ఇన్‌ఫ్లోలు పెరిగాయి. మొత్తం మీద ఈక్విటీఆధారిత పథకాలు మే లో రూ.3,240.30 కోట్ల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. ప్రధానంగా స్మాల్ క్యాప్ స్కీమ్‌లలోని ఇన్‌ఫ్లోలు ఎక్కువగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. స్మాల్‌క్యాప్ రంగంలో స్టాక్‌లు గణనీయమైన దిద్దుబాటుకు గురయ్యారని, ఇప్పుడు ఆకర్షణీయమైన వాల్యుయేషన్‌లలో చాలా మంది నాణ్యత గల స్టాక్‌లు అందుబాటులో ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దిద్దుబాటు సమయంలో స్మాల్‌క్యాప్ ఫండ్‌లు, స్టాక్‌లు గణనీయంగా సరిచేశాయి. ఇప్పుడు స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో తగినంత విలువ ఉందని పెట్టుబడిదారులు భావించడంతో స్మాల్‌క్యాప్ ఫండ్‌లో పెట్టుబడులు పెరిగాయి అని ఎఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. రాబోయే 3-4 నెలల వరకు పెద్దగా ప్రాఫిట్ బుకింగ్ జరగడం నాకు కనిపించడం లేదని, స్మాల్ క్యాప్ స్కీమ్‌లలో డబ్బు ప్రవాహం కొనసాగుతుందని కూడా ఆయన అన్నారు. గత కొన్ని నెలలుగా స్మాల్ క్యాప్‌ఫండ్స్‌కు డిమాండ్ ఉంది. ఏప్రిల్‌లో స్మాల్ క్యాప్ పథకాలు 2,182.44 కోట్ల రూపాయల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. ఇవి మార్చిలో 2,430 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. బెంచ్‌మార్క్ ఎస్‌అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ దాదాపు 4.5శాతం లాభపడిన ప్పటికీ, 2022లో బిఎస్ఇ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.8శాతం పడిపోయింది. ఇప్పటి వరకు కేలెండర్ ఇయర్‌లో సెన్సెక్స్ 3 శాతం కంటే కొంచెం పెరిగింది. స్మాల్‌క్యాప్ బేరోమీటర్ దాదాపు 8.5శాతం లాభపడింది.

# విస్తారా ఎయిర్‌లైన్స్‌కు యూనిఫాం కొరత



**ముంబై, జూన్ 10:** ప్రముఖ విమానయాన సంస్థ విస్తారా క్యాబిన్ క్రూ యూనిఫాంల కొరతను ఎదుర్కొంటోంది. మెటీరియల్ సరఫరాలో అనుకొని సమస్య కారణంగా క్యాబిన్ సిబ్బందికి సరిపడా యూనిఫాం అందుబాటులో లేదు. తాత్కాలికంగా కొంతమంది సిబ్బంది నలుపు రంగు యూనిఫాంను ధరిస్తున్నారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి సరఫరాదారులతో చర్చిస్తున్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. టాటా గ్రూప్, సింగపూర్ ఎయిర్ లైన్స్ మధ్య జాయింట్ వెంచర్ అయిన విస్తారా ఎయిర్‌లైన్ ఇటీవల కాలంలో తన విమానాల సంఖ్యతో పాటు సిబ్బందిని కూడా పెంచుకుంటుంది. రానున్న రోజుల్లో క్యాబిన్ సిబ్బందిలో కొందరు మా ప్రామాణిక వంకాయ యూనిఫామ్‌కు బదులుగా విస్తారా లోగోతో నలుపు రంగు ప్యాంటు, పోలో టీ షర్టులలో తమ విధులను నిర్వర్తించడాన్ని చూస్తారు అని ఎయిర్‌లైన్ ఒక ట్వీట్‌లో పేర్కొంది. విస్తారా సిఇఒ వినోద్ కణ్ణన్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10 విమానాలను అదనంగా చేర్చడంతో పాటు వెయ్యి మందికిపైగా ఉద్యోగులను తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎయిర్‌లైన్ 61 విమానాలు, 5,200 మంది సిబ్బందిని కలిగి ఉంది.

# చాట్‌జిపిటి సవాల్‌కు టెక్ మహీంద్రా సిఇఓ రెడీ



**న్యూఢిల్లీ, జూన్ 10:** టెక్ ప్రపంచంలో ఇప్పుడు కృత్రిమ మేధపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. చాట్‌జిపిటి వచ్చిన తర్వాత ఈ రంగంలో పరిశోధనలు మరింత ఊపందుకున్నాయి. మైక్రో సాఫ్ట్, గూగుల్ సహా అన్ని కంపెనీలు తమ ఏఐ ప్రణాళికలను ప్రకటిస్తున్నాయి. ఈ తరుణంలో చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఓపెన్‌ఏఐ కంపెనీ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గూగుల్ ఇండియా మాజీ ఉపాధ్యక్షుడు రంజన్ ఆనందన్ ఆల్ట్‌మన్‌ను ఓ ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. భారత్‌లో అంకుర సంస్థలకు అనువైన వాతావరణం ఉందని రంజన్ అన్నారు. వీటిలో ఏదైనా స్టార్టప్ చాట్‌జిపిటి తరహా 'ఫౌండేషనల్ మోడల్'ను అభివృద్ధి చేసే అవకాశం మీకేమైనా కనిపిస్తుందా? అని ఆల్ట్‌మన్‌ను రంజన్ ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ, ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేయడంలో తమతో పోటీ పడడం వృథా అని అభిప్రాయపడ్డారు. నిరాశజన ఫలితాలే అందుకుంటారంటూ ఒకరకంగా సవాల్ విసిరారు. పరోక్షంగా చాట్‌జిపిటి తరహా మోడల్స్‌ను అభివృద్ధి చేయడం భారత్ స్టార్టప్‌తో సాధ్యం కాకపోవచ్చునని వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా టెక్ మహీంద్రా సిఇఓ సి.పి.గుర్నానీ స్పందించారు. తమతో పోటీపడడం వల్ల భారత కంపెనీలు నిరాశాజనక ఫలితాలే అందుకుంటాయని ఆల్ట్‌మన్ అంటున్నారని అన్నారు. దీన్ని ఓ సిఇఓ విసిరిన సవాల్‌గా భావిస్తున్నానన్నారు. మరో సిఇఓనైన తాను ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నానని ట్వీట్ చేశారు. మరోవైపు రంజన్ ఆనందన్ కూడా ఆల్ట్‌మన్ వ్యాఖ్యలపై స్పందించారు. భారత పారిశ్రామికవేత్తలను ఎప్పటికీ తక్కువ అంచనా వేయొద్దని చరిత్ర చెబుతోందన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.